www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 25- 11 - 2024 | సంపుటి : 21 | సంచిక : 67 | పేజీలు : 12 + 12 వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

డేటా ఎంట్రీ కీలకం

కులగణనపై డిప్యూటీ సీఎం భట్టి

డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి

కులగణన సమగ్ర కుటుంబ సర్వేలో డేటా ఎంట్రీ కీలకమైనదని, డోర్ లాక్, వలస కుటుంబాల వివరాలను సేకరించి పక్కాగా నమోదు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. జార్ఖండ్ రాజధాని రాంచీ నుంచి భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర కుటుంబ సర్వేపై సమీక్ష చేసి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.

- జార్ఖండ్, (నినాదం)

02

నటుడు అలీకి నోటీసులు

02

వికారాబాద్:

నటుడు అలీకి అధికారులు నోటీసులు ఇచ్చారు. వికారాబాద్ జిల్లా , నవాబు పేట్ మండలం, ఎక్ మామిడి గ్రామపంచాయతీ పరిధిలో అలీ ఫామ్ హౌస్ ఉంది. ఆ ఫామ్ హౌస్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారంటూ ఫిర్యాదు అందింది. అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నేపథ్యంలో గ్రామ సెక్రెటరీ శోభారాణి ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.

పాణం పోయినా.. పొగడను: బండ్ల గణేష్

02

హైదరాబాద్, (నినాదం):

నటుడు, నిర్మాత బండ్ల గణేష్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బీఆర్ఎస్ పార్టీపై అసహనం వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్రాన్ని శాసిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదురు తిరిగానని బండ్ల గణేష్ అన్నారు. ప్రాణం పోవడానికైనా సిద్ధపడతా.. కానీ బీఆర్ఎస్‌ను పొగడనని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఆడబిడ్డల ఆరోగ్య సంరక్షణే

ప్రభుత్వ లక్ష్యం..

దేశ భవిష్యత్ బాధ్యత అంగన్వాడీ టీచర్లదే

- **ముందు జాగ్రత్తలతో క్యాన్సర్ నివారణ సాధ్యం**
- **రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ ములుగు ప్రతినిధి, (నినాదం):

12

రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం గిరిజన భవనంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి ఆమె ప్రారంభించారు.

సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పత్తిపాక రిజర్వాయర్‌తో రైతులకు మేలు

- **నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

పెద్దపల్లి ప్రతినిధి/ ధర్మారం, (నినాదం):

పెద్దపల్లి జిల్లాలో సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మించనున్నట్లు ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలో నిర్మించనున్న పత్తిపాక రిజర్వాయర్ స్థలాన్ని మంత్రి డి.శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదివారం పరిశీలించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలం, భూ సేకరణ ప్రతిపాదనలు, ఇతర అంశాలతో కూడిన డిపిఆర్ రూపొందిస్తున్నామని తెలిపారు.

పత్తిపాక రిజర్వాయర్‌తో 2.40లక్షల ఎకరాల స్థిరీకరణతో పాటు కొత్తగా10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుం దన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీటి సమస్య తీరుతుందన్నారు. ఈ రిజర్వాయర్ తక్కువ ఖర్చుతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, వరద కాలువ, మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌లను కాంగ్రెస్ హయాంలోని నిర్మించామన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని గుర్తు చేశారు. వరి ధాన్యానికి మద్దతు ధరతోపాటు సన్న రకాలకు రూ. 500ల బోనస్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో

➢ 2వ పేజీలో..

బీఆర్ఎస్‌కు

బిగ్ షాక్...

కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు..

కరీంనగర్: హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఆదివారం పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 9న దళితబంధు లబ్ధిదా రులతో హుజూరా బాద్‌లో అనుమతి లేకుండా ధర్నా చేశారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. కౌశిక్‌రెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేశారు. సెక్షన్ 35(3)BNS యాక్ట్ కింద హుజూరా బాద్‌లో కేసు నమోదు చేసినట్లు నోటీసులో పోలీసులు పేర్కొన్నారు.

02

స్థానిక పోరులో సత్తా చాటుదాం..

ఎమ్మెల్సీ కవిత

మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా మోసం

- **రేపు బీసీ నాయకులతో సమావేశం**
- **ఎమ్మెల్యే సంజయ్ రాజకీయాలకు మచ్చ తెచ్చారని విమర్శ**

హైదరాబాద్, (నినాదం): అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులతో ఆమె సమావేశమ య్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్‌కు నివేదిక అందజేయనున్నారు.

➢ 2వ పేజీలో..

విశ్వశాంతికై మోడీ ప్రయత్నం!

లోక్‌మంథన్ ముగింపు వేడుకల్లో కిషన్ రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్‌లోని హైటెక్ సిటి శిల్పకళా వేదికలో ఆదివారం లోక్‌మంథన్-2024 కార్యక్రమం ముగింపు వేడుకలు నిర్వహించారు. నాలుగు రోజుల పాటు జరిగిన లోక్ మంథన్‌లో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్ర సింగ్ షేకావత్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరయ్యారు. కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఆధ్యాత్మికత పెరుగుతుండడం, అభివృద్ధి జరుగుతుండడంతో కొన్ని శక్తులు సహించలేక పోతున్నాయని అన్నారు. అరాచకాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని వెల్లడించారు. దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్న సమయంలో అంతర్జాతీయ వేదికలపై విశ్వశాంతి కోసం మోడీ ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దేశాన్ని విశ్వగురువుగా చేయడం కోసం అందరం కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

సుప్రీంకు అదానీ, జగన్ కేసు

Supreme Court

న్యూఢిల్లీ: అదానీ, జగన్ అమెరికా కేసు వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అదానీ, జగన్ ముడుపుల వ్యవహారా లపై దర్యాప్తు కోరుతూ విశాల్ తివారీ అనే వ్యక్తి పిటిషన్ వేశారు. గతంలో కూడా హిండెన్‌బర్గ్ రిపోర్టుపై దర్యాప్తు కోరుతూ ఆయన పిటిషన్ వేశారు. భారత్‌లో సోలార్ ఎనర్జీ ఒప్పందాల కోసం అదానీ గ్రూపు రూ. 2,029 కోట్లు లంచం ఇవ్వజూపిన ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైంది. గౌతమ్ అదానీ, సాగర్ అదానీ సహా మొత్తం 8 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. రేపు (సోమవారం) తక్షణ విచారణ కోరుతూ పిటిషనర్ విశాల్ తివారీ మెన్షన్ చేయనున్నారు.

➢ 2వ పేజీలో..

నాటి నిర్బంధాలు మళ్ళీ వచ్చాయి..

రేవంత్ రెడ్డిది నరం లేని నాలుక..

29న దీక్ష దివస్ నిర్వహించాలని శ్రేణులకు పిలుపు

KTR Tweet

- **29న కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ఉద్యమం మలుపు**
- **లక్ష్యం లేని చర్యలతో రాష్ట్రం ఆగం**
- **ఫార్మా క్లస్టర్ ఏర్పాటు చేస్తామని ప్రకటనలు చేయలేదా?**
- **ట్విట్టర్(ఎక్స్)లో కేటీఆర్ ఆగ్రహం**

హైదరాబాద్, (నినాదం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నవంబర్ 29న ఘనంగా దీక్ష దివస్ నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపుచ్చారు. రేవంత్‌రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు మళ్ళీ వచ్చాయన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్ కబంద హస్తాల నుంచి తెలంగాణ ప్రజలను కాపడుకుంటామన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్షతో తెలంగాణ ఉద్యమం మలుపు తిరిగిందని, 29న 33 జిల్లాల కేంద్రాల్లో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. అయితే దీక్ష దివస్‌లో కేసీఆర్ పాల్గొనటం లేదని చెప్పారు.

➢ 2వ పేజీలో..

కూలిన కాళేశ్వరం నుంచి

హైదరాబాద్‌కు నీళ్లు ఎలా ఇస్తావ్..?

సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

- **2014లో 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే.. మేం141 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాం**
- **రికార్డు స్థాయిలో కోటి 60 లక్షల ధాన్యం పండింది..**
- **ఇది కాళేశ్వరం గొప్పతనం కాదా?**
- **ప్రాజెక్టుల కింద తూములు పెట్టని చరిత్ర కాంగ్రెస్‌ది**
- **రైతు వారోత్సవాలు జరపడంపై ఎమ్మెల్యే హరీష్‌రావు ఆగ్రహం**

హుజురాబాద్: ఒకవైపు కాళేశ్వరం నీళ్లతో మూసీ పునరుజ్జీవం చేస్తామని చెబుతున్నారని.. మళ్లీ ఇవే నీళ్లను హైదరాబాద్ తాగునీటి వసతి కోసం ఉపయోగిస్తామని ప్రకటిస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో ఏది నిజం అని ప్రశ్నించారు. మీరు చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోవడం నిజమా? దాని ద్వారా అందిన ప్రతిఫలం నిజమా? అని నిలదీశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల ఘనతను మెచ్చుకొని మెడలో వేసుకోకపోయినా పర్వాలేదు, కానీ అసలు ఏ ఘనత లేదని చెప్పుకోవడమే దుర్మార్గమని మండిపడ్డారు. సగం తెలంగాణకు మంచి నీరులో ఇచ్చేది కాళేశ్వరం ప్రాజెక్టు అని స్పష్టం చేశారు. రేవంత్ అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు.

➢ 2వ పేజీలో..

వైఎస్ జగన్ ఆరోపణల్లో

వాస్తవం లేదు: కేంద్రం

అమరావతి: పోలవరం ప్రాజెక్టు అంశంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని కేంద్ర జలవనరుల శాఖ స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా ఇటీవల పోలవరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈసీఎం ప్రసంగంపై వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో అసలు వాస్తవం ఏమిటో తెలుసుకోవాలని సీని యర్ జర్నలిస్ట్ ఇనగంటి రవికుమార్ నిర్ణయించారు. ఆ క్రమంలో వైఎస్ జగన్ చేసిన విమర్శల నేపథ్యంలో నిజాని జాలు చెప్పాలంటూ.. కేంద్ర ప్రభుత్వానికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కేంద్ర జలవనరుల శాఖ సమాధానం ఇస్తూ.. గత వైఎస్ జగన్ ప్రభుత్వ

➢ 2వ పేజీలో..

దారుణం.. న్యాయం కోసం వెళ్తే

మహిళపై లైంగిక వేధింపులు..

02

హైదరాబాద్: బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు గాడి తప్పుతున్నారు. చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన పోలీసులే వాటిని తుంగలో తొక్కుతున్నారు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఓ మహిళకు దారుణ పరిస్థితి ఎదురైంది.

చింతలపాలెం మండల అభివృద్ధికి

32.97 కోట్లు

చింతలపాలెం: చింతలపాలెం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ.. మల్లారెడ్డిగూడెం,కిష్టపట్టే ప్రజలకి నాకు 30 ఏళ్ళనుంచి అనుబంధం ఉందని, నన్ను ఆరుసార్లు ఎమ్మెల్యే ఒకసారి ఎంపీగా ఆదరించారన్నారు. గతంలో తన హయాంలోనే చింతలపాలెం, కిష్టపట్టికి రోడ్లు మంజూరయ్యాయన్నారు. చింతలపాలెం మండలంలో

➢ 2వ పేజీలో..

సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ధాన్యం కొనుగోలు సమయంలో రైతుల ధాన్యంలో నాలుగు నుంచి ఐదు కేజీలు తరుగు పేరుతో దోపిడీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి సమస్య లేకుండా చర్యలు చేపట్టిందన్నారు. ఖరీఫ్ సీజన్ నుంచి సన్న రకం వడ్లకు బోనస్ వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఖజానాను గాడిలో పెడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలనునెరవేర్చుతున్నా మన్నారు. గత ప్రభుత్వం పెద్దపల్లి జిల్లా నుంచి గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించిందే గానీ ఇక్కడి ఆయకట్టు పెంచడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, ఆర్డీవో బి.గంగయ్య, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టుకు అదానీ, జగన్ అమెరికా కేసు వ్యవహారం..

న్యూఢిల్లీ: అదానీ , జగన్అ మెరికా కేసు వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అదానీ, జగన్ ముడుపుల వ్యవహారాలపై దర్యాప్తు కోరుతూ విశాల్ తివారీ అనే వ్యక్తి పిటిషన్ వేశారు. గతంలో కూడా హిండెన్‌బర్గ్ రిపోర్టుపై దర్యాప్తు కోరుతూ ఆయన పిటిషన్ వేశారు. భారత్‌లో సోలార్ ఎనర్జీ ఒప్పందాల కోసం అదానీ గ్రూపు రూ. 2,029 కోట్లు లంచం ఇవ్వజూపిన ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైంది. గౌతమ్ అదానీ, సాగర్ అదానీ సహా మొత్తం 8 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. రేపు (సోమవారం) తక్షణ విచారణ కోరుతూ పిటిషనర్ విశాల్ తివారీ మెన్షన్ చేయనున్నారు. కాగా భారత దేశంలో రెండో అతి పెద్ద సంపన్నుడైన గౌతమ్ అదానీ భారీ సంక్షోభంలో ఇరుక్కున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థను అడ్డంపెట్టుకుని రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలకు సౌరశక్తిని అమ్మే కాంట్రాక్టులు దక్కించుకోవడం కోసం 2021-24 మధ్య కాలంలో అప్పటి ఏపీ సీఎం జగన్ ప్రభుత్వంతో సహా ఐదు రాష్ట్ర ప్రభుత్వాల్లోని కీలక వ్యక్తులకు రూ. 2,029 కోట్లు లంచంగా చెల్లించారని అమెరికా కేంద్ర దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ సంచలన ప్రకటన చేసింది. అందులో రూ. 1750 కోట్లు అప్పటి ఏపీ ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తికి చెల్లించారని ప్రకటించింది. భారత సౌర విద్యుత్ సంస్థ రాష్ట్రాలకు సోలార్ పవర్ సరఫరా చేసేందుకు ఆహ్వానించిన టెండర్‌ను అప్పట్లో అదానీ గ్రూప్ దక్కించుకుంది. దీని ప్రకారం రాష్ట్రాల డిస్కమ్‌లు సెకీతో ఒప్పందం చేసుకుంటే అదానీ ప్లాంట్ల ద్వారా సౌర విద్యుత్‌ను సరఫరా చేస్తారు. అయితే అదానీ కోడ్ చేసిన ధరను చూసి డిస్కమ్‌లు బెంబేలెత్తాయి. ఒక్క ప్రభుత్వం కూడా సెకీతో ఒప్పందానికి రాలేదు. అవి కుదిరితే తప్ప ప్లాంట్లు ఏర్పాటు చేయలేరు... సొమ్ములు సంపాదించలేరు. ప్లాంట్ల ఏర్పాటుపేరుతో అప్పటికే భారీగా అప్పులు తెచ్చి.. పెట్టుబడులు సమీకరించడంతో అదానీపై ఒత్తిడి బాగా పెరిగింది. దీంతో అదానీ గ్రూప్ లంచాల యాత్ర మొదలుపెట్టింది.

రేపు మళ్లీ ఢిల్లీకి సీఎం

హైదరాబాద్,(నినాదం): సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టారు. సోమవారం దేశ రాజధానికి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని ఏఐసీసీ పెద్దలను రేవంత్ రెడ్డి కోరనున్నట్లు సమాచారం. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్నట్లు తెలుస్తోంది. అలాగే కార్పొరేషన్ పదవులు, మంత్రివర్గ విస్తరణపై కూడా కాంగ్రెస్ పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చించనున్నట్లు సమాచారం. మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి పాలన ఏ మాత్రం ఇంపాక్ట్ చేయలేకపోయింది. ముఖ్యంగా ఆయన ప్రచారం చేసిన స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేకపోయింది. దీంతో మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమికి రేవంత్ రెడ్డినే కారణమని అధిష్ఠానం సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది.

కూలిపోయిన కాళేశ్వరం నుంచి

హైదరాబాద్‌కు నీళ్లు ఎలా ఇస్తావ్..

సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెబుతున్న రేవంత్ రెడ్డి.. కొండ పోచమ్మ, మల్లన్న సాగర్‌ల నుంచి హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల నీటిని మిషన్ భగీరథ ద్వారా ఇవ్వాలని ఎలా ప్రణాళికలు చేస్తున్నారని ప్రశ్నించారు. దీన్నిబట్టే ప్రాజెక్టులు విఫలమయ్యాయన్న కాంగ్రెస్ నేతల మాటలు అబద్ధమని తేలిపోయాయని అన్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు లేదని, అది కుప్పకూలిందని, లక్ష కోట్ల అవినీతి అని అబద్ధపు ప్రచారం చేసి మీరు సాధించింది ఏంటంటే.. కుప్పకూలిన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను మీ మంత్రి మల్లన్న సాగర్ నుంచి, రంగనాయక సాగర్ నుంచి పంట పొలాలకు విడుదల చేశారని తెలిపారు. తెలంగాణలో 1.61 కోట్ల మెట్రిక్ టన్నుల పంట పడితే అది తమ గొప్పతనం అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తే, మేము 141 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచామని.. రాష్ట్రాన్ని ధాన్యాగారం చేశామని తెలిపారు. 50 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ, 16 ఏళ్లు తెలుగుదేశం పార్టీ పాలనలో ఎందుకని కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే తెలంగాణలో పండిందని ప్రశ్నించారు. ఏ కష్టం చేయకుండా విత్తనం వేయకుండానే అది వృక్షమై ఫలాలను అందించిందా అని నిలదీశారు. తెలంగాణ రికార్డు స్థాయిలో కోటి 60 లక్షల ధాన్యం పండిందని, ఇది కాళేశ్వరం గొప్పతనం కాదని, కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఇది ముమ్మాటికీ కేసీఆర్ గొప్పతనం అని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారని హరీశ్‌రావు తెలిపారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లు అందించడం, 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడం, చెరువులను రిజర్వాయర్లతో అనుసంధానం చేయడం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీయడం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు చేయడం ద్వారా వ్యవసాయాన్ని పండుగగా మార్చారని పేర్కొన్నారు. అందుకనే ఈ రోజు తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదిగిందని చెప్పారు. ఇది ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, దేశం గుర్తించిన నిజమని స్పష్టం చేశారు. భూమికి బరువయ్యే పంటను పండించామని.. మద్దతు ధర ఇచ్చి పండిన ప్రతి గింజలు కొనుగోలు చేశామని స్పష్టం చేశారు..ప్రాజెక్టుల కింద తూములు పెట్టని చరిత్ర కాంగ్రెస్‌ది అని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఏమున్నదని ప్రశ్నించారు. రైతు బంధు ఎగ్గొట్టారని.. రుణమాఫీ ఎగొట్టారని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. మహబూబ్ నగర్‌లో రైతు వారోత్సవాలు జరపడంపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ లో వడ్లు కొనే పరిస్థితి లేదని అన్నారు. రూ.7500 మద్దతు ధర ఉంటే పత్తి రైతులకు రూ.6500 మాత్రమే లభించిందని అన్నారు. రూ.1600, 1700కే వరి ధాన్యం అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు.

దారుణం.. న్యాయం కోసం వెళ్తే

మహిళపై లైంగిక వేధింపులు..

హైదరాబాద్: బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు గాడి తప్పుతున్నారు. చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన పోలీసులే వాటిని తుంగలో తొక్కుతున్నారు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఓ మహిళకు దారుణ పరిస్థితి ఎదురైంది. సమస్య పరిష్కరించాలని ఎస్సై వద్దకు వెళ్లడం ఆమెకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టింది. స్టేషన్ మెట్లు ఎక్కడమే ఆమె చేసిన పాపంగా మారిపోయింది. న్యాయం కోసం వెళ్తే చివరికి అన్యాయానికి గురైంది. ఎస్సై వేధింపులు తాళలేక సదరు మహిళ ఉన్నాతాధికారులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది.

హైదరాబాద్ హయత్ నగర్‌కు చెందిన ఓ మహిళ భర్త వేధింపులు తట్టుకోలేక స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు 40 రోజు ల కిందట వెళ్లింది. తన ఘోడు మ్నెత్తం ఎస్సై ఎదుట వెల్లబోసు కుంది. భర్త వేధింపుల గురించి పూస గుచ్చినట్లు ఆయనకు వివ రించింది. భర్తపై ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరింది. అయితే ఫిర్యాదు నెపంతో మహిళ ఫోన్ నంబర్‌ను ఎస్సై తీసుకు న్నాడు. ఆమెకు తరచూ ఫోన్లు చేస్తూ మాటలు కలిపే ప్రయత్నం చేశాడు. మెల్లిగా తన వక్రబుద్ధి మహిళ ఎదుట బయటపెట్టాడు ఆ ఎస్సై. కేసును తాను పరిష్కరిస్తానని, కాకపోతే కోరిక తీర్చాలంటూ పట్టుపట్టాడు. ఇంటికి వస్తానని, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి చెప్పాలంటూ మహిళను వేధించడం మ్నెదలుపెట్టాడు. తరచూ ఆమెకు వాట్సాప్ కాల్స్ చేస్తూ ఇబ్బందులకు గురి చేశాడు. ఆమె భర్తపై కేసు నమోదు చేయాలంటే కోరిక తీర్చాల్సిందే అంటూ పదేపదే ఆమెను హింసించాడు. ఘటనపై విసిగు చెందిన సదరు మహిళ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబును ఆశ్రయించింది. ఎస్సై వేధింపులపై ఫిర్యాదు చేసింది. గత 40 రోజులుగా కోరిక తీర్చాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడంటూ సీపీకి ఆమె ఫిర్యాదు చేసింది. దీంతో ఆ మహిళను ఎస్సై పోలీస్ స్టేషన్ పిలిపించి బెదిరింపులకు దిగాడు. విషయం బయటకు చెప్పొదంటూ ఆమెను భయాందోళనలకు గురి చేశాడు. అయితే ఎస్సైపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, తనను ఆ ఎస్సై నుంచి కాపాడాలని మహిళ వేడుకుంటోంది.

ప్రాణం పోయినా..

హైదరాబాద్,(నినాదం): నటుడు, నిర్మాత బండ్ల గణేష్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బీఆర్ఎస్ పార్టీపై అసహనం వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్రాన్ని శాసిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదురు తిరిగానని బండ్ల గణేష్ అన్నారు. ప్రాణం పోవడానికైనా సిద్ధపడతా.. కానీ బీఆర్ఎస్‌ను పొగడనని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను.. కాంగ్రెస్.. కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటూ చెప్పుకొచ్చారు. తాను 2000 సంవత్సరం నుంచి పార్టీకి సన్నిహితంగా ఉన్నట్లు తెలిపారు. తనకు ఇష్టమైన నటుడు చిరంజీవి పార్టీ పెట్టిన సమయంలో కూడా పార్టీ మారలేదన్నారు. అదేవిధంగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ పార్టీ పెట్టిన కూడా పోలేదని, తనకు కాంగ్రెస్ పార్టీ అంటే అంత అభిమానమని చెప్పారు. మరోవైపు మన ఇండియాలో ఉన్నటువంటి 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి మాత్రమేనని కొనియాడారు. రేవంత్ రెడ్డి సీఎం అయినప్పటికీ ఆయనకు మాత్రం ఆ ఆహం లేదన్నారు.

చింతలపాలెం మండల

అభివృద్ధికి 32.97 కోట్లు

చింతలపాలెం: చింతలపాలెం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మల్లారెడ్డిగూడెం,కిష్టపట్టే ప్రజలకి నాకు 30 సంవత్సరాల నుంచి అనుబంధం ఉందని, నన్ను ఆరుసార్లు ఎమ్మెల్యే ఒకసారి ఎంపీగా నన్నుఆదరించారన్నారు. ప్రజల అభివృద్ధి తన బాధ్యత గా భావించానని, గతంలో తన హయాంలోనే చింతలపాలెం,కిష్టపట్టికి రోడ్లు మంజూరయ్యాయన్నారు. చింతలపాలెం మండలంలో గత ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయలేదని,చాలీచాలని అద్దే రూముల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించారన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చిందని ఇక అభివృద్ధికి తిరుగుండదన్నారు. మొదటి భాగంగానే చింతలపాలెం మండలానికి 32.97 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని, చింతలపాలెం మండలం కేంద్రానికి ముఖ్య అనుసంధానమైన మేళ్లచెరువు చింతలపాలెం రోడ్ అభివృద్ధికి పది కోట్ల మంజూరు చేశామన్నారు. పిఆర్ ఫ్యాక్టరీ నుంచి కిష్టాపురం రోడ్డు కొరకు 15 కోట్లు ప్రభుత్వ కార్యాలయాలైనటువంటి ఎమ్మార్వో ఆఫీస్ కు 2.60కోట్లు, ఎంపీడీవో ఆఫీస్ కు 2.98కోట్లు, పోలీస్ స్టేషన్ కు 2.38కోట్లు మంజూరు చేశామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి నాకు ముఖ్యమని,ఈ ప్రాంత ప్రజల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేయడానికే చింతలపాలెం వచ్చానన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సూర్యపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,అడిషనల్ ఎస్పీ,ఆర్%డ%బి అధికారులు,చింతలపాలెం మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు మళ్లీ వచ్చాయి..

ఈనెల 26న అన్ని జిల్లా కేంద్రాల్లో సన్నాహక సమావేశాలు జరుగుతాయన్నారు. తెలంగాణపై కేసీఆర్ దీక్ష చెరగని ముద్ర వేసిందని, కేసీఆర్ విమరణ రోజు డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందన్నారు. దీక్షకు గుర్తుగా 29న నిమ్స్‌లో రోగులకు అన్నదాన కార్యక్రమం చేస్తామన్నారు. రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీల మెడలు వంచుతామన్నారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిది నరం లేని నాలుక అని.. ఏదైనా మాట్లాడుతుందని విమర్శించారు. అది నోరైతే నిజాలు వస్తాయి-అదే మూసీ అయితే మాయమాటలే వస్తాయని ఆక్షేపించారు. పిల్ల చేష్టలు, గారడీ మాటలు, లక్ష్యం లేని చర్యలతో రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రజా వ్యతిరేక చర్యలను ఖండిస్తునే ఉంటామని హెచ్చరించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్)లో కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ కొడంగల్‌లో భూసేకరణ ఫార్మా విలేజ్‌ల కోసం అని స్పష్టంగా వెల్లడించారని అన్నారు. ఫార్మా క్లస్టర్ ఏర్పాటు చేస్తామని పలుమార్లు, పలు వేదికల మీద ప్రకటనలు చేయలేదా అని ప్రశ్నించారు. 'మీ అన్న తిరుపతి లగచర్ల చుట్టుపక్కల గ్రామాల్లో తిరిగి ప్రైవేటు సైన్యంతో, పోలీసు బలగాలతో కలిసి భూములు ఇవ్వాలని రైతులను బెదిరించలేదా' అని నిలదీశారు. ఎదురు తిరిగిన రైతుల మీద అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి అక్రమ నిర్బంధం, అణచివేత కొనసాగించడం లేదా అని అడిగారు. ఇంత చేస్తూ ఇప్పుడు అక్కడ పెట్టేది ఫార్మా సిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్ అంటూ మాటమార్చి ఎవర్నీ పిచ్చోళ్లను చేస్తున్నారని ప్రశ్నించారు. చెప్పెటోడికి వినేవాడు లోకువ అన్నట్లు అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన నువ్వు అబద్ధాలతోనే కాపురం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

స్థానిక పోరులో సత్తా చాటుదాం.. ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,(నినాదం): అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనా మా చేయకుండా పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు. ఆదివారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులతో ఆమె సమావేశమయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్‌కు నివేదిక అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో, బీసీ సంఘాల నాయకులతోనూ ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్త లకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్సీ కవిత భరోసానిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు ఎమ్మెల్సీ కవిత.

సోషల్ మీడియా ..

ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్‌లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు మాట్లాడుతూ.. నీ కోసం తపించిన బిడ్డ కష్టాల్లో ఉండి, జైల్లో ఉన్నప్పుడు పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్,రాజకీయాలకు మచ్చ తెచ్చార ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జెడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ తదితరులు పాల్గొన్నారు

బీసీ నాయకులతో సమావేశం

బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్‌కు ఎమ్మెల్సీ కవిత నివేదిక అందజేస్తారు. ఈ సమావేశంలో జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, బీసీ నేతలు గట్టు రాంచందర్ రావు, బొల్లా శివ శంకర్ , ఆలకుంట హరి, ఉపేందర్, మఠం భిక్షపతి, రాజారాం యాదవ్, దావ సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలకు రంగం సిద్ధం.. .

హైదరాబాద్: డిసెంబర్ 1నుంచి 9వ తేదీ వరకూ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసింది. తొమ్మిది రోజులపాటు శాఖల వారీగా జరిగే ఈ విజయోత్సవ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వరసగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమ కార్యక్రమాలకూ ఈ వేడుకల్లో ప్రాధాన్యమివ్వా లని రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో 26 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 7 వరకూ అన్ని గ్రామాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. 16 కొత్త నర్సింగ్ కాలేజీలతోపాటు 28 పారా మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గోషామహల్‌లోని ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి రేవంత్ రెడ్డి భూమిపూజ చేయనున్నారు. ఆరంఘర్ జూపార్క్ ఫ్లై ఓవర్, ఆరు ఎస్టీపీలను ముఖ్యమంత్రి ప్రారంభించేం దుకూ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కేబీఆర్ పార్కు సమీపంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లతో ఆరు జంక్షన్లు అభివృద్ధి చేసే రూ.826 కోట్ల భారీ ప్రాజెక్టుకు సైతం ఈ వేడుకల్లో శ్రీకారం చుట్టనున్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదిక సమీపంలో దాదాపు 106 స్టాళ్లతో ఇందిరా శక్తి మహిళా బజార్ ప్రారంభించేందుకు ప్రణాళికలు రచించారు. దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల ఒక యూనిట్‌ను జాతికి అంకితం చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 237 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు సైతం ప్రణాళికలు సిద్ధం చేశారు. మరోవైపు ఇప్పటికే ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరగతుల ప్రారంభం కాగా.. స్పోర్ట్ యూనివర్సిటీకి ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేయనున్నారు.

ప్రభుత్వాలు శాశ్వతం కాదు.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన మార్చురీలో ఉన్న సాయిరెడ్డి భౌతిక కాయానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాళులర్పించారు. సాయిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తన చావుకు సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కారణమని సాయిరెడ్డి తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారని తెలిపారు. అయినప్పటికీ పోలీసులు 108 బీఎన్ఎస్ కింద కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం బద్రర్స్ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని.. రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వహించాలని పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు పలికారు. సాయిరెడ్డి మృతికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి తరఫున బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం.

చింతలపాలెం మండల అభివృద్ధికి 32.97 కోట్లు

గత ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయలేదని,చాలీచాలని అద్దే రూముల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించారన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చిందని ఇక అభివృద్ధికి తిరుగుండదన్నారు. మొదటి భాగంగానే చింతలపాలెం మండలానికి 32.97 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని, చింతలపాలెం మండలం కేంద్రానికి ముఖ్య అనుసంధానమైన మేళ్లచెరువు చింతలపాలెం రోడ్ అభివృద్ధికి పది కోట్ల మంజూరు చేశామన్నారు. పిఆర్ ఫ్యాక్టరీ నుంచి కిష్టాపురం రోడ్డు కొరకు 15 కోట్లు ప్రభుత్వ కార్యాలయాలైనటువంటి ఎమ్మార్వో ఆఫీస్ కు 2.60కోట్లు, ఎంపీడీవో ఆఫీస్ కు 2.98కోట్లు, పోలీస్ స్టేషన్ కు 2.38కోట్లు మంజూరు చేశామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి నాకు ముఖ్యమని,ఈ ప్రాంత ప్రజల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేయడానికే చింతలపాలెం వచ్చానన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సూర్యపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,అడిషనల్ ఎస్పీ,ఆర్బి అధికారులు,చింతలపాలెం మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ కీలకం

సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైనదని.. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకండని అధికారులను ఆదేశించారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తినందునా, అటువంటి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాలలలో

బిసిలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకే

కుల గణన సర్వే : మంత్రి సురేఖ

బిసిలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేం దుకే ప్రభుత్వం కుల గణన సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మంత్రి తెలిపారు. వరంగల్‌లో సర్వాయి పాపన్న విగ్రహం, బత్తిని మొగిలయ్య విగ్రహం ప్రతిష్టించేం దుకు కృషి చేస్తానని అన్నారు. జనగామ జిల్లా

వరంగల్ (నినాదం న్యూస్): వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ లోని చిల్డ్రన్స్ పార్క్‌లో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెష నల్స్ అసిసోసియేషన్ (గోపా) ఆధ్వర్యం లో నిర్వహించిన కార్తీక వన భోజన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన మంత్రి సురేఖకి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి సురేఖ గారిని నిర్వాహకులు సన్మానించి, జ్ఞాపికను అందించారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి సురేఖ తిలకించారు. కళా ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందించి, వారిని అభినందించి దీవించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, బిసిలు, గౌడ కులస్తుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని అన్నారు.

ఖిలా షాపూర్ లోని ఖిలా షాపూర్ కోటను సంరక్షించేందుకు చర్యలు చేపడతా మని మంత్రి హామీ ఇచ్చారు. బిసిల సమస్యల పరిష్కారం దిశగా బిసిల ఐక్యవేదిక నిర్మాణానికి కృషి చేస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

బిజెపి సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్

- టార్గెట్‌ను మించి సభ్యత్వాన్ని పూర్తి : కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెప్పిన మంత్రి
- జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా క్రియాశీల సభ్యత్వం తీసుకున్న బండి సంజయ్

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచింది. పార్టీ నాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యులను నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 37 లక్షల 67 వేల సభ్యత్వాన్ని నమోదు చేయించాలని లక్ష్యం విధించగా, నేటి వరకు దాదాపు 30 లక్షల సభ్యత్వం నమోదు చేశారు. అనుకున్న లక్ష్యంలో 75 శాతానికి చేరుకోవడం గమనార్హం. జిల్లాల వారీగా చూస్తే కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలి చింది. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 2 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేయడం విశేషం. సభ్యత్వ నమోదులో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అట్టడుగున ఉన్నాయి. ఆయా జిల్లాల్లో 20 వేలలోపే సభ్యత్వం నమోదైంది. అసెంబ్లీ వారీగా చూస్తే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి 61 వేల మంది సభ్యులను చేర్పించాలని లక్ష్యం విధించగా, 70 వేలకుపైగా సభ్యులను నమోదు చేయించడం విశేషం. పార్లమెంట్ నియోజకవర్గం వారీగా పరిశీలిస్తే ఇచ్చిన టార్గెట్ ను అధిగమించిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో కరీంనగర్ అగ్రభాగాన నిలిచింది. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేశారు. కరీంనగర్, హుస్నాబాద్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో విధించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వాన్ని నమోదు చేయ డం గమనార్హం. సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈరోజు ఉదయం పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బండి సంజయ్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బండి సంజయ్



క్రియాశీల సభ్యత్వాన్ని తీసుకున్నారు. సభ్యత్వ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

అట్లాగే అసెంబ్లీ వారీగా చూస్తే కరీంనగర్, పార్లమెంట్ వారీగా చూస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం సైతం నాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వ నమోదు చేయడం హర్షణీయమన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT:: L.B NAGAR, RANGA REDDY DISTRICT
O.S.NO. 580 OF 2024
BETWEEN:
K.J. Narasimha Charyulu , And others ... Plaintiffs
AND
The Deputy Commissioner, Greater Hyderabad Municipal Corporation, L.B.Nagar Circle,Ranga Reddy District. And others ...Defendants
To
All concerned ....Defendants
Please take notice that the above named Plaintiffs have filed suit for declaration of plaintiffs as legal heirs of late.K.A.Singara Charyulu who is the father of Plaintiff No.1 to 6 of plaint and consequently to declare the plaintiffs as absolute owners, possessors and title holders to the suit schedule property i.e., all that the part and parcel of suit Schedule property of House bearing No.3-7-62/162, on land bearing plot No. 162 admeasuring 150 sq. yards equivalent to 125.41Sq Mtrs., comprised in Sy.No 8 & 9 situated at South End Park, Mansoorabad Village, Saroornagar Mandal, Ranga Reddy District, Under L.B.Nagar, Greater Hyderabad Municipal Corporation.
bounded by: NORTH: 50" Wide Road;SOUTH : Plot No.163; EAST: 20" Wide Road; WEST: Plot No.171; of above stated suit O.S.No.580of 2024
The Hon'ble Court posted the above suit on 16.12.2024, If any person/s have got any claim/s, objection/s whatsoever for grant of said relief/s to the plaintiffs by the court, they shall appear on the above said date before the Hon'ble Court with their claims / objections if any, failing which the case will be heard and decided on merits.
BY ORDER OF COURT
Balla Ravindranath, K.Savithri Devi, Advocates
H.No.2-2-1109/5/B/5, B-Block, 4th Floor, Bagh Amberpet Hyd -500 013
COUNSEL FOR THE PLAINTIFFS

అబద్ధాలు ఆడటంలో రేవంత్ రెడ్డికి

డాక్టరేట్ ఇవ్వచ్చు

- మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కి గట్టిగా గుణపాఠం చెప్పారు
- దేవుళ్లనే మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణలో 6 గ్యారంటీల మోసాన్ని మహారాష్ట్ర ప్రజలు కనిపెట్టారు
- కూలిపోయిందన్న కాలేశ్వరమే కాంగ్రెస్ కు దీపం అయ్యింది
- ఇప్పటికైనా ఆరు గ్యారంటీలను అమలు చేయండి
- అక్రమ కేసులను ఎత్తివేసి దళిత బంధు అమలు చేయాలి
- దళితులకు అండగా అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడతాను
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అబద్ధాలు ఆడటంలో పీహెచ్ డి తో పాటు డాక్టరేట్ ఇవ్వచ్చని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవ చేశారు. ఆదివారం హుజురాబాద్ సిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు తప్పా నిజాలు రావడంలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సంపూర్ణంగా పూర్తి చేయలేదని అన్నారు. నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో మహారాష్ట్రలో అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగానే గుణపాఠం చెప్పారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి వెళ్లిన అక్కడ సభలో దేవుళ్ళ మీద ఓట్లు వేస్తూ 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అటు దేవుళ్ళను మోసం చేశారని, దేవుళ్ళ మీద ఒట్లు వేసి మోసం చేసిన ముఖ్యమంత్రి కి ప్రజలను మోసం చేయడం పెద్ద పనేమీ కాదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూని అయిపోయిందని, ఎక్కడ చూసినా అరాచకమే నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాలేశ్వరం తో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పంట పొలాలు సస్యశ్యామలమైనయని వాటిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలేశ్వరంపై కూలిపోయిందని అపవాద వేశారని అన్నారు. కూలిపోయిందని చెప్పిన కాలేశ్వరమే కాంగ్రెస్ పార్టీకి కి దీపం అయిందన్నారు. కాలేశ్వరం కూలిపోతే హైదరాబాద్ ప్రజల మంచినీటి కోసం 20 టీఎంసీలు అవసరమవుతుందని, వెంటనే కాలేశ్వరం నుంచి టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఎలా చెప్పరని ఆయన ప్రశ్నించారు. దీంతోపాటు మూసీ నదిలో కూడా 5 టీఎంసీల నీళ్లతో కలుపుతానని ఎలా చెప్పారో చెప్పాలన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి కాలేశ్వరం కూలింది అంటుంటే మరోవైపు వారి మంత్రులే గడచిన పదేళ్లలో తెలంగాణలో అత్యధికంగా వ్యవసాయ ఉత్పత్తులు జరిగాయని, ఇంకో మంత్రి కాలేశ్వరం నుంచి లక్ష ఎకరాలకు నీళ్లు అందిస్తామని ఎలా చెప్పారని అన్నారు. పైవన్నీ చూస్తే కాలేశ్వరం ప్రాజెక్టుపై కావాలనే ముఖ్యమంత్రి అపవాదులు వేశారని ప్రజలందరికీ అర్థమైందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ల కోసం ఎన్నో ఆలోచనలు చేసి కాలేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటికి కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండితే కేసీఆర్ పాలనలో 10 ఏళ్లలో ఒకకోటి 54 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందని అన్నారు. స్వయంగా దేశ ప్రధాని లోక్సభలోనే నీళ్ల విషయంలో కెసిఆర్ ను పొగిడారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన తొమ్మిది హామీల్లో ఒకటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతులని అన్ని విధాల మోసం చేసిన ప్రభుత్వం వారోత్సవాలు ఎలా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఇలా కాలోనే ఫార్మసిటీ కంపెనీకి వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారని అన్నారు. 19జులై 2024 ఫార్మా సిటీ కి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఏర్పాటు అని ఇలా చెబుతారని అన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేసే ప్రాంతంలో గుడ్లు పెట్టని ప్రదేశమని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు పచ్చి అబద్ధమని, రైతులు స్వయంగా అక్కడ పచ్చని పొలాలు చూపిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే ఫార్మసిటిని రద్దుచేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటుచేసిన దళిత బంధు పథకం ద్వారా ఎంతోమంది దళితులు ఉన్నత స్థాయికి ఎదిగారని, రెండో విడత దళిత బందుపై కూడా ఫ్రీజింగ్ ఎత్తివేసి వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బంధు కోసం హుజురాబాద్ లో ధర్నాకు దిగిన దళిత కుటుంబాలను అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే అరెస్టులను ఆపివేసి దళిత బంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలు దళితులకు అండగా ఉంటూ వారి సమస్యలపై నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే ఆడ్ గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఆఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాజీ చైర్మన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయదమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు తేది: 25.10.2024	ఎన్‌పిఎ తేది: 07.06.2024
1) నాదిరి సాయి కుమార్ తండ్రి: వెంకటేష్, వయస్సు: 26 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ: శ్రీ సాయి ఫాస్ట్ ఫుడ్ సెంటర్, ఇం.నెం. 11-199/747/96, బాలాపూర్ గణేష్ మండపం, మేడిబౌలి, బాలాపూర్, రంగారెడ్డి, నివాసం: ప్లాట్ నెం. 96/డబ్ల్యుపి, రాఘవేంద్ర నగర్, నాదెర్‌గుల్, హైదరాబాద్-500058, ఫోన్: 9502992607. **2) నాదిరి సుజాత భర్త: వెంకటేష్,** వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ప్లాట్ నెం. 96/డబ్ల్యుపి, రాఘవేంద్ర నగర్, నాదెర్‌గుల్, హైదరాబాద్-500058, ఫోన్: 9908369076. **3) నాదిరి వెంకటేష్ తండ్రి: రాములు,** వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ప్లాట్ నెం. 96/డబ్ల్యుపి, రాఘవేంద్ర నగర్, నాదెర్‌గుల్, హైదరాబాద్-500058, ఫోన్: 9848219076. **4) కెందుల శివ కుమార్ తండ్రి: మల్లయ్య,** వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయి, నివాసం: ప్లాట్ నెం. 147, రోడ్ నెం. 3, బడంగ్‌పేట్, హైదరాబాద్-500058. ఫోన్: 7097609619. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/పట్టబద్ధవారసులు	రావలసిన బకాయి మొత్తం రూ. 30,77,181/- (రూపాయలు ముప్పై లక్షల డెబ్బై ఏడు వేల నూట ఎనభై ఒక్కటి మాత్రమే)	రుణము మొత్తం రూ. 20,00,000/-

సెక్యూర్డ్ ఆస్తుల అస్తి చిరునామా: MRDPLTF2303290007 - స్థిరాస్తి వివరణ: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మం॥, నాదెర్‌గుల్ గ్రా॥ వద్ద సర్వే నెంబ. 747 & 750లలో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 96 పడమటి భాగము (ఉత్తరం వైపు) మరియు 16.67 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 96 తూర్పు భాగము (ఉత్తరం వైపు) మొత్తం 116.67 చ॥గ॥లు లేదా 97.55 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగి ఉన్న స్థలము నందు మొత్తం 1011 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్ కలిగిన గ్రౌండ్ & మొదటి అంతస్తులతో నిర్మించబడిన ఇం.నెం. 11-199/747/96 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 65, **దక్షిణం:** ప్లాట్ నెం. 96 పడమటి భాగము (దక్షిణం వైపు) మరియు ప్లాట్ నెం. 96 తూర్పు భాగము (దక్షిణం వైపు), **తూర్పు:** 20' వెడల్పు కామన్ ప్యాసేజ్, **పడమర:** ప్లాట్ నెం. 97.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 23.11.2024, అధీకృత అధికారి
ప్రదేశం: బాలాపూర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సైబర్ మోసాలపై ఎస్‌బిఐ అవగాహన డ్రైవ్

హైదరాబాద్, (నినాదం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) భారీ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. తెలంగాణలోని 100 ప్రాంతాలలో 1000 మందికి పైగా బ్యాంకు సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో పార్కులు, రైల్వే స్టేషన్లు, ఇండోర్ స్టేడియంలు, రిటైల్ దుకాణాలు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, పెన్షనర్ల సంఘాలు వంటి ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలలో సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. మోసపూరిత కాల్‌లు, సందేశాలు, లింక్‌ల ద్వారా ప్రజలను ఎలా మోసం చేస్తారో వివరించడంతో పాటు, అటువంటి మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంకు సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'డిజిటల్ అరెస్ట్ స్కామ్స్' పై చేసిన మన్ కీ బాత్ ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్‌లను ప్రదర్శించారు. సైబర్ మోసాలకు గురైన పలువురు బాధితులు తమ అనుభవాలను పంచుకోగా, మోసగాళ్ల వలలో చిక్కుకోకుండా ఉండేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్‌లు లేదా సందేశాలు వస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్‌బిఐ అధికారులు సూచించారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం

హైదరాబాద్, (నినాదం న్యూస్): శనివారం కవాడిగూడలో నిర్వహించ బడిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ దంపతులు మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీ.టీ.యూ.సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, పాల్గొ న్నారు. ఈ పడి పూజ శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆ మణికంఠుని ఆశీర్వాదం ప్రతి ఒక్కరి మీద ఉండాలని ప్రార్థించారు.

గన్స్‌తో బెదిరించి జ్యుయలరీ షాపులో దోపిడీ

పాట్నా: జ్యుయలరీ షాపులోకి కొందరు వ్యక్తులు ప్రవేశించారు. గన్స్‌తో అక్కడి సిబ్బందిని బెదిరించారు. ఆ షాపులోని బంగారు నగలు, ఆభరణాలు, డబ్బును దోచుకున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు. ఆ షాపులోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని సమస్తిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం రాత్రి షాపు మూసే సమయానికి పాత పోస్టాఫీసు రోడ్డులో ఉన్న అనిల్ జ్యుయలరీలోకి కొందరు వ్యక్తులు ఒక్కొక్కరుగా ప్రవేశించారు. కాగా, కస్టమర్లుగా వచ్చిన ఆ వ్యక్తులు గన్స్ తీశారు. ఆ షాపులోని సిబ్బందిని బెదిరించారు. ఒక సిబ్బంది నుంచి తాళాలు తీసుకున్నారు. ఒక వ్యక్తి, మహిళ కలిసి ర్యాకుల్లో ఉన్న నగల బాక్సులను తెరిచారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ జ్యుయలరీ షాపు వద్దకు చేరుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు.

రైలులో అస్వస్థతకు గురైన ప్రయాణికుడు..

టీటీఈ సీపీఆర్‌పై డాక్టర్ల విమర్శ

పాట్నా: రైలులో ప్రయాణించిన ఒక వృద్ధుడు అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ) అతడికి సీపీఆర్ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పలువురు డాక్టర్లు స్పందించారు. టీటీఈ చేసిన సీపీఆర్ విధానాన్ని విమర్శించారు. ఆమ్రపాలి ఎక్స్‌ప్రెస్‌లో ఈ సంఘటన జరిగింది. జనరల్ కోచ్‌లో ప్రయాణించిన 70 ఏళ్ల వృద్ధుడు అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన టీటీఈ స్పృహలో ఉన్న ఆ ప్రయాణికుడికి సీపీఆర్ చేశాడు. నోటిని తెరిచి గాలి ఊదాడు. బీహార్‌లోని ఛప్రా రైల్వే స్టేషన్‌కు ఆ రైలు చేరిన తర్వాత ఆ వృద్ధుడ్ని ఆసుపత్రికి తరలించారు. కాగా, రైల్వే మంత్రిత్వ శాఖ ఈ వీడియోను ఎక్స్‌లో షేర్ చేసింది. 70 ఏళ్ల ప్రయాణికుడికి టీటీఈ సీపీఆర్ చేసి అతడి ప్రాణాలు కాపాడినట్లు పేర్కొంది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పెద్ద చర్చకు దారి తీసింది. టీటీఈ చర్యను పలువురు ప్రశంసించారు. మరోవైపు టీటీఈ చేసిన సీపీఆర్ విధానాన్ని కొందరు డాక్టర్లు తప్పుపట్టారు. స్పృహలో ఉన్న రోగికి సీపీఆర్ చేయడం చాలా తప్పని, ప్రమాదకరమని అన్నారు. సీపీఆర్ అనేది ప్రాణాలను రక్షించే ప్రక్రియ అని డాక్టర్లు పేర్కొన్నారు. సాధారణ వైద్యానికి స్పందించని లేదా శ్వాస తీసుకోవడం ఆగిపోయిన వ్యక్తులకు మాత్రమే సీపీఆర్ సిఫార్సు చేస్తారని తెలిపారు. సీపీఆర్ విధానంపై ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్న ఈ వీడియో క్లిప్‌ను తొలగించాలని పలువురు డాక్టర్లు రైల్వేను కోరారు. కాగా, సామాజిక కార్యకర్త డాక్టర్ విష్ణు రాజ్‌గాడియా కూడా దీనిపై స్పందించారు. ఈ సంఘటనతోపాటు సీపీఆర్‌పై ఆ టీటీఈకి ఇచ్చిన వైద్య శిక్షణ గురించి వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా దరఖాస్తు చేసినట్లు తెలిపారు. అలాగే ఈ సంఘటనపై దర్యాప్తు చేయాలని రైల్వేను కోరారు.

అరుణోదయ 50 వసంతాల మహా సభలు

హైదరాబాద్, (నినాదం న్యూస్): నేడు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యగా పిలువబడు

జంతు సంరక్షణ

సామాజిక బాధ్యత

జాతీయ జంతు సంక్షేమ దినం సందర్భంగా..

భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నం అవుతుంది. కుక్కలకి కుక్క పిల్లలే పుడతాయి. పిల్లలకు పిల్లి కూనలే పుడతాయి. అలా

పెంపుడు కుక్కల జాతి ప్రపంచంలోనే పురాతనమైన జాతిగా, క్రీ.పూ 329 నాటిదని, జాతి సంవత్సరాల నాటిదని,

పెంపుడు పిల్లుల జాతి, 9,500 సంవత్సరాల నాటిదని రుజువు పరచడం సామాన్య మైన విషయమేమీ కాదు...ప్రసుతం భూమి వయసు 4.6 బిలియన్ల (4,600,000,000) సంవత్సరాలు ఉంటుందని శాస్త్రవేత్తల అంచనా. భూమి మీద జీవావిర్భావం 350 కోట్ల ఏళ్ల క్రితం జరిగిందని ప్రస్తుతం శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అత్యంత పురాతనమైన శిలాజాలు 60 కోట్ల ఏళ్ల నాటివని, కాని అత్యంత పురాతనమైన శిలాజాల వయసు కన్నా భూమి వయసు ఏడు రెట్లు పైగా ఉంటుంద ని పరిశోధనలు తేల్చి చెపుతున్నాయి. కోట్ల సంవత్సరాల క్రితం జీవించిన బృహత్తర జీవాలకి చెందిన శిలాజాలు కూడా ఉన్నాయి. అవి సరీసృపాలు (నేల మీద పాకే జంతువులు). మనకు తెలిసిన మొసళ్ళు, బల్లులు మొదలైనవి ఈ కోవకి చెందినవే. కాని అంతకన్నా పెద్దవి, అంతకన్నా పెద్దవైన అతి ప్రాచీన యుగాలలో జీవించిన బృహత్తర సరీసృపాలే నేడు మనం అంతగా చెప్పుకునే డైనోసార స్ లు.

అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి. చాలా జాతులు ఇప్పుడు లేవు. ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు చూస్తుండగానే భూమికి దూరం అవుతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే 'ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం' ముఖ్యోద్దేశం. జంతు సంక్షేమం కోసం విశేషంగా కృషి చేసిన సాధు టి.ఎల్.వాస్వాని జయంతిని పురస్కరించుకొని వివిధ జంతు సంక్షేమ సంస్థలు ప్రతి సంవత్సరం నవంబర్ 25న జంతు సంక్షేమ దినం జరుపు కుంటాయి.

వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు కూడా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు సంక్షేమ దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజసిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ప్రధానం.

అటవీ ప్రాంతాలను అన్యాక్రాంతం చేస్తుండడంతో స్వేచ్ఛగా తిరుగాడే జంతు జాలానికి రక్షణ కరువైంది. శతాబ్దాల నుంచి మనుషుల దాడులు, వేటల నుంచి తప్పించుకుంటూ అడవులలో స్థావరాలు ఏర్పాటు చేసుకొని జీవించిన జంతు జాలానికి నేడు తమ ఉనికిని కాపాడు కోవడమే కష్టమవుతున్నది. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయోగించుకుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వాటిని హింసించడం సర్వ సాధారణం అయిపోయింది.

వాస్తవంగా ఇందుకు సంబంధించి, పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ పూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత ప్రభుత్వం 1972లో వన్య ప్రాణుల సంరక్షణ చట్టాన్ని రూపొందించింది.

వన్యప్రాణుల అక్రమ విక్రయాలు, వీధి జంతువులపట్ల నిర్లక్ష్యం, కిరాతంగా, క్షేత్ర జంతువుల పట్ల అమానుష ప్రవర్తన వంటివన్నీ భారత చట్టాల ప్రకారం శిక్షార్హం.

భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు.

జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది.

భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతు సంక్షేమ దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచారంతోపాటుగా జంతు పరిరక్షక శిబిరాలను నిర్వహించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువులకూ సరియైన గౌరవాన్ని అందజేయడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం అవసరం, అనివార్యం...

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

ఏ దేశం చూసినా ఏమున్నది గర్వకారణం

నేడు "అంతర్జాతీయ మహిళా అత్యాచార వ్యతిరేక దినం" సందర్భంగా..

ప్రకృతి సగం ఆమె. మానవ జనన కారణమూర్తి ఆమె. ఇంటికి దీపం ఆమె మనస్సు. ఆమె చేతి వంటే అమృతం. మహిమాన్విత శక్తి రూపం ఆమె. చదువుల తల్లి సరస్వతి, సంపదలు తీర్చే తల్లి లక్ష్మి, ధైర్యానికి చిరునామా దుర్గ మాత. ఈ మహాశక్తి స్వరూపాలు అతివలే. అబలలు కాదు, అష్టలక్ష్ములు మహిళామణులే. ఆమె లేనిదే పూట గడవదు, ముద్ద దిగదు. అయినా ఆమె అంటే పురుషాధిక్య సమాజానికి చిన్న చూపు. నేడు ఆమె ఓ ఆట వస్తువు. ఆమెను చూస్తే మృగాళ్లలో రాక్షసుడు నిద్ర లేస్తాడు. ఆమె ద్వితీయ శ్రేణి పౌరురాలు. ఆవిడంటేనే పురుష పుంగవులకు చులకన. ఆమెపై లైంగిక దాడులు, అత్యాచారాలు, మానభంగాలు, అక్రమ రవాణాలు, భ్రూణహత్యలు, గృహ హింసలు, వేధింపులు నిత్యకృత్య దుశ్శాసన పర్వాలు గుర్తుకు వస్తాయి. కార్యనిలో లేని మగతనం మగువను చూడగానే మృగతనమై రెచ్చిపోతుంది. బాల్య వివాహ బంధనాలు, బాలకార్మిక చేష్టల చట్రాలు వస్తాయి.

ఏ దేశం చూసినా ఏమున్నదా గర్వకారణం !

మనతో చెల్లి, తల్లి, కూతురు ఉందని మరిచి ఆవిడపై అత్యాచారాలకు ఒడిగడుతున్న డిజిటల్ మృగ సమాజంలో లెక్కలేనన్ని దురాగతాలు, ఏరులై పారుతున్న మహిళల కన్నీళ్లలో పౌర సమాజంలో ఇసుమంతైనా మానవత్వం కనిపించడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 35 శాతం మహిళను తమ జీవితకాలంలో ఏదో ఒక రకమైనా లైంగిక వేధింపులకు గురికావడం, వీరిలో 40 శాతం అబలలు వేధింపుల నుంచి సహాయం కోరడం, 10 శాతం వరకు మాత్రమే న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కడం జరుగుతున్నది. మహిళపై అత్యాచారం జరిగినపుడు పౌర సమాజం ఉద్యమించడం, రెండు రోజులకే చల్లబడడం, పాత వేతలే తిరిగి జరగడం అనాదిగా జరుగుతోంది. ప్రతి రోజు అదో ఒక మూలన మానభంగ మహిళ మౌన రోధన గొంతు దాటడం లేదు. విని స్పందించడానికి బదులు ఎగతాళి, అవమానాలు చేయడమనే దురలవాటు మొలుస్తున్నది. ఐరాస అంచనాల ప్రకారం మానవ అక్రమరవాణా చట్రంలో 71 శాతం మంది మహిళలే ఉంటున్నారు. కేవలం 52 శాతం గృహిణులు మాత్రమే కొంత స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. ప్రపంచంలో అధిక రేపు కేసులు నమోదవుతున్న దేశాల జాబితాలో దక్షిణ ఆఫ్రికా, బోత్స్వానా, స్వీడెన్, గ్రనెడా, యూఎస్‌లు ముందు వరసలో ఉన్నారు. అమెరికాలో 9 శాతం రెపిస్టులపై విచారణలు జరుగగా, అందులో 3 శాతం వరకు మాత్రమే శిక్షలు పడడం, 97 శాతం రేపిస్టులు స్వేచ్ఛగా బయట పడడం గమనిస్తున్నాం. మహిళను, బాలికలపై అత్యాచారాలు, వేధింపులు జరిగినా వాటిని బయట పెట్టడానికి సమాజం వెనుకంజ వేయడంతో మగ మహారాక్షసుల ఆగడాలకు అంతం కనుపించడం లేదు.

భారత్‌లో మహిళలపై అత్యాచారాలు:

ప్రపంచవ్యాప్త మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, హింసాత్మక ధారుణులను గమనించిన ఐరాస 2000 నుంచి ప్రతి ఏట 25 నవంబర్ రోజున "అంతర్జాతీయ మహిళా అత్యాచార వ్యతిరేక దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. మహిళా బింసకు "నో" చెబుదామంటూ యునెస్కో 25 నవంబర్ నుంచి 10 డిసెంబర్ వరకు 16 రోజుల పాటు లింగ ఆదాల హింసలకు వ్యతిరేకంగా ప్రచారాలు నిర్వహిస్తున్నది. ప్రపంచ మానభంగాల రేటు ఆధార 120 దేశాల జాబితాలో భారత్‌కు 95వ స్థానం దక్కడం విచారకరం. భారత్‌లో తరుచుగా నిర్భయ, హత్రాస్ ఘటనలు ఎన్ని జరిగిన తాత్కాలిక చర్యలకు మాత్రమే ప్రభుత్వాలు పూనుకోవడం దురదృష్టకరం, ఆక్షేపణీయం. ఇండియాలో ప్రతి లక్ష మందిలో 4.2 శాతం రేపులు జరుగుతున్నాయని, రేపు కేసులు అధికంగా (20 నుంచి 10 శాతం) చండీఘడ్, రాజస్థాన్, ఢిల్లీ, కేరళ, హర్యానా, అస్సాం, హిమాచల్ ప్రాంతాల్లో నమోదు అవుతున్నాయి. రేప్ కేసులు అత్యల్పంగా (1 నుంచి 1.6 శాతం వరకు) గుజరాత్, కర్నాటక, తమిళనాడు, నాగాలాండ్ రాష్ట్రాల్లో నమోదు కావడం గమనించారు. తెలంగాణలో 4.7 శాతం, ఏపీలో 4.2 శాతం రేపు కేసులు బయట పడుతున్నాయి. గత దశాబ్ద కాలంగా రేపు కేసులు రెట్టింపు కావడాన్ని ప్రమాద హెచ్చరికగా భావించాలి.

బాలికల అక్రమ రవాణా దుర్మార్గాలు:

మానవ హక్కుల సంస్థ గణాంకాల ప్రకారం భారత్‌లో ప్రతి ఏట 7,200 మైనర్ బాలికలు (లక్షకు 1.6 శాతం) మానభంగాలకు గురి కావడం భరతజాతికే సిగ్గు చేటు. బాలికల అక్రమ రవాణా, ఆ చిన్నారివని వ్యభిచార నరక కూపాల్లో బంధించడం యద్దేచ్ఛగా కొనసాగుతోంది. దేశ జనాగ్రహావేశాలను చలి చూసిన ఢిల్లీ నిర్భయ కేసులో నిందితులకు శిక్ష పడడానికి 6 ఏండ్ల కాలం పట్టింది. అధిక శాతం మానభంగాలు 15 - 24 ఏండ్ల యువతుల్లోనే కనిపించడం, 70 శాతం రేపుల నిందితులు తెలిసిన వారే కావడం సోచనీయం. మానభంగాల తర్వాత అతివలను హత్య చేయడం కూడా సాధారణంగా జరుగుతున్న

> ప్రపంచ మానభంగాల రేటు ఆధార 120 దేశాల జాబితాలో భారత్‌కు 95వ స్థానం దక్కడం విచారకరం. భారత్‌లో తరుచుగా నిర్భయ, హత్రాస్ ఘటనలు ఎన్ని జరిగిన తాత్కాలిక చర్యలకు మాత్రమే ప్రభుత్వాలు పూనుకోవడం దురదృష్టకరం, ఆక్షేపణీయం.

వళ, ఈ దుశ్చర్యలకు చరమగీతం పాడడానికి ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థలు, పోలీసు యంత్రాంగాలు, పౌర సమాజం సమన్వయంతో కృషి చేసి మానవ మృగాలకు చుక్కలు చూపించడం, ఉరి తీసి నరకానికి పంపడం వెంట వెంటనే జరగాలి.

విద్యాలయాల్లో రేపటి యువతకు విలువలతో కూడిన విద్యను బోధించాలి. యూనివర్సిటీ డిగ్రీల కన్న మానవీయ విలువలే మిన్నయని తెలియజేయాలి. భారత మాత ముద్దు బిడ్డలుగా అమ్మాయిలను రక్షించాలి. మహిళకు విద్య అనే ఆయుధమిచ్చి సబలగా శక్తివంతం చేయాలి. మానభంగాలు లేని ప్రపంచాన్ని చూడడానికి అందరం విలువలతో కూడి క్రమశిక్షణతో జీవించాలి. ఈ మహాయజ్ఞంలో మనందరం భాగస్వాములమై ప్రతి మహిళలో భరతమాతను దర్శిస్తూ ముందుకు సాగుదాం. భారతీయ వనిత కన్నీటి వరదల కట్టడికి ఆనకట్టలు కడదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037
%Dr. B. Madhusudhan Reddy
Director (Admin)
Sree Chaitanya Educational Institutions
L.M.D. Colony, Thimmapur, Karimnagar.
Cell no.:9949700037

జానపద కళలకు చిరునామా

మిద్దె రాములు

తెలంగాణ సంస్కృతి, చరిత్ర, జానపద కళలకు ఒక చిరునామాగా నిలిచిన వ్యక్తి మిద్దె రాములు. గ్రామీణ భారత జీవన విధానానికి, ఒగ్గు కళకు, ప్రజల సామాజిక జీవన శైలికి ఆయన చేసిన సేవలు అమూల్యమైనవి. మిద్దె రాములు తెలంగాణ ఒగ్గు కళను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు. తన అద్భుతమైన కళా ప్రతిభతో మల్లన్న, యెల్లమ్మ వంటి పురాణాలను ప్రతి గ్రామంలో సజీవం చేసిన ఆయన గురించి తెలుసుకోవడం తెలంగాణ సంస్కృతిని అర్థం చేసుకోవడమే.

నేడు 'మిద్దె రాములు వర్ధంతి

మిద్దె రాములు తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలో 1941లో ఒక గౌడ కుటుంబంలో జన్మించారు. చిన్నతనంలోనే తన గ్రామంలోని ఒగ్గు కథా కళాకారులను చూసి ప్రేరణ పొందారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ, ఆయన పట్టుదల, అంకితభావం, మరియు కళా పట్ల ఉన్న ప్రేమ అతన్ని అసాధారణ వ్యక్తిగా మార్చాయి. ఒగ్గు కథల ప్రత్యేకతను సమగ్రంగా గ్రహించి, ఆయన దాన్ని నేర్చుకుని, ఆ కళను అభివృద్ధి చేసేందుకు జీవితాన్ని అర్పించారు.

"మిద్దె" అనేది గత కాలంలో గ్రామీణ ఇళ్లపై నిర్మించిన బహిరంగ స్థలం. ఇది ఒక సాధారణ నిర్మాణం కాదుబీ ఇది గ్రామీణ కుటుంబాల కలయిక, సమాజ చర్చలకు, మరియు సంస్కృతి వేదికగా మారింది. మిద్దె రాములు ఈ "మిద్దె" ప్రాధాన్యతను అర్థం చేసుకుని, దానిని తన కథా విన్యాసాలకు వేదికగా మార్చారు. మిద్దెలపై నిర్వహించిన ఒగ్గు కథల విన్యాసాలు గ్రామ ప్రజలకు ఒక మతిమరపించే అనుభవాన్ని అందించేవి. ఈ మిద్దెలే ఆయన కళాశిక్షణకు, ప్రదర్శనలకు కేంద్రబిందువుగా మారాయి.

మిద్దె రాములు రేణుకా యెల్లమ్మ, మల్లన్న, గంగమ్మ, బాల నాగమ్మ వంటి పురాణాల గాథలను అద్భుతంగా వర్ణించేవారు. ఆయన వాద్యాలు, గాత్రం, కథనం ప్రేక్షకులను ముగ్ధులను చేసేవి. ఆయన కథలలో ప్రతి పాత్ర సజీవంగా కనిపించేది, ప్రతీ సంఘటన ప్రేక్షకుల హృదయాలను తాకేది. మిద్దె రాములు తన ఒగ్గు కళకు ప్రత్యేక శైలిని జత చేశారు. సాంప్రదాయ జానపద కళను ఆధునికతతో మిళితం చేశారు. ఆయన ప్రదర్శనల్లో దృశ్య మాధ్యమాల వినియోగం, భావప్రకటన అద్భుతంగా ఉండేవి.

మిద్దె రాములు కేవలం కళాకారుడి గానే కాదు, గ్రామీణ ప్రజల మధ్య ఐకమత్యాన్ని పెంచిన నాయకుడిగానూ ప్రసిద్ధి చెందారు. గ్రామాలలో ఎలాంటి కలహాలు వచ్చినా, తన కథల ద్వారా శాంతిని ప్రతిష్టించారు. అన్యాయం, అసమానత వంటి సామాజిక అంశాలను తన కథల ద్వారా ప్రశ్నించారు. మిద్దె రాములు ఒగ్గు కళను తెలంగాణ సరిహద్దులు దాటించి ప్రపంచ దేశాలకు చేరవేశారు. అనేక అంతర్జాతీయ వేదికలపై తెలంగాణా ఒగ్గు కళను ప్రదర్శించి ప్రపంచ వ్యాప్తంగా తన ముద్ర వేశారు. ఆయన ప్రదర్శనలు చూసి అనేక మంది జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందించారు. మిద్దె రాములు స్ఫూర్తి అనేక తరాల కళాకారులకు మార్గదర్శకంగా నిలిచింది. ఆయన శిష్యులు ఆయన శైలిని కొనసాగిస్తూ, ఒగ్గు కళను మరింత విస్తరింప జేస్తున్నారు.

తెలంగాణ సంస్కృతి, జానపద గాథలకు ఆయన చూపించిన అంకితభావం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయింది. మిద్దె రాములు ఒగ్గు కళకు ఒక అమర చరిత్రను సృష్టించారు. ఆయన కళ భారతీయ జానపద కళారూపాలలో ప్రత్యేకంగా నిలుస్తుంది. గ్రామీణ భారత ఆత్మను ప్రతిబింబించే ఈ కళాకారుని సేవలు ఎప్పటికీ మరువలేనివి. ఆయన చెప్పిన కథలు, చూపించిన ప్రేమ, కళా ప్రతిభ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేవి.

మిద్దె రాములు జీవిత కథ మనకు ఒక స్ఫూర్తి, మన ఆచారాలను, సంప్రదాయాలను కాపాడుకోవడంలో వారి పాత్రను గుర్తుంచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆయన ఆరాధన, కృషి, అనన్యమైన ప్రతిభ అందరికీ నిత్య ప్రేరణగా నిలుస్తాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

రంగ స్థలానికి వన్నె తెచ్చిన

వెంకట రత్నం నాయుడు

ఆచంట వెంకటరత్నం వర్ధంతి

ఆచంట వెంకటరత్నం నాయుడు (1935 జూన్ 28 - 2015 నవంబర్ 25) ఒక ప్రముఖ రంగస్థల నటుడు.

తండ్రి ప్రోత్సాహంతో చిన్నప్పటి నుంచే నీతిశాస్త్రంలో శ్లోకాలు, పద్యాలు కంఠస్థం చేసి, స్పష్టమైన వాచికంతో, చక్కటి గాత్రంతో పాడుతుంటే స్కూల్లో ఉపాధ్యా యులు ప్రశంసించేవారు.

తండ్రి రంగస్థల కళాకారుడు. అదే వారసత్వంగా ఈయనకు అబ్బింది. గుంటూరు హిందూ స్కూల్లో ఎస్.ఎస్.ఎల్.సి. పాసైన ఆచంట కొంతకాలం ఆయుర్వేద మందులకి రిప్రెజెంటేటివ్‌గా పనిచేసి, వృత్తికీ, ప్రవృత్తికీ సమన్వయం కుదరక వృత్తిని వదులుకొని నాటకాలలో ప్రవేశించాడు. న భూతో న భవిష్య తిగా ప్రదర్శించిన మయసభ ఏకపాత్రాభినయం నాయుడి నట జీవితంలో ఒక మైలురాయి. సాత్విక పాత్రల కంటే తామస పాత్రలు ఆయనకి ఎంతో ఇష్టం.

ఈలపాట రఘురామయ్య, షణ్ముఖి ఆంజనేయ రాజు, ఎ.వి. సుబ్బా రావు, మాధవపెద్ది సత్యం, పీసపాటి నరసింహ మూర్తి మొదలైన ఉద్దండులైన 40 మంది నటులంతా ఒక బృందంగా ఏర్పడి తులసీ జలంధర నాటకం ప్రదర్శించారు. డి.వి. సుబ్బారావు (హరిశ్చంద్ర పాత్రధారి) నెలకు 4 నాటకాలు ప్రదర్శించి, కళా కారులకు నెలకి కచ్చితంగా జీతాలిచ్చే వాడట.

కేవలం పద్యనాటకమే కాక అనేక సాంఘిక నాటకాల్లో కూడా ఆచంట తమ ప్రతిభా పాటవాలను తెలుగు దేశ ప్రజలకు తెలియ జేశాడు. గుంటూరు నాట్య సమితి ప్రదర్శించిన రామరాజు, నాయకు రాలు, అపరాధి వంటి నాటకాలతో రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులను సంపాదించు కున్నాడు. తనకంటూ ఓ ముద్ర నేర్పరుచుకున్న నాయుడి ప్రతిభ చూసిన పలు నాటక సంస్థలు ఆయనకి పౌరాణిక చారిత్రక నాటకాల్లో కూడా ప్రధాన పాత్రలను ఇచ్చి ప్రోత్సహించాయి.

ఆంధ్ర లలిత కళాపరిషత్ ప్రదర్శించిన బొబ్బిలి నాటకంలో హైదర్‌జంగ్, తులాభారం నాటకం లో వసంతకుడు, సక్కు బాయి నాటకంలో కాశీపతి, రామాంజ నేయ యుద్ధంలో యయాతి, హరిశ్చంద్రలో విశ్వామిత్ర మొదలైన పాత్రలతో విజయ దుందుభి మోగించాడు. శ్రీకృష్ణ రాయబారం, బొబ్బిలి యుద్ధం, రామరాజు, నాయకురాలు, అపరాధి, రామాంజనేయ యుద్ధం సక్కుబాయి, హరిశ్చంద్ర, తులసీ జలంధర తదితర నాటకాలలో నటించాడు.

కరండకుడు, దుర్యోధనుడు, జలంధర, జరాసంధ, ద్రోణుడు, అశ్వత్థామ, గయుడు, హైదర్‌జంగ్, వసంతకుడు, కాశీపతి, యయాతి, విశ్వామిత్ర, తాండ్ర పాపారాయుడు మొదలైనవి విభిన్న పాత్రలు పోషించాడు. దేనికైనా క్రమశిక్షణ, పట్టుదల, శ్రద్ధ ముఖ్యం అంటారు ఆచంట. నాయుడు సతీసావిత్రిలో ఒరిజినల్ దున్నపోతు మీద వచ్చేవాడట. విజయవాడకు సుమారు 30 కిలో మీటర్ల దూరంలో నున్న ప్రాంతంలో ఒక చిల్డ్రన్ నట శిక్షణాలయం స్థాపించి భావి తరాలకు పద్య నాటక కళాకారులను తీర్చిదిద్దాడు.

ఆచంట ప్రతిభకు మెచ్చిన అనేక సంస్థలే కాక రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేక సన్మానాలు, సత్కారాలతో ఆయనని అభినందించింది.

నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేత సన్మానితుడైన ఆచంట వెంకటరత్నం నాయుడు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే హంస అవార్డు (2000)బి తంగిరాల కృష్ణ ప్రసాద్ స్మారక అవార్డు (2002)బి సి. హెచ్.సాంబయ్య స్మారక పురస్కారం (2009)బి ఎన్.టి.ఆర్. రంగస్థల పురస్కారం (2001) తదితర అవార్డులు అందు కున్నాడు.

తెలుగు పౌరాణిక నాటక రంగానికి విశేషమైన సేవలను అందించిన ఆచంట వెంకటరత్నం నాయుడు ఆయన 1935, జూన్ 28 వ తేదీన కృష్ణాజిల్లా, కొండపల్లిలో జన్మిం చాడు. వెంకటరత్నం నాయుడు, వెంకట నరసమ్మలకు జన్మించి, తన 81వ యేట 2015, నవంబర్ 25, బుధవారం మధ్యాహ్నం తాడే పల్లి గూడెంలో కుమార్తె గృహంలో మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

ఏపీ విభజన చట్టం హామీల అమలుపై చర్చిస్తాం

టీడీపీ ఎంపీ లావు కృష్ణదేవరాయలు

అమరావతి : రేపటి నుంచి ప్రారంభం కానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కీలక హామీలపై చర్చిస్తామని టీడీపీ పార్లమెంటరీ నేత, ఎంపీ లావు కృష్ణదేవరాయలు వెల్లడించారు. ఆదివారం ఢిల్లీలో జరిగిన జాయింట్ పార్లమెంట్ కమిటీ సమావే శంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశం అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ ఏపీ విభజన చట్టంహామీ మేరకు ఏపీకి కొన్ని సౌకర్యాలు లభించాయని, పెండింగ్‌లో ఉన్న వాటి కోసం పార్లమెంట్లో లేవనెత్తుతామని పేర్కొన్నారు. పది సంవత్సరాలు పూర్తికాని పోలవరం ప్రాజెక్టుపై కూడా చర్చిస్తామని తెలిపారు. 5 సంవత్సరాల వైసీపీ పాలనలో పోలవరానికి జరిగిన నష్టాన్ని సైతం వివరిస్తూనే ప్రాజెక్టు పూర్తికి కేంద్ర సహాయంపై చర్చిస్తామన్నారు. నదుల అనసంధానం వల్ల కలిగే లాభాల గురించి వివరిస్తూనే గోదావరి–పెన్నా అనుసంధానంపై చర్చ పెట్టాలని కోరుతామని వివరించారు. సహజ ఇంధన వనరుల కేటాయింపులు, కడప స్టీల్ ప్లాంట్ ప్రస్తుత స్థితిలో జరుగుతున్న జాప్యాన్ని ప్రశ్నిస్తామని పేర్కొన్నారు. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదలు, విపత్తు నిర్వహణ నిధిపై చర్చ జరగాలని కోరుతామని తెలిపారు. కౌలు రౌతులు, గల్ఫ్ బాధితుల సమస్యలు, సోషల్ మీడియా కట్టడిపై సమగ్ర విధానాల కోసం చర్చిస్తామని జేపీసీలో వెల్లడించామని టీడీపీ పార్లమెంటరీ ఎంపీ తెలిపారు.

పెండింగ్ బిల్లులు చెల్లించే దాకా

పోరాటం ఆగదు

- సర్పంచుల ఫోరం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్
- వాస్తవాలు చెప్పేందుకు ప్రయత్నిస్తే పోలీసుల అరెస్టు చేశారని ఆరోపణ

హైదరాబాద్,నవంబర్ 24(నినాదం):రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించేదాకా తమ పోరాటం ఆగదని సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన సర్పంచుల సంఘం జేఏసీ నాయకులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్ మాట్లాడుతూ నిరసన తెలిపి మీడియా ద్వారా వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకు ప్రయత్నిస్తే పోలీసులు తమను అరెస్టు చేశారని ఆరోపించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్క పైసా కూడా విడుదల చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.750 కోట్లు విడుదల చేశామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. వాస్తవాలు చెప్పనీయకుండా పోలీసులు దౌర్జన్యంగా తమను అరెస్టు చేశారని ఆరోపించారు. అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు రూ. 750 కోట్లు చెల్లించామనేది పచ్చి అబద్ధమన్నారు. 2024 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ ల వేతనాలు, వీధిలైట్లకు, బోర్ మోటార్లకు కరెంటు బిల్లులు చెల్లించిందన్నారు. కేంద్రం నుంచి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, పంచాయతీల భవనాల బిల్లులు వచ్చాయే తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్.డి ఎఫ్, ఎస్ ఎఫ్ సి నిధులు ఇవ్వలేదన్నారు. పంచాయతీ జనరల్ నిధులపై ఫ్రీజింగ్ ఎత్తివేయక పోవడంతో చెక్కులు ట్రెజరీలో మూలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై దాదాపు ఏడాది అవుతున్నా పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేస్తుందన్నారు. దశలవారీగా ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయంలో చేసిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుత్తేదారులకు రూ. 40 వేల కోట్ల బిల్లులు ఒకేసారి చెల్లిందని, తమకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లు సంగతి ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా 12769 గ్రామపంచాయతీల్లో రూ.1200 కోట్ల బిల్లులు దశల వారీగా ఇస్తామనడం సమంజసంగా లేదన్నారు. ప్రభుత్వం మాజీ సర్పంచుల బాధలు అర్థం చేసుకుని ఒకేసారి బిల్లుల్ని విడుదల చేయాలని యాదయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ ఒకటో తేదీ వరకు పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే తమ కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగుతామన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, పూడూరి నవీన్ గౌడ్ ,కార్యదర్శి శేష బోయిన మల్లేష్ తదితరులున్నారు.

మహిళల హక్కుల పట్ల

అవగాహన అవసరం

హైదరాబాద్, (నినాదం న్యూస్) :ఆధునిక సమాజంలో గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నానాటికీ అధికం అవుతున్నాయి . అత్మనూనతా భావానికి లోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవడం కొనసాగుతూ ఉన్నాయి. వీటిన్నింటినీ అరికట్టే ప్రయత్నములో 1999 డిసెంబరు 17 వ తేదీన ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని చేసి, ప్రతి ఏడు నవంబరు 25 న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినముగా పాటించాలని ఈ తీర్మానించింది. అనాదినుండీ అబలలుగా ముద్ర వేయ బడిన ఆడవారికి అడుగు వేస్తే ఆపద.. గడియ గడియకో గండం.. అనుక్షణం ఆందోళన.. మహిళలపై అణచివేతలు కొనసాగ తుండడం నిత్యకృత్యాలే అవుతున్నాయి. మహిళలకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన లేకపోవడం, కనీసం వాటి గురించి తెలియక పోవడంతో అతివలు మరింత అన్యాయాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. పుట్టక ముందే భ్రూణ హత్యలు, పుట్టిన తర్వాత వివక్షలు, మగువల జీవితాలను నరక ప్రాయం చేస్తున్నాయి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసు కోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా భారతీయ శిక్ష స్మృతి లోని కొన్ని ప్రధాన సెక్షన్‌లు సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం – స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు. 376 సెక్షన్ కింద.. మహిళల అనుమతి లెకుండా సెక్సులో పాల్గొంటే అది అత్యాచారంగా భావించి అది చట్టరీత్యా నేరం అవుతుంది. ఒకవేళ మైనర్ బాలిక ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడినకి చట్టం క్రింద సుమారు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్– ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ అదనపు కట్నం కింద ధన, వస్తు, ఆభరణాలు అడిగితే ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హులు.

విద్యార్థులపై కక్షగట్టిన చంద్రబాబు : జగన్

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకనోవడంతో విద్యార్థులు చదువులు మానేసుకుంటున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులపై కక్షగట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆదివారం ట్విటర్‌లో ఆరోపించారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందని, ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో తీసుకొచ్చిన విద్యా పథకాలన్నింటినీ రద్దుచేసి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారని ఆరోపించారు. వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్నవారినీ తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. తమ పాలనలో ప్రతి త్రైమాసికం పూర్తికాగానే తల్లుల ఖాతాలో జమచేసే వాళ్లమని, గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ. 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా జనవరి–మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా ఇదే కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశారని ఆరోపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మూడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థులకు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. ప్రభుత్వం తీరుచూస్తే మాటలేమో కోటలు దాటుతున్నాయి, కాళ్లేమో గడపకూడా దాటడం లేదని వ్యాఖ్యనించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం వచ్చాక ఇసుక స్కాం, లిక్కర్ స్కాం, పేకాట క్లబ్బులు, మాఫియా సామ్రాజ్యాలు, ప్రైవేటీకరణ ముసుగులో స్కాములకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అమ్మకు వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిల్లల చదువులను దెబ్బతీసే చంద్రబాబు నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ తెలిపారు.

కూటమి ప్రభుత్వం నిజాయితీని నిరూపించుకోవాలి : దివ్వెల మాధురి

అమరావతి : సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్న జనసేన నాయకులపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని నిజాయితీని చాటుకోవాలని వైసీపీ నాయకురాలు దివ్వెల మాధురి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం వైసీపీ కార్యకర్తలతో కలిసి టెక్కలి పోలీస్‌స్టేషన్‌లో సీఐని కలిసి వీడియోలతో కూడిన ఆధారాలను సమర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, హోంమంత్రి అనిత మాట్లాడుతూ సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్టులు పెట్టే ఏ పార్టీలో ఉన్న వారైనా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వారిపై నమ్మకంతో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనుపై తనపై, వైసీపీ కార్యకర్తలపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు సంవత్సరాల క్రితం పవన్‌కల్యాణ్‌పై దువ్వాడ శ్రీను చేసిన వ్యాఖ్యలపై కక్షపూ రితంగా నేడు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపారు. జనసేన నాయకులు, కార్యకర్తలు తమపై నీచాతి నీచంగా పోస్టులు పెడుతున్నారని, ఇంటికొచ్చి చంపివేస్తున్నా మని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు పెద్దపీట వేస్తామని ఇచ్చిన హామీని నిరూపించుకోవాలని కోరారు.

శుభకార్యానికి వెళ్లి వస్తుండగా వెంటాడిన మృత్యువు

దంపతులు సహా కుమార్తె మృతి..

కడప : కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని మైదుకూరు –పోరుమా మిళ్ల మధ్య ఉన్న ప్రధాన రహదారిలో దారుణం చోటుచేసుకుంది. బైకును టిప్పర్ లారీ ఢీ కొనడంతో భార్య భర్త, వారి కుమార్తె అక్కడికక్కడే మృతి చెందారు. కాసినాయన మండలం వడ్డమానూరు గ్రామపంచాయతీలోని చిన్నాయపల్లి గ్రామానికి చెందిన గుర్రాల శ్రీనివాసరావు రెడ్డి ఆయన భార్య అరుణ, కుమార్తె పవిత్ర ముగ్గురు మైదుకూరు మండలం తిప్పాయపల్లె గ్రామంలోని ఒక ఫంక్షన్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుం దని పోలీసులు తెలిపారు. శ్రీనివాసుల రెడ్డి అత్తగారి ఊరైన తిప్పాయపల్లె లో ఫంక్షన్ జరుగుతుంటే బైక్ పై వెళ్లి తిరిగి వస్తుండగా వెనకాలే వస్తున్న టిప్పర్ వారిని ఢీకొట్టింది. దీంతో వారు కింద పడిపోయారు. ఇది గమనించని టిప్పర్ డ్రైవర్ వారి మీద నుంచి వాహనాన్ని పోనివ్వడంతో వారు అక్కడి కక్కడే మృతి చెందారు. ఇంత జరిగినా.. కనీసం మానవత్వంగా ఆయన డ్రైవర్ అక్కడ వాహనాన్ని ఆపి వారికి ఏమి జరిగింది అని కూడా చూడలేదు. లారీ ఆపకుండా అక్కడ నుంచి వెళ్లిపోయాడు. అటుగా వస్తున్న కొందరు ఈ ఘటనను చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. అయితే చనిపోయిన శ్రీనివాసుల రెడ్డికి పాపతో పాటు 11 సంవత్సరాల కుమారుడు కూడా ఉన్నాడు. కుటుంబంలోని వారంతా చనిపోవడంతో ఆ బాబు ఇప్పుడు అనాథ అయ్యాడు. ఒక డ్రైవర్ నిర్లక్ష్యం మూడు నిండు ప్రాణాలను తీయడంతో పాటు కుటుంబంలో ఒకరిని అనాథగా మిగిల్చింది. అదే లారీ స్పీడ్ గా కాకుండా నెమ్మదిగా వెళ్లి ఉండి ఉంటే.. యాక్సిడెంట్ అయిన చిన్న చిన్న దెబ్బలతో వారు బయటపడి ఉండేవారు.. వారిని ఢీకొట్టిన లారీ ఆగకుండా వారిపై నుంచి వెళ్లిందంటే.. ఆ లారీ స్పీడ్ ఎంత ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా వాహనాలు నడిపేవారు వెనుక ముందు వచ్చే వాహనాలను గమనించాలని పోలీసులు సూచిస్తున్నారు.

ఆ పక్షులే గ్రామానికి రక్షకులు

హైదరాబాద్, (నినాదం న్యూస్) : అవన్నీ అడవికి దగ్గరగా ఉండే కుగ్రామాలు. పాములు, తేళ్ళు లాంటి విష పురుగులు ఆ గ్రామల్లోకి చొరబడి పిల్లా–పెద్దా అన్న తేడా లేకుండా కాటు వేస్తుంటాయి. వైద్యం అందితే ప్రాణాలతో బయటపడతారు. అందక పోతే హరి అనాల్సిందే..! కానీ గత పదేళ్ళుగా ఆ గ్రామాల్లో రక్షణ దళం ఒకటి తయారైంది. నిత్యం ఆ గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుతుందా దళం. ఒక్క విష పురుగు కూడా గ్రామంలో రాకుండా కాపలాకాయడం మొదలుపెట్టారు..! ఇంతకీ రక్షకులు.. విష పురుగుల బారి నుంచి గ్రామాన్ని ఎలా కాపాడుతున్నారు.. తెలుసుకోవలంటే ఈ స్టోరీ చదవాల్సిందే! ప్రకాశం జిల్లా వెలిగండ్ల, హనుమంతునిపాడు మండలాల్లోని అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామాలకు గత పదేళ్ళుగా నెమళ్ళు వస్తున్నాయి. ఇక్కడ ప్రజలతో మమేకమై వారితో కలిసి జీవిస్తున్నాయి. గ్రామంలోకి అటవీ ప్రాంతాల నుంచి వచ్చే పాములు, కీటకాలు, విష పురుగులను గుర్తించి స్వాహా చేస్తున్నాయి. దీంతో గ్రామస్థులు తమకు రక్షణగా ఉన్న నెమళ్ళను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. గ్రామం బయటనుంచి ఎవరైనా వచ్చి నెమళ్ళను వేటాడాలని ప్రయత్నిస్తే దేహశుద్ధి చేసి పంపిస్తున్నారు. వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి, కట్టకిందపల్లి గ్రామాలు, హనుమంతునిపాడు మండలం మంగంపల్లి గ్రామాల్లో ఇప్పుడు జాతీయ పక్షి నెమళ్ళే రక్షణ కవచాలు అంటే అతిశయోక్తి కాదు హనుమంతునిపాడు, వెలిగండ్ల మండలాల్లోని పలు గ్రామాలు అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్నాయి. గ్రామాల్లోకి పాములు, తేళ్ళు, మండ్రగబ్బలు లాంటి విష పురుగులు గ్రామంలోకి వచ్చి ప్రజల్ని కాటువేస్తున్నాయి. దీంతో గ్రామంలో రాత్రి సమయంలో సంచరించాలంటే ప్రజలు భయంతో వణికిపోయారు. అయితే గ్రామంలోని కొందరు యువకులు పశువులను మేపుకునేందుకు కొన్నేళ్ళ క్రితం అడవికి వెళ్లారు. అక్కడ వారికి ఓ ఐదు గుడ్లు కనిపించాయి. చూడటానికి పెద్దవిగా వుండటంతో వాటిని తీసుకువచ్చి గ్రామంలోని కోళ్ళ చేత పొదిగించారు. గుడ్లు పొదిగి నెమలి పిల్లల రూపంలో బయటకు వచ్చాయి. మొదట వాటిన చూసిన గ్రామస్థులు భయపడ్డారు.

రేపు బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

కెసిఆర్ దీక్షా దివస్‌ను విజయవంతం చేసేందుకు సన్నాహం

హైదరాబాద్, (నినాదం న్యూస్) : రేపు బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా కార్యాలయం లో బిఆర్ఎస్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశం జరుగుతుందని టిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సమావేశం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా బిఆర్ఎస్ ఇంచార్జి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరవుతున్నారని,వారితో పాటు పెద్దపల్లి నియోజవర్గం ఇంచార్జి దాసరి మనోహర్ రెడ్డి ,మంథని నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధుకర్ హాజరవుతున్నారన్నారు. కావున బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా లోని గ్రామాల మరియు డివిజన్ల ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు ఈ సమావేశంలో పాల్గొనాలని చందర్ కోరారు. నవంబర్ 29, 2009 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజని, 29 న జరిగే దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని చందర్ పిలుపునిచ్చారు. ఆరోజు స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమని, ఆనాడు కేసీఆర్ సచ్చుడో...తెలంగాణ తెచ్చుడో అని తెగువ కనబరిచిన నాయకుడికి 3 కోట్ల మంది ప్రజలు ముక్త కంఠంతో అండగా నిలబడ్డారో జని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి... కులాలకు మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్ అని ఆయన కొనియాడారు. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రం అయ్యిందని, మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయని,అవే నిర్భంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తున్నాయని ఆయన ప్రకటనలో తెలిపారు. ఆనాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ప్రతి పౌరుని మీద ఉన్నదని, కాంగ్రెస్ కు అధికారం ఇస్తే తెలంగాణ మళ్లీ అదే అంధకారమనే పరిస్థితి వచ్చిందన్నారు. ఒక్క వర్గం కాదు...సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారన్నారు. అందుకే దీక్షా దివస్ నుంచి స్ఫూర్తి పొంది...కాంగ్రెస్ కబంధ హస్తల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవటానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ తరుచూ చెప్పేవాడని, ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ గారి నాయకత్వాన్ని, ఆ నాటి పాలనను కోరుకుంటున్నారన్నారు. దాని కోసం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన సందర్భం అని ఆయన గుర్తు చేశారు. నవంబర్ 29 న బిఆర్ఎస్ కార్యాలయాల్లో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామన్నారు. తెలంగాణ పై కేసీఆర్ ఏ విధంగా చెరగని ముద్ర వేశారో మళ్లీ గుర్తు చేసుకుంటూ...రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కదం తొక్కుతామని చందర్ తెలిపారు. 29 నవంబర్ రోజు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కదిలి రావాలని పార్టీ నేతలకు పిలుపు ఇవ్వడం కోసం ఈసమావేశం ఏర్పాటు చేశామన్నారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దుర్మార్గ కాంగ్రెస్, బీజేపీ లకు బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో సకాలంలో అందరు హాజరై సమావేశంని విజయవంతం చేయాలని కోరు కంటి చందర్ తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

RELIANCE Asset Reconstruction
రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
రిలయన్స్ సెంటర్ : 11వ అంతస్తు, నార్త్ సైడ్, ఆర్-బ్లాక్ పార్క్,
ఆఫీస్ : వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరెగావ్ (ఈస్ట్), ముంబయి-400063

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1)) సిరిస్సి కొరకు)

రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (RARC 080 (RHDFC HL)"TRUST) వారు అస్సైన్‌మెంట్ ఒప్పందం తేది 29.03.2023 ప్రకారం రిలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు నుండి ఫైనాన్షియల్ అస్సెట్స్ స్వాదీనము చేసుకున్నారు. ఇందుమూలముగా తెలియజేయదమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ రిలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 22.12.2021 ప్రకారము కోటేశ్వర రావు మెర్రా తండ్రి ఎం. వసంతరావు నివాసం ఆర్.ఎన్. నం. 42/10, డివిడి 7-78, భట్టిప్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256 మరియు హైటెక్ సిస్టెరెంట్, ఎట్ 2/100, వవ్వనూరు, బాపట్ల మేయిన్ రోడ్, భట్టిప్రోలు గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256. మరియు రజని మెర్రా, నివాసం ఆర్.ఎన్. నం. 42/10, డివిడి 7-78, భట్టిప్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256 ("రుణగ్రహీత") & (సహ-రుణగ్రహీత) వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 16,95,519.31 (రూపాయలు పదహారు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల పంతొమ్మిది మరియు పైసలు ముప్పై ఒకటి మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

మరియు రుణగ్రహీత / హామీదారులు / తనఖాదారులు పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద ఆతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు 20 నవంబర్, 2024న స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీత / హామీదారులు / తనఖాదారులు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత / హామీదారులు / తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, వారికి 22.12.2021 నాటికి రూ. 16,95,519.31 (రూపాయలు పదహారు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల పంతొమ్మిది మరియు పైసలు ముప్పై ఒకటి మాత్రమే) మరియు దానిపై వడ్డీ, ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తానికి లోబడి మాత్రమే జరుగవలెను.

ఒక వేళ రుణగ్రహీత విక్రయం లేదా బదిలీ కొరకు నిర్ణయించబడిన తేది ముందుగా ఏసమయంలో అయిన వర్తించబడు అన్ని వ్యయాలు మరియు చార్జీలు మరియు ఖర్చులతో పాటుగ "RARC" యొక్క బకాయిలను చెల్లించినచో "RARC" ద్

అమ్మ లాంటిది కమ్మ జాతి

- సంస్కృతిని కాపాడేందుకు కృషి
- అన్ని రంగాలలో కమ్మ కులస్తులు రాణించాలి
- అందరూ కలిసి ఉండండాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సత్తుపల్లి, నవంబర్ 24 (నినాదం న్యూస్)
కాకతీయుల కాలం నుండి నేటి వరకు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేది కమ్మ సమాజమేనని, అమ్మ లాంటిది కమ్మ కులం అని సత్తుపల్లి కార్తీక వన భోజన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ మూడవ శతాబ్దకాలం నుండి మనకు సువర్ణపాలన అందించిన ఘనత కమ్మ ప్రభువులు మన కాకతీయ ప్రభువులదని అన్నారు. దేశ విదేశాలలో ఎందరో విద్యావంతులు ఉన్నత స్థానాల్లో మనకు కమ్మ కులానికి చెందినవారు ఉన్నారని చెప్పారు. రాజకీయంగా నన్ను పెంచి పోషించింది సత్తుపల్లి ప్రజలే నని తెలిపారు. నందమూరి తారక రామారావు తనకు కల్పించిన అవకాశాన్ని 40 సంవత్సరాల నుండి ఇక్కడ పెద్దల సహకారంతో సుదీర్ఘకాలం రాష్ట్ర అభివృద్ధిలో స్థానం కల్పించిన మీ అందరికి రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రహదారుల సౌకర్యం, ప్రతి గ్రామానికి త్రాగు, సాగు నీటి సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలతో పాటు జాతీయ రహదాలను కూడా నిర్మిస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి జలాలను ఈ జిల్లాలోనే అనుసంధానిస్తామని, గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి కృష్ణానది నీరు రాకపోయినా గోదావరి నీటి జనాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని తెలిపారు. రైతులకు ఉపయోగకరంగా ఉండే ఆయిల్ ఫామ్ ను అభివృద్ధి చేసి రైతును ఆర్థికంగా నిలబెడతామని, రాబోయే రోజుల్లో వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని అన్నారు. యువత చెడు అలవాట్లు బానిస కాకుండా తల్లిదండ్రులు చూడాలని, నిరంతరం పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. కూరగాయలను స్వయంగా పండించాలని, మార్కెట్లో దొరికే ప్రతి వస్తువు కల్తీతో కూడుకున్నదని, తద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని మహిళలకు సూచించారు. కమ్మ కులస్తులు అందరూ ఐకమత్యంగా ఉండి అభివృద్ధిలో ముందంజ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా ఐ.డి.సి చైర్మన్ ముప్వ విజయబాబు మాట్లాడుతూ కమ్మ కుటుంబాలు మొత్తం ఒకచోట చేరటం మంచి ఉద్దేశం అని, కుటుంబ విలువలు, బంధుత్వాలు పిల్లలకు తెలుస్తాయని అన్నారు. ఈ క్రమంలో పెళ్లి కావలసిన పిల్లలకు ఇక్కడే సరైన వారిని ఎంచుకోవచ్చని, తద్వారా తెలిసిన వారితోనే జీవితం ముడిపడి జీవితాంతం సుఖసంతోషాలతో ఉండొచ్చని అన్నారు. కమ్మవారు ఏ రాజకీయ పార్టీలో ఉన్నా అందరం ఐకమత్యంతో ఉండాలని ఈ జాతిలోని నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డి.సి.సి.బి డైరెక్టర్ తాళ్లూరి బ్రహ్మయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జడ్పిటిసి రామారావు, మాజీ ఎం.పీ.పీ దొడ్డా హైమావతి శంకర్రావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, చలసాని సాంబశివరావు, వెల్ది జగన్మోహన్రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, నాయుడు వెంకటేశ్వరరావు, మట్టా ప్రసాద్, నరుకుళ్ళ శ్రీనివాసరావు, రాధికా బాబి, నున్నా రామకృష్ణ, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ

పినపాక, నవంబర్ 24 (నినాదం న్యూస్)
కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని రోడ్డు ప్రమాదం రూపంలో కోల్పోయిందని పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం పినపాక మండలంలో ఆమె పర్యటించారు. ఇటీవల రహదారి ప్రమాదంలో మరణించిన శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు. వారి స్వగ్రామంకు వెళ్లి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. శ్రీనివాస రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి శ్రీనివాసరెడ్డి కుటుంబంకు అన్ని విధాలుగా అండగా వుంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణిగ్రామ సమస్యలపై ఎంపీకి కాంగ్రెస్ నాయకుల వినతి

- సమస్యల పరిష్కారం ఎంపీ హామీ

కారేపల్లి నవంబర్ 24 నినాదం న్యూస్
కారేపల్లి మండల సమస్యలపై కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి కి విన్నవించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎంపీని ఖమ్మం క్యాంపు కార్యాలంలో కలిసి మండల సమస్యలపై చర్చించారు. ప్రధానంగా సింగరేణి నుండి సీఎస్ఆర్ నిధులు, కారేపల్లి రైల్వే స్టేషన్‌లో రైళ్ళ నిలుపుదల విషయాలను నాయకులు ఎంపీ దృష్టికి తీసుకవచ్చారు. సింగరేణి కాలరీస్ పుట్టినిల్లు అయినా మండలకేంద్రం సింగరేణి(కారేపల్లి) అభివృద్ధికి గతంలో దత్తత తీసుకుంటామని కాలరీస్ అధికారులు హామీ ఇచ్చారని అది కార్యరూపం దాల్చలేదని ఎంపీకి వివరించారు. సింగరేణి గ్రామపంచాయతీ అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు రప్పించాలని కోరారు. దీనికి స్పంధించిన ఎంపి రఘురాంరెడ్డి వెంటనే సింగరేణి కాలరీస్ సీఎండీ బలరాం నాయక్‌తో ఫోన్ మాట్లాడారు. కారేపల్లి రైల్వే స్టేషన్‌లో రైళ్లు నిలుపుదల డోర్నకల్ – భద్రాచలం రోడ్(కొత్తగూడెం)మధ్య గతంలో నడిచిన రైళ్ల పునరుద్ధరణ విషయమై దక్షిణ మధ్య రైల్వే జీఎంకు లేఖ రాస్తానని, రైల్వే అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. కారేపల్లి సమస్యలపై స్పందించిన ఎంపీకి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, తొగరు శ్రీను తదితరులు ఉన్నారు.

మున్నూరు కాపులు సంఘటితంగా ముందుకు సాగాలి

- ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జెసి ఆర్జేసి కృష్ణ

ఖమ్మం, నవంబర్24 (నినాదం న్యూస్):
మున్నూరు కాపులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు. ఆదివారం మధిర మున్నూరు కాపు కులస్థుల వన సమారాధన కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్. ఏ.సామినేని ఉదయభాను,కృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. సామాజికంగా ఎదిగేందుకు రాజకీయంగా రాణించాలని సూచించారు. దీనికోసం రానున్న పంచాయతీ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులను గెలిపించుకోవాలని పేర్కొన్నారు. సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు. కులబాందవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అనంతరం కృష్ణ ను ఘనంగా సన్మానించారు.

వసతి గృహాల్లో సమస్యలతో విద్యార్థుల అవస్థలు

- సమస్యలు పరిష్కరింకపోతే పోరాటం : పీడీఎస్‌యూ

కారేపల్లి నవంబర్ 24 నినాదం న్యూస్:
ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తున్నారని పీడీఎస్‌యూ, పీవోడబ్ల్యూ ఖమ్మం జిల్లా కార్య దర్శులు జీ. మస్తాన్, వై.జానకి లు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లిలోని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని పీడీఎస్‌యు, పీవోడబ్ల్యూ బృందం ఆది వారం పరిశీలించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలల కావస్తున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెస్ చార్జీలు పెంచినట్లు ప్రకటనలు ఇచ్చినా దాని అమలు జరగటం లేదన్నారు. చలికాలంలో హాస్టల్ విద్యా ర్థులకు అందిచాల్సిన దుప్పట్లు ఇవ్వక పోవటంతో చలికి అవస్థలు పడు తున్నారన్నారు. హస్టల్స్‌లో గదులకు తలుపు, కిటికీలు లేని దుస్థితి ఉందన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు దోపిడికి పాల్పడుతుండటమే సరైన సంరక్షణ లేక విద్యార్థులు ప్రాణాలన సైతం పోతున్న ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. విద్యారంగ సమస్యలపై పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు భాను, గాంధీ తదితరులు పాల్గన్నారు.

జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేస్తాం

- మంత్రులు పొంగులేటి, తుమ్మల హామీ
- స్థంభాద్రి జర్నలిస్ట్ సోసైటికి మంత్రుల అభినందనలు

ఖమ్మం, నవంబర్24(నినాదం న్యూస్):
ఖమ్మం నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను అందించే పక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్ట్ యూనియన్లు టియుడబ్ల్యుజె (ఐజెయు), టియుడబ్ల్యుజె (టిజెఎఫ్), టిడబ్ల్యుజెఎఫ్ (ఫేడరేషన్) ఆధ్వర్యంలో స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ఇద్దరు మంత్రులను కలిసింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడ్తూ అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలను అందించాలనే కృతనిశ్చయంతో ఉందన్నారు. ఖమ్మంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలను అందించాలనే సానుకూల ద్రక్పథంతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. ఖమ్మంలో సోసైటి ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కే విధంగా మూడు యూనియన్లు సమిష్టిగా క్రషి చేయాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు. ప్రభుత్వం తరుపున ఏలాంటి ఇబ్బందులు ఉన్నతమ దృష్టికి తీసుకోస్తే వెంటనే పరిష్కరిస్తామని ఇద్దరు మంత్రులు హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల బృందం కలిసిన వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల వెను వెంటనే ఖమ్మం జిల్లాకలెక్టర్‌కు ఫోన్ చేసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని అదేశించారు. మరో మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించారు. సోసైటికి అదనంగా కేటాయించాల్సిన 8 ఎకరాల స్థలం సమస్యను కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. మరోసారి యూనియన్ ,సోసైటి ముఖ్యులతో భేటి అవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు జర్నలిస్ట్ సోసైటి కొత్త పాలకవర్గాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ, జిల్లా శాఖ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆది నారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాము తోపాటు స్థంభాద్రి హౌజింగ్ సోసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధి కారి వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్య క్షులు మైసపాపారావు, డైరెక్టర్లు పివి సత్య నారాయణ, బత్తిని వాసు,అలస్యం అప్పారావు, కో అప్షన్ మెంబర్ ప్రశాంత్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావు (ఆంధ్రజ్యోతి), లింగయ్య(ఈనాడు), పొన్నం శ్రీధర్(ది హిందూ),మామిడాల భూపాల్ రావు(ఎన్ టివి) ,మహేందం ్(సాక్షిటివి), టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, నాయకులు మైనోద్దిన్, జనార్దనాచారి,నామ పురుషోత్తం, సత్యనారాయణ,ఏలూరి వేణు, చెరుకుపల్లి శ్రీనివాస్, కళ్యాణ్, మేడిరమేశ్, గోపాల్ రావు,అర్బన్ ప్రసాద్,శ్రీనివాస్, టియుడబ్ల్యుజె(టిజెఎఫ్)జిల్లా కార్యదర్శి చిర్రా రవి, నాయకులు వెంకటరమణ, కోటే శ్వర్ రావు, జగదీశ్, రజినికాంత్,గుద్దేటి రమేశ్ బాబు, రాఘవ, చక్రి, జానిపాష, నాగరాజు, టౌన్ రిపోర్టులు రాంబాబు,సాయి,గోపి,ఉమేశ్ ,రవి, మహిళ జర్నలిస్టులు మధులత,ఈశ్వరీ , ఫ్రింట్ ఆండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతి నిధులు ,వీడియో,ఫోటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ జంప్‌లో స్టేట్ మీట్‌కి ఎంపిక

ఖమ్మం,నవంబర్24 (నినాదం న్యూస్)
నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో లాంగ్ జంప్‌లో పూనాటి అలోక్ ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపిక అయ్యాడు. డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొంటున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వాహకులు షఫీ తెలిపారు.

మానుకోటలో బిఆర్ఎస్ మహాధర్నాకు తరలిరావాలి

- మాజీ దిశా కమిటీ మెంబర్ లక్ష్మణ్

కారేపల్లి నవంబర్ 24 నినాదం న్యూస్:
పేద గిరిజన, దళిత రైతులపై దమనకాండను నిరసిస్తూ ఈనెల 25న మానుకోట (మహబూబాబాద్)లో మహాధర్నా జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు దిశ కమిటీ మాజీ సభ్యులు లాకావత్ లక్ష్మన్ కోరారు. ఆదివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలన, ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఉపన్యాసాలు ఇస్తున్నారని అచరణలో నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. రైతు సమస్యలపై ధర్నాకు కోర్టు జోక్యం చేసుకునేంత వరకు అనుమతి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలనకు అన్ని వర్గాల ప్రజలలో అగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. రైతులకు రైతు భరోసా, రుణా మాఫీ చేయలేని సీఎం రేవంత్ రెడ్డి పేదల భూములను లాక్కోవటానికి వేస్తున్న ఎత్తులతు తిప్పికొట్టాలన్నారు. మానుకోట మహాధర్నకు తరలిరావాలని కోరారు.

గుండెపోటుతో సెర్ప్ ఉద్యోగి మృతి

ఆళ్లపల్లి నవంబర్ 24 నినాదం న్యూస్
మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకటనారాయణ(65) శనివారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఆళ్లపల్లి మండలం యందు సెర్ప్ ప్రాజెక్ట్ స్టార్టింగ్‌లో జేఆర్పిగా విధులు నిర్వహించి, తధానంతరం లక్ష్మీదుర్గ గ్రామ సంఘంలో వివోఏ విధులు నిర్వహిస్తూ, సెర్ప్ ప్రాజెక్ట్‌లో ఉత్సాహంగా పాల్గొంటు, తన అనుభవాలను, నిరుపేదలకు పంచుతూ, వారిని ఎడ్యుకేట్ చేస్తూ మహిళా సంఘాలను అధికంగా బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేశారు. ఆయనను కోల్పోవడం మర్కోడు క్లస్టర్‌కు పెద్ద లోటుగా భావిస్తున్నామని వెంకటనారాయణ మృతికి సెర్ప్ సిబ్బంది ఏపిఎం రామ్ కుమార్, సిబ్బంది సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

ఖమ్మంలో కుల వివక్షత దారుణం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్ బాణోత్ భద్రునాయక్

ఖమ్మం, నవంబర్ 24, (నినాదం న్యూస్):
మత సామరశ్యానికి చిరునామాగా ఉన్న ఖమ్మం జిల్లాలో కుల వివక్షత జాడ్యం వెలుగుచూడడం దారుణమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్ బాణోత్ భద్రునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కరుణగిరి ప్రాంతంలోని ఒక అపార్ట్ మెంటులో మాత్రమే ఇలాంటి ఉదంతం చోటుచేసుకుందని, మరెక్కడా లేదని భావిం చడం తప్పని ఖమ్మంలోని చాలా ప్రాంతాలలో వెలుగు చూడని కుల వివక్షత దాగిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో హైదరాబాదు లేదా కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్ నగర్ ప్రాంతాల్లో మాత్రమే మత కలహాలు జరగడం, కుల వివక్షత ఘటనలు చోటుచేసుకోవడం చాలా సార్లు మనం గమనించి ఆశ్చర్యపోతున్నాము అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటే చిన్నచూపుకు కారణం గత దశాబ్ద కాలం నుంచి బాగా పెరిగిన బీజేపీ ప్రాభల్యం దీనిని ఖమ్మం జిల్లాలోని కుల ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించ డమే కాకుండా, దీనిపై ఒక కార్యచరణను రూపొందించాలని కోరారు. మతతత్వ, కులతత్వ, విక్షను ప్రదర్శిస్తున్న నిందితులను కఠినంగ శిక్షించాలని డిమాండ్ చేశారు.

యాదవ-కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం

- యాదవ వన సమారాధన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య

ఖమ్మం, నవంబర్24 (నినాదం న్యూస్):
యాదవ , కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా గొల్ల కురుమలు నిలిచారని,బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి, ఖమ్మం జిల్లా నుండి మేకల మల్లిబాబు యాదవ్‌కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదవ కురుమల వనసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేలాదిమంది గొల్ల కురుమ సోదర సోదరీమణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీర్ల ఐలయ్య, వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన గొల్ల కురుమలకు రాజకీయంగా ప్రాతినిధ్యం కలగడం లేదని, ఎంతో ఘన చరిత్ర కలిగిన కురుమ యాదవులను నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి జరిగిన గతే పడుతుందని, అతి తక్కువజనాభా కలిగినఅగ్రవర్ణాల వారు పదవులు అనుభవిస్తున్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోతమకు ప్రాతినిధ్యం కలిగించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో యాదవులు దేశ రాజకీయాల్ని ప్రభావితం చేస్తున్నారని ఇక్కడ అంతకంటే ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ మనం ప్రభావితం చేయలేకపోతు న్నామని. ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క గొల్ల కురుమ పార్టీలకతీతంగా, రాజకీయాలకి తీతంగా ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్,సంగెం రెడ్డి సుందర్ రాజు,గొర్ల యశ్వంత్ యాదవ్, పుచ్చకాయల వీరభద్రం దుబాకుల శ్రీనివాస్,దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, గంగదేవుల లోకేష్,వాక దాని పుల్లారావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, పొదిల సతీష్,కనక బండి విజయలక్ష్మి, ఎనుముల రుక్మిణి,కృష్ణవేణి, గుమ్మ సైదులు, తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

ఎస్టీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ దే..

- తన తండ్రి సురేందర్ రెడ్డి, నూకల రామచంద్రారెడ్డి ద్వారానే సాధ్యమైంది
- బంజారాల వన సమారాధనలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి

ఖమ్మం, నవంబర్ 24 (నినాదం న్యూస్)
రాష్ట్రంలో ఈరోజు అమలవుతున్న ఎస్టీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రఘునాథపాలెం పరిధి నాగులమ్మ దేవాలయం ఎదురు మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన బంజారాల వన సమారాధనకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ 1970 దశకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం కోసం.. అప్పుడు ఎంపీగా ఉన్న తన తండ్రి రామ సహాయం సురేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రిగా ఉన్న నూకల రామచంద్రారెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. అప్పుడు చేసిన కృషి ఫలితం ఇప్పుడు మనం చూస్తున్నామని.. ఆనందం వ్యక్తం చేశారు. లంబాడీలు తొలినుంచీ కాంగ్రెస్ పక్షమేనని గుర్తు చేశారు. ఇటు ఖమ్మం జిల్లాతో పాటు.. అటు మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల్లోని గిరిజనులతో తమకు విడదీయలేని అనుబంధం ఉందని అన్నారు. అనంతరం బంజారా సంఘం నాయకులు.. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు చక్రవర్తి, మంగీలాల్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, పాపాలాల్, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడిలో రారాజు జీనేక్స్ సీడ్స్ కంపెనీ వారి రాజా

కాటారం నవంబర్ 24 నినాదం న్యూస్ :
కాటారం మండల కేంద్రంలో జీనేక్స్ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో సోదారి లింగమూర్తి రైతు పొలంలో రాజా (దొడ్డు) రకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు రైతులు పెద్ద ఎత్తున వచ్చి సందర్శించి మంచి మేలు అయినా దొడ్డు రకం అని తెలిపారు ఈ రకం ఎత్తు తక్కువ పెరగటం వల్ల రోగాలను తట్టుకొని గాలి మరియు వానలకి పడి పోకుండా ఉండటం వల్ల అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఏరియా సేల్స్ మేనేజర్ రాజశేఖర్ , ఫీల్డ్ స్టాఫ్ రాకేష్ మరియు డీలర్ క్రాంతి కుమార్ ట్రేడర్స్, మరియు గ్రామా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వేలో కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 24 నినాదం న్యూస్ :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరునగర్‌లో నివసిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేటర్ ఆలూరి రమేష్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్వేలో తమ కుటుంబ సమగ్ర సమాచారం అందించి సర్వే నిర్వహణకు సహకరించారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో సర్వే ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చిందని ఆయన పేర్కొన్నారు. సర్వేలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.

బాలికల హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి

- విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి
- విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన ఆహారం అందించాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ

చౌటుప్పల్, నవంబర్ 24(నినాదం న్యూస్):
హాస్టల్ విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి గురువారావు తో కలిసి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్, బియ్యం స్టాక్ రిజిస్టర్,వంట గదిలోకి వెళ్లి భోజనం మెనూ నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. హాస్టల్ లోని మౌలిక సదుపాయాలు, నీటిసదుపాయం,వంటగది,స్టాక్ రూమ్ ల పరిశుభ్రత వంటి విషయాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ రూమ్ లోని సరుకులపై ఉన్న ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించారు. బాలికల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలను హాస్టల్ సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన ఆహారం అందించాలని, ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని కేర్ టేకర్ మల్లికకు సూచించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. విద్యార్థులతో విద్యపై చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... హాస్టల్ లో అన్ని సదుపాయాలు చక్కగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి మెడిటేషన్ చేయాలని స్వయంగా ఆయన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, హాస్టల్ కేర్ టేకర్ దొడ్డ చింతల మల్లిక, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్ నవంబర్ 24(నినాదం న్యూస్):

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కొత్త కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ వైస్ చైర్మన్ తో కలుపుకొని మొత్తం 18 మంది సభ్యులతో నూతన కమిటీ ప్రభుత్వం నియమించింది. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గా తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ గా వెంకన్న.. కొత్తగా ఎన్నికైన కమిటీ రెండేళ్ల పాటు కొనసాగ నుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది. చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో శాసనసభ్యుడు మందుల సామేల్ సహకారంతో నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలనను గుర్తుతెస్తూ రైతులను ఒకే విడత రుణమాఫీ చేసిందని ప్రజా పాలన ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని కావలసిన సంక్షేమ పథకాలను కృషి చేస్తుందని కాంగ్రెస్ తోనే రైతు సంక్షేమ సాధ్యమని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతు అభివృద్ధి చెందుతే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయన్నారు. మార్కెట్ అభివృద్ధిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనులు పరిష్కారం మార్గం చూపుతూ మార్కెట్ యార్డులో రైతుల సమస్య పరిష్కారం చేస్తానని న్యూస్టుడే కు తెలిపారు.

ఆదివాసీ ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధానలక్ష్యం

- ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

ములుగు, నవంబర్24 (నినాదం న్యూస్):
అశ్వాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేములూరు గ్రామంలో ఆదీవాసి ప్రజలకు రోటరీ క్లబ్, భద్రాచలం వారి సహకారంతో అశ్వాపురం పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశ్వాపురం మండలంలోని వేములూరు, మనుబోతులగూడెం, మల్లయ్య గుంపు, అయితయ్య గుంపు, సంతోష్ గుంపు, నాగేశ్వరరావు గుంపు, గుండ్ల మడుగు వలస గొత్తికొయ గ్రామాలలో నివసించే ఆదీవాసి ప్రజలకు వేములూరు గ్రామంలో అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, భద్రాచలం వారి సహకారంతో నేడు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు. మొత్తం 07 గుత్తికోయ గ్రామాల నుంచి సుమారు 400 కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. నిపుణులైన వైద్యులచే వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న యువతకు వాలీబాల్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలోని ఆదీవాసి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కూడా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వాతావరణంలో మార్పుల కారణంగా దోమలు అధికమై మలేరియా, డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతిఒక్కరు తమ చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిషేధిత సీపీఐ మావోయిస్టులు తమ మనుగడ కోసం ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని, మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతీ, యువకులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన రోటరీ క్లబ్ వారికి, వైద్య బృందానికి మరియు అశ్వాపురం పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులను సన్మానించారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో ఎస్పీ సహపంక్తి భోజనం చేశారు. మల్లయ్య గుంపు గుత్తి కోయ గ్రామాలను ఎస్పీ సందర్శించారు.

1న జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

- పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) :
జమ్మికుంట పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైదాన ప్రాంగణంలో డిసెంబరు ఒకటిన జరగబోయే మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాలల సింహ గర్జన సభ స్టేట్ కో చైర్మన్ తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ నాయకులు మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని మాలలు అందరూ ప్రతి ఇంటి నుంచి కదిలి వెళ్లి డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్లో జరగబోయే సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది గత 30 ఏళ్లుగా మాలలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ ,తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అతి తక్కువ జనాభా ఉన్నారని చేస్తున్న ప్రచారాన్ని అబద్ధమని నిరూపిస్తూ మాల అనుబంద కులాల సభ్యులందరూ హైదరాబాద్ పట్టణంలో మాలజన జాతరను తలపించేలా హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేస్తూ మాలల ఐక్యతను 30 లక్షల జనాభాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తూ తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శీలం రాజు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు అందరూ ప్రతి ఇంటి నుంచి సద్ది కట్టుకొని రావాల్సిన అవసరం ఉందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో మాలల సంఖ్యను తక్కువ చూపించే కుట్ర జరుగుతుందని వందమంది ఉన్న మాలలను పదిమంది ఉన్నారని చూపించే ప్రయత్నం చేస్తున్న వాళ్లకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం మన మీద ఉందని తెలియజేయడం జరిగింది. కోడిగుడ్డు మొగిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలను అందించి ఈ సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడపు సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాలలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సామాజిక ఆర్థిక రాజకీయ విషయాలలో ఐక్యత చూపించి అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు కోడం సుధాకర్, ఎలబద్రి రాజమౌళి, తలగంప రాములు, పానుగంటి యాదగిరి, న్యాత ఆనంద్ ,మాదాసు మొగిలి , జాన్ వెస్లీ , రామ్ రాజబాబు,సుంకరి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, కర్నే నర్సయ్య, భోగం చిరంజీవి, తాడం దిలీప్, నరేందర్, ఎలబద్రి సమ్మయ్య, పోతుల ఎల్లయ్య హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాల నుంచి మాల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

నిరుపేద యువతికి ఆర్థిక సహాయం అందించిన అంబేద్కర్ వాకర్స్

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్):
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో డిగ్రీ చదువుతున్న తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి . నీలిమకి ఉన్నత చదువుల కోసం దుస్తుల కొరకై పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో నీలిమకు అండగా ఉంటామని వాకర్ అసోసియేషన్ సభ్యులు తెలపడం జరిగింది ఇట్టి ఆర్థిక సహాయం చేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు నీలిమ కృతజ్ఞతలు తెలియజేసింది ఈ కార్యక్రమంలో వాకర్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గౌరవ అధ్యక్షులు గుడిపాటి రమణారెడ్డి, జోనల్ చైర్మన్ చాడ రవీందర్ రెడ్డి, అంబేద్కర్ స్టేడియం కార్యదర్శి కెముసారం తిరుపతి, సలహాదారు పెంచాల కిషన్ రావు,తిరుపురం సత్తన్న,ఉపాధ్యక్షులు దాసరి అశోక్, వేల్పుల వెంకటేష్, బండవరం సుమన్, చాడ శ్రీధర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు పిల్లి కిషోర్ గౌడ్, గుర్రం అశోక్ గౌడ్, ప్రతాపరెడ్డి, గంగరాజు, కర్ర సత్యం, బోయిన అశోక్, కార్యవర్గ సభ్యులు చెన్నాడీ రవీందర్ రెడ్డి, మిల్క్ శ్రీనివాసరెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సానిటేషన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్):
గత రెండు, మూడు నెలల నుండి తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల్లో పనిచేస్తున్న స్వీపింగ్, శానిటేషన్ ఉద్యోగులకు, అలాగే పార్ట్ టైం టీచర్లకు, ప్రత్యేకంగా సి ఓ ఈ ల్లో నీ సబ్జెక్టు అసోసియేట్స్ కు గత రెండు మూడు నెలల నుండి జీతాలు ప్రభుత్వం ఇవ్వకపోవడం చాలా బాధాకర మని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవరత్న పురస్కార్ అవార్డు గ్రహీత , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మొగురం. రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గురుకులాల్లో పనిచేస్తున్న స్విపింగ్, శానిటేషన్ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో కొన్నిచోట్ల వారు విధుల్లో కి రావడం లేదు దాంతో అపశుభ్రతో గురుకులాలు ఉంటున్నాయి. దీని కారణంగా పిల్లలకు వ్యాధులు ప్రబలే అవకాశాలు లేకపోలేదు అన్నారు . వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , అలాగే తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని స్పందించి తక్షణమే కాంట్రాక్టు ఉద్యోగులందరికీ జీతాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

కస్తూరిబా స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యార్థిని మృతి

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) :
కస్తూరిబా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు, ఏఎన్ఎం నిర్లక్ష్యం వల్లనే నిత్యశ్రీ అనే విద్యార్థిని మృతి చెందింది. విద్యార్థిని తల్లిదండ్రులు రవి ఇందిర తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన రవి ఇందిర దంపతులకు ఇద్దరు పిల్లలు. కూతురు నిత్యశ్రీని జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలో పదో తరగతి చదివిస్తున్నారు. ఈనెల 17వ తేదీన విద్యార్థినికి అస్వస్థత కలగగా తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకొని వెళ్లి తిరిగి హాస్టల్లో చేర్పించారు. తదుపరి విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయురాలు అనూష, ఏఎన్ఎం ప్రభావతి నిర్లక్ష్యంగా వ్యవహరించి ఈనెల 21న తమకు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. సమాచారం ఇచ్చిన అనంతరం హనుమకొండ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. తన కూతురు మృతి చెందడానికి కారణం ఉపాధ్యాయురాలు తో పాటు ఏఎన్ఎంఏ కారణమని ఫిర్యాదు చేశారు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవి తెలిపారు. కాగా విద్యార్థిని మృతి చెందిన విషయం తెలుసుకొని జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు పాఠశాలలకు వచ్చి వివరాలు తెలుసుకుని నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేయనున్నట్లు తెలిపారు.

సహకార శాఖ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్):
ఆదివారం రోజున సహకార భవనంలో కరీంనగర్ జిల్లా సహకార శాఖ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ 1995 యాక్ట్ సంఘ ఎన్నికల ప్రకారం ఎన్.రాజయ్య ఎన్నికల అధికారి నిర్వహించినారు. ఈ ఎన్నికలో కరీంనగర్ జె.ఆర్డి సిఓ, ఎస్.రామాంజనేయ చార్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారి అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యుల వివరాలు అధ్యకులు గా సి.హెచ్. చంద్ర ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గాఎం.లక్ష్మణా చారి, కార్యదర్శి గా ఎం.శ్యామ్ సుందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ కె.జమున రాణి, ట్రెజరర్ గా నర్సయ్య, డైరెక్టర్లు గా మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్, పి.సురేందర్ రెడ్డి, మహమ్మద్ అసద్, టి.రాజేంద్రప్రసాద్,బి.రాములు, కె.రవికుమార్, మహమ్మద్ గయాజ్ అహ్మద్, డైరెక్టర్లు గా ఎన్నుకున్నారు. రాబోయే రోజుల్లో సహకార శాఖ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు కరీంనగర్ జిల్లా దగ్గర ప్రాంతంలో స్థలము పరిశీలించి హౌసింగ్ సొసైటీ కొరకు ప్లాట్లను పరిశీలించి కొనుటకు, ఉద్యోగులకు ప్లాట్లు ఇప్పించుటకు కృషి చేస్తారని ఈ సందర్భంగా కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు

-భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పని జయశంకర్ భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు హెచ్చరించారు. శనివారం డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా 65మంది వాహనదారులు మద్యంసేవించి పట్టుబడగా వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు. ఈ క్రమంలో 9మందికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా 56మందికి జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపడం ద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, నిండు ప్రాణాలు పోతున్నాయని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ఆయన స్పష్టం చేశారు.

వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క, ప్రణవ్ బాబు

-గుర్రం వెంకటేశ్వర్లు చిత్రపటానికి ఘన నివాళులు

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) :
హుజరాబాద్ పట్టణానికి చెందిన గుర్రం హరిబాబు తండ్రి వెంకటేశ్వర్ల ప్రథమ వర్ధంతికి హాజరై ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి సీతక్క ఆదివారం హుజురాబాద్ పట్టణంలో వెంకటేశ్వర్ల వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా మంత్రి సీతక్క నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుతో కలిసి ఘన నివాళులర్పించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థికసహాయం

మంగపేట, నవంబర్24 (నినాదం న్యూస్):
ములుగు జిల్లా, మంగపేట మండలం, కమలాపురం గ్రామానికి చెందిన భూక్య విగ్నేశ్వర్ అని చిన్నారికి ప్లేట్ లెట్స్ పడిపోయాయి. 17 వేలే ఉన్నాయి. వారి కుటుంబ సభ్యులు అబ్బాయిని మొదట హన్మకొండలోని అమృత హాస్పిటల్ తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్లు సీరియస్‌గా ఉందని చెప్పగా అక్కడినుంచి హైదరాబాద్‌లోని లిటిల్ స్టార్స్ అండ్ షీ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వీరు చాలా బీదవారు. ఇప్పటికే చాలా డబ్బులు ఖర్చు అయ్యాయి. వారి దగ్గర డబ్బులు లేక చాలా ఇబ్బందులు పడుతూ దాతల సహాయం కోరగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు వారి వాట్సాప్ గ్రూప్‌లో వీరి పరిస్థితి గురించి వివరించగా ఆ గ్రూప్‌లో ఉండే వారు కొంతమంది దాతలు భూక్య దీపికకు సుమారుగా 10 వేల రూపాయల వరకు పంపించగా అలాగే వరంగల్‌కి చెందిన యువనేతాజీ ఫౌండేషన్ కీలకసభ్యులు ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ సేవ్ ద చైల్డ్రన్ ఫౌండేషన్ వారి తరుపున 6200 రూపాయలను నేడు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి అందజేయడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ.. విషయం తెలుపగానే వీరికి సహాయం అందించి వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కారిక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ఉపాధ్యక్షుడు కస్పముకుందం, కోశాధికారి కొండపర్తి నగేష్, గౌరవసలహాదారులు బండపల్లి రవి, సయ్యద్ బాబా పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర

బచ్చన్నపేట, నవంబర్24 (నినాదం న్యూస్):
జనగామ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌరసంబందాల శాఖ అధికారి డీపీఆర్వో పల్లవి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయో త్సవాల సందర్భంగా జనగామ టీమ్, తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రజా పాలన కళా యాత్రలో భాగంగా బచ్చన్నపేట మండలం బండనాగారం, కొడువటూరు నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం అమలుపరుస్తున్న అభయహస్త ఆరు గ్యారాంటీల పథకాలు మహాలక్ష్మీ పథకంలో ఆర్టీసీ బస్సులల్లో మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్షల ఋణమాఫీ, సన్న వడ్లకు ఐదు వందల బోనస్సు, ఉచిత కరెంట్, ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించారు.

భారత ఖగోళ, శాస్త్ర, సాంకేతిక రంగాలలో భట్రాజులది ప్రత్యేక స్థానం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజులరామారం డివిజన్ నల్లగుట్ట లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన భట్రాజ్ సంఘం కార్తీక వనభోజన మహోత్సవానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని రోజుల్లోనే ఖగోళ శాస్త్రంతోపాటు వేదాలను రచించడంలో భట్రాజులది ప్రత్యేక స్థానం పొందారని పేర్కొన్నారు. అనంతరం టెక్ మహీంద్రా వైస్ ప్రెసిడెంట్ ఉడిముడి రాఘవ రాజు తల్లిదండ్రుల వి వి ఎల్ ఎన్ రాజు శారదల జ్ఞాపకార్థం, పోరంకి నాంచా రాజు వారి వనజా కుమారిల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్యాం ప్రసాద్ ప్రతి సంవత్సరం నిరుపేద భట్రాజ్ విద్యార్థులకు అందించే స్కాలర్షిప్స్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్య ఉపాధి కమిటీ చైర్మన్ కేసి పెద్ది నరసింహారాజు, అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ దామోదర్ రాజు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కూరపాటి నరసింహారాజు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం సావిత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి

- ఏఐసీసీ కార్యదర్శి, సిడబ్ల్యూసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి

మహేశ్వరం, నవంబర్ 24 (నినాదం న్యూస్)

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ఏఐసీసీ కార్యదర్శి, సిడబ్ల్యూసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన యాట గీతా నర్సింహ్మ ముదిరాజ్ ఆదివారం ఏఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యుసి సభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాదు లోని ఆయన నివాసంలో కలిసి వంశీ ఆశ్లేష రెడ్డి దంపతులను పూలమా లలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మార్కెట్ చైర్మన్‌గా తన నియమకానికి సహకరించినందుకు వంశీచంద్ రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కష్టపడి పని చేసి వారికి పార్టీ గుర్తింపు ఉంటుందన్నారు. సమాజ సేవలో యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వంశి చంద్ రెడ్డి చైర్మన్ గీత నరసింహకు సూచించారు. అదేవిధంగా టీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి, బడంగ్ పేట మేయర్ పారిజాత నరసింహారెడ్డి లను గీత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, పెద్దలు అభిమానులు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులున్నారు.

వడ్డెరల సమస్యలను పరిష్కరించండి

- విచారణ అధికారులకు వీఆర్పీఎస్ వినతి

మహేశ్వరం, నవంబర్ 24 (నినాదం న్యూస్)

ప్రస్తుత సమాజంలో నేటికీ అనేక వివక్షలకు గురవుతున్నాం, వడ్డెర కులస్థుల సమస్యలను పరిగణనలోకి తీసుకోనీ సమస్యలను పరిష్కరించాలని వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి(వీఆర్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గుంజి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి శివకృష్ణ కోరారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన బీసీ బహిరంగ విచారణ కార్యక్రమానికి హాజరై విఆర్పిఎస్ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎంబీసీ రిజర్వేషన్ తొలగించారని అన్నారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని 50 ఏళ్లుగా ప్రభుత్వాలను వేడుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం నేటి సమాజంలో ఇంకా పలు రకాల వివక్షలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి ఉపాధ్యక్షుడు బత్తుల ఉపేంద్ర, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు గోగుల స్వామి, గ్రేటర్ యూత్ కన్వీనర్ గండికోట భరత్ కుమార్ తదితరులు ఉన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం

- చేవెళ్ల డివిజన్ కార్యదర్శిగా అల్లి దేవేందర్ ఎన్నిక

చేవెళ్ల నవంబర్ 24 (నినాదం న్యూస్):

డిసెంబర్ 11 12న జరగబోయే సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్ అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ డివిజన్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం స్థానిక చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మహాసభ నుంచి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చేవెళ్ల డివిజన్లో పార్టీ అభివృద్ధి గురించి పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాల గురించి వాటి పరిష్కారం గురించి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించారు. గత మహాసభ నుంచి పార్టీ చేవెళ్ల డివిజన్లో పార్టీ ప్రజా సంఘాలు ఏ రకంగా పనిచేస్తున్నాయి పేద ప్రజల సమస్యలపై నిరంతరం జరుగుతున్న పోరాటాలపై అడిగి తెలుసుకున్నారు. ఇల్లు ,ఇళ్ల స్థలాల పోరాటాల పైన కార్మికుల సమస్యల పైన ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. రాబోయే రోజులలో పేద ప్రజల సమస్యలపై నిర్విరామంగా అనేక ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం చేవెళ్ల డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ కార్యదర్శిగా అల్లి దేవేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 8 మంది సభ్యులను డివిజన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ ,ప్రజాసంఘాల డివిజన్ నాయకులు నాయకులు ప్రవీణ్ కుమార్, ప్రభుదాస్,బేగరి అరుణ్ కుమార్, ఎర్రవల్లి శ్రీనివాస్, స్వామి గౌడ్, బేగరి తేజ ,పవన్ కుమార్ ,జంగయ్య,జుబేర్ ,మహేష్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ, ట్రాక్టర్ అపహరణ

చేవెళ్ల నవంబర్ 24(నినాదం న్యూస్):

గ్రామపంచాయతీలో నుంచి ట్రాక్టర్‌ను అపవరించిన ఘటన మొకిల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం మోకిల గ్రామ పంచాయతీ ఆవరణలో ఉంచిన ట్రాక్టర్ను దుండగులు ఎత్తుకెళ్లారని సెక్రటరీ ఎల్లయ్య తెలిపారు. కార్యదర్శి వివరాల ప్రకారం.. ఎప్పటి లాగానే కార్యాలయ ఆవరణలో ట్రాక్టర్ ఉండేది. కాగా శుక్రవారం ఉదయం గ్రామపంచాయతీ కి వెళ్లి చూడగా అక్కడ ఉన్న ట్రాక్టర్ లేకపోవడంతో సిబ్బందిని, పారిశుద్ధ్య కార్మికులను అడుగ్గా తమకు తెలియదని చెప్పారు. ఈమేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ వీరబాబు గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు

నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలి
- నగర పాలక సంస్థ ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, నవంబర్ 24 (నినాదం న్యూస్) :
ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్‌లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హెూర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, రావూరి కరుణ, వివి పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాల కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం పలు కుల సంఘాలు ఏర్పాటు చేసిన కార్తీక మాసం వన మహోత్సవ కార్యక్రమలకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అందులో భాగంగా శెట్టి బలిజ సంక్షేమ సంఘం, శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర బట్ రాజుల సంఘం, కాపు సేవ సమితి, కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం, భాగ్యనగర్ కొప్పుల వెలమ సంఘం వారు వేరు వేరుగా ఏర్పాటు చేసిన కార్తీక వనబోజన మహోత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసవాన భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆయా సంఘాలలో సభ్యుల మధ్య సమన్వయముకు, ఐకమత్యంకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. వనభోజన వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ సంఘాల తోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంక్షేమ సంఘాల, కుల సంఘాల నాయకులు, పెద్దలు, కుల సంఘాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఐక్యత పౌండేషన్ సేవలు అభినందనీయం

మహేశ్వరం, నవంబర్ 24 (నినాదం న్యూస్)
కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు నిస్వార్థంగా సేవలను అందిస్తున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయమని ఆమనగల్ సబ్ ఇన్ స్పెక్టర్ వెంకటేష్ యాదవ్ అన్నారు. ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణ కేంద్రంలో గత 6 రోజులుగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆమనగల్ ఎస్సై వెంకటేశ్ యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆమనగల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య సేవలను వినియోగించు కోవాలన్నారు. ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కంటి వైద్య శిబిరం ఆమనగల్ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు ఇంకా 5, రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో 4 రోజు సాయంత్రానికి దాదాపు 600 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా 320 మందికి పైగా కంటి అద్దాల పంపిణీ చేశామని, 20 మందికి పైగా పేషంట్లు కంటి శు క్లాల సర్జరీకి గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, గొడుగు మల్లయ్య, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, రఘు, మల్లేష్, యాదయ్య, శేఖర్, శ్రీపతి, కాకి శివ, శ్రీను, మహేష్, కళ్యాణ్, బాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే మనమడి జన్మదిన వేడుకలు

- మహిళా కార్మికులకు చీరలు పంపిణీ

అల్వాల్, నవంబర్ 24 (నినాదం న్యూస్)

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మనమడి జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మనవడు మైనంపల్లి క్రియాన్షు జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కేక్ చేసి ఎంఎస్ఎస్ ఓ ద్వారా జిహెచ్ఎంసి ఆటో రిక్షా మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, రాజ్ జితేంద్రనాథ్, నాయకులు బి బ్లాక్ వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, బెకే శ్రీనివాస్, గుండ నిరంజన్, లక్ష్మీ కాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, సంపత్ గౌడ్,వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్, పిట్టల నాగరాజు,సురేష్ సింగ్,బాబు,సత్యనారాయన, నరేందర్ గౌడ్,పీవీ సత్యనారాయణ, ఫరీద్,సయ్యద్ మబ్బు,కన్నా, అజమ్ ,నిర్మల,లాస్య,లక్ష్మి,మహాలక్ష్మి, చెన్నారెడ్డి, సురేష్ సింగ్ కన్నెమల్ల నాగరాజు సిరిగిరి రాజు మోసిన్,వినయ్ గౌడ్, గ్యార ప్రవీణ్,కిషోర్, హరి గౌడ్,బాలరాజు యాదవ్,అగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పక్కన వ్యర్థాల తొలగించేదెప్పుడు ?

మహేశ్వరం, నవంబర్ 24 (నినాదం న్యూస్)

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గ భవాని నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7 పరిధిలోని యాదగిరి నగర్ హౌస్ నెంబర్ 9-6-131 వద్ద రోడ్డుపక్కన పారవేసిన పనికిరాని సామాన్లను తొలగించేందుకు జీహెచ్ఎంసీ కార్మికుల రావాలా లేకపోతే మండలంలో దరఖాస్తు పెట్టుకోవాలా కొత్త కొత్త బిల్డింగు కట్టుకుంటారు పక్క ఇంటి ముందు పనికిరాని చెత్త చెదారం వస్తువులను పడేశారు. స్థానిక కాలనీవాసులు ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. చెత్తకుప్పలతో పాటు రోడ్లపక్కన పారవేసిన, విరిగిన కుర్చీలు, టేబుల్స్, పరుపులు, తదితర వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు. స్థానికులు మాట్లాడుతూ ఇంట్లో పనికిరాని వస్తువులను ఇష్టారాజ్యంగా రోడ్లపై పారవేయడం సరికాదని, స్వచ్ఛ ఆటోలో వాటిని ఇవ్వాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు

- ఎమ్మెల్యే కాలేయాదయ్యకు దేవుని ఎర్రవల్లి గ్రామస్తులు వినతి

చేవెళ్ళ నవంబర్ 24(నినాదం న్యూస్):
మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కల్పవద్దని ఆదివారం చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఉపాధి హామీ పని కోల్పోయే అవకాశం ఉందని వ్యవసాయ రంగానికి ఉపయోగ పడే నీటి కుంటలు.. పంట పొలాలోల కందకాల తవ్వకాలకు అవకాశం లేకుండాపోతుం దన్నారు. దీంతో పంటల సాగుకు తీవ్ర నష్టం కలుగుతుందని వాపోయారు. అభివృద్ధి పనులు మంజూరుకు అవసరమైన అనుమతులు పొందడానికి ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అందుకే మా గ్రామాన్ని స్వతంత్ర్య గ్రామ పంచాయతీగానే ఉంచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, బక్కయ్య, జంగయ్య గౌడ్, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సమస్యలపై పోరాడాలని ఎంపీకి వినతి

ఖమ్మం, నవంబర్ 24, (నినాదం న్యూస్):
వర్క్ సవరణ చట్టంతో పాటు, మైనార్టీలు పోరాడుతున్న సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని ముస్లిం నాయకులు ఖమ్మం పార్లమెంటరీ సభ్యులు రామ సహాయం రఘు రామ రెడ్డికి అడ్వకేట్ సాదిక్ షేక్ ఆధ్వర్యంలో వింత పత్రం అందించారు. నేటి నుంచి (నవంబర్ 25, 2024) శీతాకాల పార్లమెంట్ సమావేశాలు మొదలవనున్న విషయం మనందరికీ తెలిసిందే, ముఖ్యంగా వక్ఫ్ చట్ట సవరణ బిల్ మరియు జేపిసి వక్ఫ్ కమిటీ నివేదికపై వాడి వేడి చర్చ జరగనుంది ఇటువంటి సందర్భంలో ఖమ్మం ఎంపీకి కూడా ఖచ్చితంగా వక్ఫ్ సవరణ బిల్‌కు వ్యతిరేకంగా ప్రశ్నించాలని, ఓటు వేయాలని కోరారు. ఇండియా కూటమి నేతృత్వంలో రాహుల్ గాంధీ వక్ఫ్ చట్ట సవరణ బిల్‌కి వ్యతిరేకంగా పోరాడుతున్న అంశాన్ని కొనియాడుతూ సాదిక్ షేక్ గుర్తు చేశారు. ఖమ్మం లోకల్ సమస్యల్లో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఉచితంగా అందిస్తున్న జనాజా వెహికిల్" పరిమితిని కెఎంసి కార్పోరేషన్‌కు 500 మీటర్ల నుండి 1 కిలో మీటర్ దూరంలో ఉన్న ముస్లిం మైనారిటీలు అధికంగా నివసించే ప్రాంతాలు అయినటువంటి వరంగల్ క్రాస్ రోడ్డు, కరుణగిరి కాలని, ఇందిరమ్మ గృహాలు, గుర్రాల పాడు కాలని ఇందిరమ్మ గృహాలు, అగ్రహారం గాంధీనగర్ కాలని తదితర ఏరియాలకు కూడా ఉచిత జనాజా వెహికిల్ సేవలను పొడిగించాలని వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ముస్లిం మైనారిటీ నాయకులు ఇమామ్, ఫరీద్, ఉబెద్ ఉర్ రెహమాన్, సుల్తాన్, షాహిద్, అబ్దుల్లా, ముజస్సిం తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

చైన్స్నాచింగ్ కేసు నమోదు

మహేశ్వరం, నవంబర్ 24 (నినాదం న్యూస్)
కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్స్నాచింగ్ కేసు ఆదివారం నమోదైంది. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వానరాసి జంగమ్మ ఆమెకు ఉన్న 10మేకలు మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం కొడుకు జగదీశ్వర్ ఏదో పని నిమిత్తం బేగంపేట గ్రామానికి వెళ్లడంతో, ఆమె తన భర్త వీరాస్వామితో కలిసి మేకలను తీసుకుని మేకలను మేపేందుకు తమ ఊరి పొలిమేరల పొలాలకు వెళ్ళారు. మధ్యాహ్నం సమయంలో ఆమె భర్త మేకలకు నీరు తాపడానికి పొలాల పక్కనే ఉన్న మామిడి తోటకి మేకలను తొలుకొని వెళ్ళాడు. అప్పుడు ఆమె ఒంటరిగా ఆ పొలంలోనే ఉన్నది. ఇంతలో ఒక వ్యక్తి తన బైక్ను పార్క్ చేసి, ఏదో చిరునామా అడుగుతూ ఆమె వద్దకు వచ్చాడు. ఆమె మెడలోని నకిలీ బంగారు పుస్తెల తాడును లాక్కొని అక్కడి నుండి పారిపోయాడు. ఆమె వద్ద ఉన్న సుమారు 22 గ్రాముల రూ.2,000 విలువ చేసే నకిలీ బంగారు పుస్తెలతాడును ఎత్తుకెళ్లిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

- కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ దుందిగల్ గ్రామంను ఆనుకొని ఉన్న 60 గజాల వీర హనుమాన్ కాలనీ వాసులు గత కొని సంవత్సరాలుగా రోడ్డు వసతి లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమును నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం హన్మంత రెడ్డి పై అధికారులుతో మాట్లాడి వీలైనంత తొందరగా రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. రోడ్డు నిర్మాణానికి కావలసిన నివేదికలను తయారు చేయాలని సంబంధిత అధికారులను కాలనీ ఆదేశించారు. దాశబ్ద కాలంగా అపరిస్కృతంగా ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం లభిస్తుండడంతో వెంచర్ యజమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు బెంబిడి మల్ల రెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేష్ బాబు, కాలనీ వాసులు కట్టా మహాలక్ష్మి, సాయిరాం, టి. రమేష్, బట్టు విక్రమ్, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనపై సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారు

- బీఆర్ఎస్ ప్రభుత్వ పాపాలు తెలంగాణ ప్రజలకు శాపంగా మారాయి
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్) : బీఆర్ఎస్ పార్టీ ధృతరాష్ట్ర, అవినీతి, అక్రమ పాలన అంతమొందించి, కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయన్న సంతోషాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని 51వ డివిజన్ లోని మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ధన్నా సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా సంబరాలకు ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినంద నీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా, కులగణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని, ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ పాపాలు తెలంగాణ ప్రజలకు శాపాలుగా మారాయని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నగరవ్యాప్తంగా కలియతిరిగి ప్రజలను కలుస్తూ,వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీసి రాబోయే 15 రోజులపాటు సంబరాలను నిర్వహిస్తామన్నారు. తాము వెళ్లిన చోటల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలు పాల్గొంటున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు బేషాగ్గా అందుతున్నాయని, ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్,రాజా గౌడ్, పోరండ్ల రమేష్,తమ్మిడి ఏజ్రా, మాసూమ్ ఖాన్,బషీర్, సత్యనారాయణ రెడ్డి, కిరణ్ రెడ్డి ,ఖలీల్,భారీ, కీర్తి కుమార్,రజిత రెడ్డి, ముల్కలా కవిత, ఊరడి లత,జ్యోతి రెడ్డి,షబానా తదితరులు పాల్గొన్నారు.

నేడు హుజురాబాద్, కమలాపూర్
ఏఎంసీల ప్రమాణ స్వీకారోత్సవం

- మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన ప్రణవ్

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) : హనుమకొండ జిల్లా కమలాపూర్, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నేడు జరగనుండగా వాటి ఏర్పాట్లను పాలకవర్గం తో కలిసి పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్. నూతన పాలక కార్యవర్గానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి వోడితల ప్రణవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లతో ప్రణవ్ సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలు అందించారు. సోమవారం జరగబోయే ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర ముఖ్య నేతలు హాజరవుతున్న తరుణంలో ఏర్పాట్లను పరిశీలించి ఘనంగా స్వాగతం పలుకుతూ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రణవ్‌ను సన్మానించిన ఏఎంసీ డైరెక్టర్

- ప్రణవ్ ఆశీర్వాదంతోనే మార్కెట్ డైరెక్టర్ పదవి
- ఏఎంసీ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాసరెడ్డి

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా నియామకమైన ఇల్లంతకుంట మండలం లక్ష్మాజి పల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిని గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు రైతు సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి మూడెత్తుల మల్లేష్ ఎడ్ల కిషన్ రెడ్డి ఉప్పుల అమరేందర్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి లాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి

- పెద్దపల్లి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్దపల్లి పట్టణానికి విచ్చేసిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువతభారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, మొదటి దఫా ఓటరు నమోదు ప్రక్రియ ముగిసిందని ఓటరు నమోదు చేసుకో లేకపోయినా పట్టభద్రుల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని నిన్నటి నుండి డిసెంబర్ 09 వరకు అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క పట్టభద్రుడు విధిగా తమ ఓటును నమోదు చేసుకొని పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి తనకు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్న లా ముందుండి నిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు. హైకోర్టు రద్దు చేసిన 4,000 మంది కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

బిజిగిరి షరీఫ్ దర్గాకు చాదర్ల వితరణ

- దర్గాలో మొక్కులు చెల్లించుకున్న ఎన్ఆర్ఐ

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన కొక్కుల సతీష్ యూఎస్ఏ బిజిగిర్ షరీఫ్ దర్గాను దర్శించుకొని దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాఅలై, హజ్రత్ సయ్యద్ మూర్తుజా షావలి రహమతుల్లాఅలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాఅలై సమాధులకు చాదర్లు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు ?మదర్సా దారుల్ఉలుమ్ తాలిముల్ ఇస్లాం విద్యార్థులచే ఖురాన్ ఖ్వాని, ఫాతెహాఖ్వాని కార్యక్రమం నిర్వహించినారు. మత గురువులు మౌలానా యాసీన్ గారు,మౌలానా నౌమాన్ హష్మీ ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. ప్రార్థన అనంతరం 786 మందికి అన్నదానం చేసినారు.ఈ సందర్భంగా కొక్కుల సతీష్ దంపతులకు దర్గా కమిటీ శాలువాతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, కార్యనిర్వహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ ,కార్యదర్శి జమాల్ అష్రఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్,సభ్యులు సర్వర్ ,గౌసోద్దీన్, అబ్బాస్, అల్తాఫ్ఇమ్రాన్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య పరీక్షలు

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్) : లయన్స్ క్లబ్ ఆఫ్ బొమ్మకల్ వారి ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిభిరం నిర్వహించినారు. ఈ శిభిరం రేఖా సాగర్ సంతాన సాఫల్య కేంద్రం వారి సౌజన్యం తో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి డా రేఖా రాణి, ఐవిఫ్ స్పెషలిస్ట్ హాజరు అయిన సంతానం లేని దంపతులకు ఉచితంగా సంతాన సాఫల్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు సప్లై చేస్తూ సంతానం కొరకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ శిబిరాన్ని22 మంది దంపతులు వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ క్లబ్ అధ్యక్షులు,కాంరెడ్డి నరసింహారెడ్డి. కార్యదర్శి, బట్టు రాజేందర్, జోన్ చైర్ పర్సన్ చింతల కిషన్ పటేల్, మంద వెంకటరమణారెడ్డి, మాసినేని చక్రధర్, ఆసిరి సుమన్, సామ వేణు, లయన్ మెంబెర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా ఫెర్టిలైజర్స్ డీలర్స్ కార్యవర్గం ఎన్నిక

- జిల్లా ఉపాధ్యక్షుడిగా గజవెల్లి మధు
- జాయింట్ సెక్రటరీగా దోమకుంట్ల రవి ఎన్నిక

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) : కరీంనగర్ జిల్లా ఫెర్టిలైజర్ డీలర్స్ కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం పట్టణంలోని అవోప భవన్లో నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షుడు పెద్ది లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అవపంలో జరిగిన కరీంనగర్ జిల్లా ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో జిల్లా కమిటీని వారు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు నీలగిరి హనుమంతరావు హాజరయ్యారు. అనంతరం జరిగిన నియామకాలలో జమ్మికుంట పట్టణానికి చెందిన రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ యజమాని గజవెల్లి మధును జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సాగర్ ఫెర్టిలైజర్స్ యజమాని దోమకుంట్ల రవి ని నియమించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, మాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని రాబోయే రోజుల్లో ఫెర్టిలైజర్ డీలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ వారికి అండగా నిలబడతామని తెలిపారు.

పారమితలో ఆకట్టుకున్న
నేషనల్ రేసింగ్‌డే వేడుకలు

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్) : స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 76 వ నేషనల్ రేసింగ్ డే వేడుకలను పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాలాజీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో నేషనల్ క్యాడెట్లు చేసిన పిరమిడ్లు, కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేషనల్ రేసింగ్ డే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని కేర్ నియో హెల్పింగ్ హండ్స్ ఫౌండేషన్ అనాథ పిల్లల ఆశ్రమానికి వారం రోజులకు సరిపడే నిత్య అవసర సరుకుల, పుస్తకాలు అందజేసి ఎన్.సి. సి. కాడెట్లు వారి ఔదార్యాన్ని చాటిచెప్పారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,దేశ సేవలో నేషనల్ క్యాడెట్లు చేస్తున్న కృషి హర్షణీయం. అదే విధంగా పాఠశాల స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులు ఎన్.సి. సి పట్ల అవగాహన పెంచుకుని ఎన్.సి.సి లో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఎన్.సి.సి. క్యాడెట్లకు పాఠశాలల చైర్మన్ డా: ఇ. ప్రసాదరావు నేషనల్ క్యాడెడ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో, పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, ప్రాచీ, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు,వియుఎం.ప్రసాద్,హనుమంతరావుటి.యస్వి. రమణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్, ఎన్ సి సి కేర్ టేకింగ్ ఆఫీసర్ బి.ప్రశాంత్, ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళిత బంధు పథకాన్ని ఆపింది
ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- కాంగ్రెస్ దళిత నాయకుడు మైస మహేందర్

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) : హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన రాజకీయ పబ్బం గడిపేందుకు అమాయకులైన దళితుల తో రాజకీయ చదరంగం ఆడుతున్నాడని కాంగ్రెస్ నేత మైస మహేందర్ అన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ గా ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో దళిత బంధు ను లబ్ధిదారులకు రాకుండా చేసింది అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాదా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా దళిత బంధు పథకం ఇవ్వనని చెప్పడం లేదని దళితులను అనవసరంగా రెచ్చగొట్టి వారి ఆత్మస్థైర్యం మీద దెబ్బ తీస్తున్నారని ఆయన అన్నారు. వారం రోజులుగా మీకు పని లేక ఎప్పుడో జూన్ లో వచ్చిన గవర్నమెంట్ ఆర్డర్ ను విడుదల చేసి మీ అనుచరులతో దళితులను అయోమయ స్థితిలోకి నెట్టాలని చూస్తున్నది నిజం కాదా అని మహేందర్ ప్రశ్నించారు. మీరు సోషల్ మీడియాలో చూపిస్తున్న ఆర్డర్ కాపీ లో ఎక్కడ దళిత బంధు పథకం ఇవ్వద్దని ఆపాలని లేదని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న మీకు ఇంగ్లీషు రాకపోతే అదే సర్కులర్ తెలుగులో పంపిస్తాను చదువుకో దళిత బంధు అప్లికేషన్ తీసుకుందామని మీ ఇంటికి పిలిపించుకొని ధర్నా చేసి దళితులను గాయాల పాలు చేసి కేసుల పాలు చేసింది మీరు కాదా అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల కు చేకూరాలంటే దానికో మార్గం ఉంటది జిల్లా కలెక్టర్ కి అయినా ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఏ రోజైనా వినతిపత్రం ఏరోజైనా వినతి పత్రం అందజేశారా కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారికి వినతి పత్రం ఇచ్చి దళిత బంద్ రెండో విడత రాణి వారికి దళిత బందు ఇప్పిచ్చే ప్రక్రియ చేయడం చేతకాదా ఏది ఏమైనా దళితులు అమాయకులు వారిని ధర్నాకు కొట్లాటలకు పంపించి రాక్షస ఆనందం పొందాలనుకుంటున్నావు దళితులారా ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ మాటలను మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతి నిధుల మాటలను నమ్మి కేసుల పాలు కాకండి ఎప్పటికైనా దళిత బంధు రెండో విడత నిధులను విడుదలచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ యెడల కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు అందరం కలిసి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు గారిని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారిని కలిసి వినతి పత్రాలు ఇచ్చుకుంటూ దళిత బంద్ రావడానికి మా వంతు సహకారం అందిస్తామని అప్పటివరకు ఓపిక పట్టి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల మాటలు నమ్మకండి అని దళితుల బాధలు తెలిసిన వాడిలా మీలో ఒకడిగా కాంగ్రెస్ పార్టీ తరపున దళిత

చెల్పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరం

- ప్రణవ్ సహకారంతో బిగ్ టీవీ, రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సేవలు
- వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని ప్రణవ్ సూచన

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) : ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ సహకారం తో బిగ్ టీవీ,రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభిస్తుందని,సమాజంలో మంచిని మానవీయకోణంలో చూడడం ముఖ్యమని లాభార్జన లేకుండా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని,ఇలాంటి వైద్య శిబిరాలు హుజురాబాద్ లో మరిన్ని నిర్వహించాలని నిర్వాహకులను కోరారు.ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి,నేరేళ్ల మహేందర్ గౌడ్,దేశిని కోర్,పొనగంటి మల్లయ్య,తిప్పారపు సంపత్,పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట సంపత్,లంకదాసరి లావణ్య,పుష్పలత,రాధ,అరవింద్,తరుణ్,వెంకటేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

పదవ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

- వార్డును అభివృద్ధి చేయడమే మా లక్ష్యం
- మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు
- కౌన్సిలర్ పొనగంటి విజయ మల్లయ్య

జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం న్యూస్) : జమ్మికుంట బీకు ఆదివారం కౌన్సిలర్ పోనగంటి విజయ మల్లయ్య భూమి పూజ నిర్వహించారు. పదవ వార్డు లో తొమ్మిది లక్షల వ్యయంతో రాజబోస్ ఇంటి నుండి వడ్డే కనుకయ్య ఇంటి వరకు జయ భారతి స్కూల్ నుండి పొనగంటి విజయలక్ష్మి ఇంటి వరకు చేపట్టే సిసి రోడ్డు నిర్మాణం కోసం వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి తో కలిసి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పదో వార్డులో సిసి రోడ్ల నిర్మాణం పనులు ఇప్పటికే దాదాపు పూర్తి చేసినట్లు మిగిలిన రోడ్లకు 9 లక్షల రూపాయల వ్యయంతో భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు వార్డు అభివృద్ధికి సహకరించిన వార్డు ప్రజలకు మున్సిపల్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు వార్డుల్లో చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపడుతున్నామని ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువులో వచ్చే మార్పులే కొలమానంగా తీసుకోవద్దు

- పెద్దలు, సమాజం పట్ల సేవా దృక్పథం కలిగి ఉండాలి
- ఇండిపెండెంట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు

కరీంనగర్, నవంబర్ 24(నినాదం న్యూస్) : మానకొండూరు మండల కేంద్రంలోని ఎడ్యుకేషన్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి పెరిగి మంచిగా రాణించాలంటే టీచర్ల పాత్ర ఎంత ఉందో తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ఉంటుందని చెప్పారు.ముఖ్యంగా పిల్లలు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు ఎప్పుడు గమనిస్తూ ఉండాలని చెప్పారు పిల్లలు చదువులో ఉన్న శ్రద్ధ ఏ సబ్జెక్టుల వారిగా ఎంతవరకు ఉందనేది ఇంటికి వచ్చాక ఒకసారి చెక్ చేయాలని కోరారు.చదువుతో పాటుగానే పిల్లల్లో ఉండే సృజనాత్మ కతమైన అంశాలు ఏవైనా ఉంటే వాటిని గుర్తించి ప్రోత్సహించాలని చెప్పారు. చదువుతోపాటుగా ఆటల్లో రాణించేలా వారిని ప్రోత్సహించలని కోరారు.చదువులో వచ్చే మార్పులే వారి కోలమానంగా తీసుకోవద్దని సూచించారు. పెద్దలపట్ల సమాజం పట్ల సేవా దృక్పథం కలిగి ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు సెల్ ఫోన్లు వాడడం వల్ల వచ్చే అనర్థాలను ముందుగా గుర్తించి సెల్ ఫోన్ లకు దగ్గర అవ్వకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రస్మా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్ మానకొండూరు మండల ట్రస్మ అధ్యక్షుడు రవీందర్ తస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం నాంపల్లిలో సమావేశమైన సిరిసిల్ల జిల్లా ట్రస్మా అధ్యక్షుని ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది.సిరిసిల్ల జిల్లా వివిధ మండలాలకు చెందిన సుమారు 100 మంది కరస్పాండెంట్లు పాల్గొని ముక్తకంఠంతో తమ మద్దతును యాదగిరి శేఖర్ రావుకు ప్రకటిస్తున్నామని తెలిపారు.తమకు కష్ట కాలంలో ఎన్నో సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన యప్ టీవీ సీఈవో

- ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు
- పాడి ఉదయ్ నందన్ రెడ్డి

జమ్మికుంట, నవంబర్24 (నినాదం న్యూస్) : తెలంగాణ ఉద్యమ కళాకారుని కూతురి వైద్య విద్య కోసం ఆర్థిక సహకారం అందించి తన ఉదారత ను చాటుకున్న యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి. హుజురాబాద్ నియోజకవర్గం చెల్పూర్ గ్రామానికి చెందిన ధూమ్ ధాం కళాకారుడు తెలంగాణ ఉద్యమంలో తన గళం ఎత్తి తన పాటలతో ప్రజలను చైతన్యపరచిన కళాకారుడు శనిగరపు బాబ్జీ– అరుణ దంపతుల కుమార్తె వెన్నెల వైద్య విద్య చదువుతున్న క్రమంలో బాబ్జీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల వెన్నెల తల్లిదండ్రులు బాబ్జీ– అరుణ దంపతులు పాడి ఉదయ్ నందన్ రెడ్డి కి నాకూతురు వైద్య విద్యాభ్యసిస్తుంది నా కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నా కూతురికి విద్య కోసం మీ ఆర్థిక సహాయం కావాలని వారిని సంప్రదించగా వెంటనే పాడి ఉదయ్ నందన్ రెడ్డి స్పందించి వెన్నెల డాక్టర్

ఫస్ట్ ఎయిడ్ బాక్స్ పోపుల డబ్బా..

- వింటర్ ట్రీట్‌మెంట్ కిచెన్ రూంలోనే
- చిట్కాలతో చిన్నచిన్న వ్యాధులు నయం
- వంటింటి చికిత్స మేలంటున్న వైద్యులు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): పూర్వం నుంచే వంటింటి వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. మన అమ్మమ్మలు, నాన్నమ్మలు చేసే వైద్యం చిన్న చిన్న వ్యాధులను నయం చేస్తుంది. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరంలాంటివి పోపుల డబ్బాతోనే మాయం అవుతుండేవి. కానీ తరాలు మారి పాశ్చత్య నాగరికితకు అలవాటు పడి వంటింటి చిట్కాలను మరిచిపోయి కార్పోరేట్ వైద్యానికి అలవాటు పడుతున్నాం. చలికాలం రాగానే ఉష్ణోగ్రతలు పడిపోయి చలితీవ్రత పెరిగి చిన్న పెద్దలకు జలుబు, దగ్గు, జ్వరంలాంటివి తరచూ వస్తూనే ఉంటాయి. శరీరం బద్దకించడం, జీర్ణ వ్యవస్థ మందగించడం, నీరసంగా అనిపించడం ఇలా పలు రకాలైన అస్వస్థతలకు లోనవుతుంటారు. ఈ క్రమంలోనే వ్యాధులకు వంటింట్లో పోపులడబ్బానే ఫస్ట్‌ఏడ్ బాక్స్ గా ఎంతగానో ఉపయోగపడనుంది. అందులో ఉండే దినుసులతో ట్రీట్‌మెంట్ చేసుకోవచ్చని పూర్వీకులు చెబుతున్న మాటలనే ఈనాడు డాక్టర్లు సైతం చెబుతున్నారు. ప్రతి చిన్న అనారోగ్యానికి డాక్టర్లను ఆశ్రయించకుండా చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే ఉపశమనం పొందవచ్చని పేర్కొంటున్నారు. పసుపు, బెల్లం, శోంఠి, యాలకులు, పాలు, తేనే, దాల్చిన చెక్క, ఎండుమిర్చి దినుసులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, వాటిని సరైన రీతిలో వినియోగిస్తే వ్యాధులు దరి చేరవని చెబుతున్నారు.

ఔషధ గుణాలున్న పసుపుతో...

ఎన్నో ఔషధ గుణాలున్న పసుపు రోగ నిరోధక శక్తి పెంపునకు తోడ్పాటునందిస్తుంది. జలుబు, దగ్గు లక్షణాలు కనిపించగానే ఉదయం, రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలల్లో చిటెకెడు పసుపు కలుపుకుని తాగితే ఫలితం కన్పిస్తుంది. తేనెలో కలిపి తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. ఎవరికైనా గాయం తగిలి రక్తం కారుతున్నదంటే ముందుగా గుర్తుకు వచ్చేది పసుపు. దెబ్బ తగిలిన చోట పసుపు రాస్తే రక్తం కారడం ఆగిపోతుంది. చిన్న చిన్న గాయాలు అయితే ఎలాంటి మందులు వాడకపోయినా పసుపుతో మాయమైపోతాయి.

నీరసం దూరం చేసే దాల్చిన చెక్క...

దాల్చిన చెక్కకు మంచి వాసనే కాదు ఔషధ గుణాలు ఎక్కువే. మధుమేహం ఉన్న వారికి ఇది చలికాలంలో ఎంతో మేలు చేస్తుంది. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. నీరసాన్ని దూరం చేస్తుంది. నోటి దుర్వాసన పోగోడుతుంది. శరీరం చురుగ్గా కదులుతుంది. దీనిని మన తినే ఆహారంలో వాడుకోవచ్చు. మోతాదు ప్రకారం వాడితేనే ఫలితాలు ఉంటాయి.

మేలు చేసే వెల్లుల్లి...

నిత్య జీవితంలో అరోగ్యానికి వెల్లుల్లి ఎంతో మేలు చేస్తుంది. శరీరంలో రక్తనాళాలు మూసుకుపోకుండా ఎల్లిపాయలను తగిన మోతాదులో ఆహారంలో తీసుకుంటే రక్తప్రసరణ మెరుగవుతుంది. చలి నుంచి కాస్త వేడినిస్తుంది. వంటకాల్లో దీనిని మోతాదు ప్రకారం వాడితే ఆరోగ్యానికి మంచింది.

ఎండుమిర్చితో ఎంతో మేలు..
ఎండుమిర్చి ముక్కుల్లో పేరుకునే శ్లేష్యం, ఊపిరితిత్తుల్లో నిండే నంజూను కరిగించి త్వరగా బయటకు పంపడంలో తోడ్పడుతుంది. చలికాలంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

ఉత్తేజానికి యాలకులు..
చలికాలంలో దగ్గు, జలుబు నివారణకు యాలకులు దోహదపడతాయి. బద్ధకం నుంచి ఉత్తేజం నింపేందుకు గ్లాసు నీటిలో రెండు, మూడు యాలకులు వేసి మరిగించి చల్లారాక కొంచెం తేనె జోడించి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

అజీర్తికి బెల్లం, అల్లం, శోంఠి..
అజీర్తి చేస్తే చిన్న బెల్లం ముక్కను నోట్లో వేసుకొని చప్పరించాలి. జలుబు నుంచి ఉపశమనం కోసం అల్లం పొడి, గొంతు గరగరకు శోంఠి పొడి, బెల్లం కలిపి తినాలి. చక్కెర, అల్లం లేదా బెల్లం కలిపి దంచి రోజు కొద్ది కొద్దిగా తీసుకుంటే పైత్యంతో పాటు వాంతులు, తిమ్మిర్లు కూడా తగ్గుతాయి..

వంటింటి చిట్కాలు మంచివే..

- డాక్టర్ ఎల్ వర్షి సైకియాట్రిస్ట్ సుమ హాస్పిటల్ కరీంనగర్

చలికాలంలో చిన్న చిన్న వ్యాధులు వంటింటి చిట్కాలతోనే నయం అవుతాయి. జ్వరం, జలుబు, దగ్గులాంటి వాటికి ఇంట్లోనే వైద్యం చేసుకోవచ్చు. కిచెన్? రూంలో ఉన్న పోపుల డబ్బాలో ఉండే దినుసులతో చాలా ఉపశమనం పొందవచ్చు. వంటింటి చిట్కాలు ఉపయోగిస్తే ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం తక్కువే

ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..
అయితే అది సైలెంట్ కిల్లర్

హై బీపీ కావచ్చు..!

హైబీపీ అనేది ప్రస్తుతం సైలెంట్ కిల్లర్‌లా మారింది. ఇది ఉన్నట్లు కూడా చాలా మందికి తెలియడం లేదు. దీంతో లక్షణాలు తెలియడం లేదు. ఫలితంగా హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్నారు. ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది హైబీపీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం మన దేశంలో ప్రతి నలుగురిలో ఒకరికి హైబీపీ ఉందంటే సమస్య ఎంత తీవ్రంగా మారిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇక హైబీపీ ఉన్నవారిలో 12 శాతం మంది మాత్రమే బీపీని కంట్రోల్‌లో ఉంచుకుంటున్నారట. మిగిలిన వారికి అసలు బీపీ కంట్రోల్‌లో ఉండడం లేదని చెబుతున్నారు. కాబట్టి బీపీ ఉన్నవారు కచ్చితంగా జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే హార్ట్ ఎటాక్ బారిన పడి ప్రాణాలను కోల్పోతారు.

రాత్రి పూట మూత్ర విసర్జన..
చాలా మంది రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్ర లేస్తుంటారు. టైప్ 1 లేదా 2 డయాబెటిస్ ఉన్నవారు సహజంగానే రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్ర లేస్తారు. కానీ ఈ వ్యాధులు లేకున్నా రాత్రి పూట మెళకువ వస్తుందంటే మీకు హైబీపీ ఉందేమో ఒకసారి చెక్ చేయించుకోండి. సాధారణంగా ఇలాంటి వారిలో 40 శాతం మందికి హైబీపీ ఉంటుందట. కనుక మీకు కూడా ఈ లక్షణం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవండి. ఇక హైబీపీ ఉన్నవారికి ఛాతిలో నొప్పిగా ఉంటుంది. ఛాతిపై బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. దీని వల్ల కిడ్నీలు, మెదడు, గుండెపై ప్రభావం పడుతుంది. అయితే కొందరు ఛాతిలో వచ్చే నొప్పిని గ్యాస్ నొప్పిగా భ్రమపడుతుంటారు. కానీ ఈ తరహా నొప్పి వస్తే బీపీ ఉందేమో ఒకసారి చెక్ చేయించుకోవాలి. దీంతో ముందుగానే జాగ్రత్త తీసుకున్నవారు అవుతారు.

చెమటలు..
హైబీపీ సమస్య ఉంటే చాలా మందికి తలతిరిగినట్లు అనిపిస్తుంది. ఒళ్లంతా చెమటలు పడుతుంటాయి. ఈ సమస్య గనక ఉంటే బీపీగా అనుమానించాల్సిందే. హైబీపీ ఉన్నవారిలో సుమారుగా 50 శాతం మందికి తలతిరిగే సమస్య ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక మీకు కూడా ఇలాంటి లక్షణం ఉంటే జాగ్రత్త పడండి. నిర్లక్ష్యం వహించకండి. అలాగే హైబీపీ ఉంటే రక్త సరఫరా సరిగ్గా ఉండదు. దీంతో కంటి చూపు స్పష్టంగా ఉండదు. కళ్లు మసకబారినట్లు కనిపిస్తాయి. చూపు మందగిస్తుంది. మీకు ఇలాంటి లక్షణం ఉంటే బీపీ ఉందేమో చెక్ చేయించుకోండి.

పొటాషియం ముఖ్యం..
ఇక హైబీపీ ఉన్నవారు చాలా జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుంది. డాక్టర్లు ఇచ్చిన మందులను వాడడంతోపాటు తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను తింటుండాలి. ముఖ్యంగా పొటాషియం అధికంగా ఉండే అరటి పండు వంటి ఆహారాలను తింటుంటే బీపీ కంట్రోల్ అవుతుంది. అలాగే వ్యాయామం చేయడం, యోగా, ధ్యానం చేయడం వంటివి కూడా పాటించాలి. ఈవిధంగా సూచనలు పాటిస్తే హైబీపీ కంట్రోల్ అవుతుంది. ఆరోగ్యంగా ఉంటారు. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

నినాదం మార్కెట్ NINADAM MARKET

వాట్సాప్‌లో అందుబాటులోకి నయా ఫీచర్..

ఇక ఆ సమస్య దూరమైనట్లే..!

ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్‌లో వచ్చే వాట్సాప్‌ను అందరూ వాడుతున్నారు. ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ అయిన వాట్సాప్ చాలా తక్కువ సమయంలో అత్యంత ప్రజాదరణ పొందింది. ఈ నేపథ్యంలో యూజర్ల అనుభవాన్ని మరింత మెరుగుపర్చేందుకు వాట్సాప్ కొత్త ఫీచర్లను లాంచ్ చేస్తూ ఉంటుంది. తాజా వాయిస్ సందేశాల కోసం వాయిస్ నోట్ ట్రాన్స్‌క్రిప్షన్ అనే ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో వాట్సాప్ నయా ఫీచర్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. వాట్సాప్ వాయిస్ సందేశాలను యాక్సెస్ చేసేలా కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. వాయిస్ నోట్ ట్రాన్స్‌క్రిప్షన్ పేరుతో తీసుకొచ్చిన ఈ ఫీచర్ వాయిస్ మెసేజ్‌లను టెక్స్ట్ రూపంలో సింపుల్‌గా మార్చేసింది. ముఖ్యంగా మీటింగ్‌లో ఉన్న సమయంలో వాయిస్ మెసేజ్‌లను వినేందుకు ఇది సరైన ఫీచర్ అని నిపుణులు చెబుతున్నారు. వాయిస్ నోట్ ట్రాన్స్‌క్రిప్షన్ వాయిస్ సందేశాలను టెక్స్ట్‌గా మారుస్తుంది. వినడానికి బదులుగా చదవడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. వాయిస్ నోట్ ట్రాన్స్క్రిప్షన్ ఫీచర్‌ను ఉపయోగించడం కూడా చాలా సులువుగా ఉంటుంది. ముందుగా వాట్సాప్ సెట్టింగ్‌లను ఓపెన్ చేసి, తర్వాత చాట్‌లు ఎంచుకుని, వాయిస్ మెసేజ్ ట్రాన్స్‌క్రిప్ట్‌లకు వెళ్లాలి. అక్కడ మీరు ఈ ఫీచర్‌ను ఆన్ లేదా ఆఫ్ చేయవచ్చు. అలాగే ట్రాన్స్‌క్రిప్షన్ కోసం మీకు నచ్చిన భాషను కూడా ఎంచుకోవచ్చు. ఒకసారి యాక్టివేట్ అయిన తర్వాత వాయిస్ నోట్‌ని లిప్యంతరీకరణ చేయడం కూడా అంతే సులభం. మీరు వాయిస్ సందేశాన్ని స్వీకరించినప్పుడు దానిపై ఎక్కువసేపు ఎంచుకు ని 'లిప్యంతరీకరణ' ఎంచుకోవాలి. యాప్‌ను మీ సౌలభ్యం మేరకు మీరు చదవగలిగే సందేశానికి సంబంధించిన టెక్స్ట్ వెర్షన్‌ను తక్షణమే రూపొందిస్తుంది. ఈ ట్రాన్స్‌లేషన్ ప్రక్రియ పూర్తిగా మీ ఫోన్‌లో ఉంటుంది. అలాగే మీ వాయిస్ సందేశాలు పూర్తి గోప్యతను నిర్ధారిస్తూ ఎక్స్‌టర్నల్ సర్వర్‌లకు పంపవు. వాట్సాప్ కూడా మీ వాయిస్ నోట్స్‌లోని కంటెంట్‌ను యాక్సెస్ చేయదు. యూజర్ సెక్యూరిటీని గోప్యతకు దాని నిబద్ధతకు కట్టుబడి ఉంటుంది. ఈ ఫీచర్ ముఖ్యంగా వాట్సాప్ గోప్యతపై దృష్టి సారిస్తుంది. మీ పరికరంలో ట్రాన్స్‌క్రిప్ట్‌లు స్థానికంగా రూపొందిస్తారని నిర్ధారించుకోవడం ద్వారా థర్డ్ పార్టీ యాప్స్ వాట్సాప్ ద్వారా మీ సందేశాలను చదవడం లేదా వినడం సాధ్యం కాదని వాట్సాప్ ప్రతినిధులు చెబుతున్నారు. వాయిస్ ట్రాన్స్‌క్రిప్షన్ ఫీచర్ రాబోయే కొద్ది వారాల్లో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రానుంది. ప్రారంభంలో ఇది కొన్ని ఎంపిక చేసిన భాషలకు మద్దతు ఇస్తుంది. అయితే వాట్సాప్ కాలక్రమేణా మరిన్నింటిని జోడించే ప్రణాళికలను ధ్రువీకరించింది.

క్యాష్ విత్ డ్రా పరిమితి దాటితే టీడీఎస్ మోతే..

- సెక్షన్ 194 ఎన్ నిబంధనలు ఇవే

దేశంలో డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ రూపకల్పనలో భాగంగా వివిధ నిబంధనలు అమలు చేస్తోంది. డిజిటల్ విధానంలో చెల్లింపులు పారదర్శకంగా జరుగుతాయి. ప్రతి రూపాయికి లెక్క ఉంటుంది. ఆదాయపు పన్నును లెక్కించడం కూడా చాలా సులభమవుతుంది. బ్లాక్ మనీ చెలామణీని అరికట్టవచ్చు. డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహంలో భాగంగా ఆదాయపు పన్ను చట్టంలో సెక్షన్ 194 ఎన్ ను తీసుకువచ్చారు. దీని ద్వారా ఒక ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు, సహకార సంస్థలు, పోస్టాఫీసుల నుంచి నిర్ణీత పరిమితికి మించి నగదు ఉపసంహరణ జరిగితే టీడీఎస్ వసూలు చేస్తారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2019 యూనియన్ బడ్జెట్ లో సెక్షన్ 194 ఎన్ ను ప్రవేశపెట్టారు. నగదు రహిత లావాదేవీలను పెంచేందుకు దీన్ని తీసుకువచ్చారు. ఈ ప్రకారం.. ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ మొత్తాన్ని బ్యాంకు ఖాతా నుంచి డ్రా చేసిన వారికి టీడీఎస్ వర్తిస్తుంది. మరికొన్ని సందర్భాల్లో అంతకంటే తక్కువ విత్ డ్రా చేసినా వసూలు చేస్తారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2019 యూనియన్ బడ్జెట్ లో సెక్షన్ 194 ఎన్ ను ప్రవేశపెట్టారు. నగదు రహిత లావాదేవీలను పెంచేందుకు దీన్ని తీసుకువచ్చారు. ఈ ప్రకారం.. ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ మొత్తాన్ని బ్యాంకు ఖాతా నుంచి డ్రా చేసిన వారికి టీడీఎస్ వర్తిస్తుంది. మరికొన్ని సందర్భాల్లో అంతకంటే తక్కువ విత్ డ్రా చేసినా వసూలు చేస్తారు.

ఐటీఆర్ సక్రమంగా ఫైల్ చేసిన వారు కోటి రూపాయలకు మించి నగదును తీసుకుంటే కేవలం రెండు శాతం టీడీఎస్ కడితే సరిపోతుంది. మూడేళ్లు ఫైల్ అందించని వారి నుంచి రూ.20 లక్షలకు మించితే రెండు శాతం, కోటి రూపాయలు దాటితే ఐదు శాతం వసూలు చేస్తారు. ఐటీఆర్ సక్రమంగా ఫైల్ చేసిన వారు కోటి రూపాయలకు మించి నగదును తీసుకుంటే కేవలం రెండు శాతం టీడీఎస్ కడితే సరిపోతుంది. మూడేళ్లు ఫైల్ అందించని వారి నుంచి రూ.20 లక్షలకు మించితే రెండు శాతం, కోటి రూపాయలు దాటితే ఐదు శాతం వసూలు చేస్తారు.

ఒక వ్యక్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ముందు మూడేళ్ల పాటు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయకపోయినా వర్తిస్తారు. అలాంటి వారు రూ.20 లక్షల నుంచి రూ.కోటి మధ్య విత్ డ్రా చేస్తే రెండు శాతం, కోటి రూపాయలకు మించితే ఐదు శాతం చెల్లించాలి. ఒక వ్యక్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ముందు మూడేళ్ల పాటు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయకపోయినా వర్తిస్తారు. అలాంటి వారు రూ.20 లక్షల నుంచి రూ.కోటి మధ్య విత్ డ్రా చేస్తే రెండు శాతం, కోటి రూపాయలకు మించితే ఐదు శాతం చెల్లించాలి. ఆదాయానికి సంబంధించిన పన్నును మూలం వద్దే వసూలు చేస్తే విధానాన్ని ట్యాక్స్ డిడెక్టెట్ ఎట్ సోర్స్ (టీడీఎస్) అంటారు. ఆదాయపు పన్ను చట్టంలోని 194 ఎన్ సెక్షన్ ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.కోటి కంటే ఎక్కువ నగదును ఉపసంహరిస్తే రెండు శాతం చొప్పుడు టీడీఎస్ ను మినహాయిస్తారు. ఆదాయానికి సంబంధించిన పన్నును మూలం వద్దే వసూలు చేస్తే విధానాన్ని ట్యాక్స్ డిడెక్టెట్ ఎట్ సోర్స్ (టీడీఎస్) అంటారు. ఆదాయపు పన్ను చట్టంలోని 194 ఎన్ సెక్షన్ ప్రకారం ఒక

ఆర్థిక సంవత్సరంలో రూ.కోటి కంటే ఎక్కువ నగదును ఉపసంహరిస్తే రెండు శాతం చొప్పుడు టీడీఎస్ ను మినహాయిస్తారు. ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యక్తి నగదు ఉపసంహరణలు కోటి రూపాయలు దాటితేనే 194 ఎన్ సెక్షన్ వర్తిస్తుంది. ఉదాహరణకు ఒకసారి రూ.99 లక్షలు, మరో సారి రూ.1.50 లక్షలు విత్ డ్రా చేశారనుకుందాం. ఆ మొత్తం కోటి రూపాయలు దాటి రూ.50 వేలు అయ్యింది. కోటి వరకూ మినహాయింపు ఉంటుంది కాబట్టి ఆపైన ఉన్న రూ.50 వేలకు మాత్రమే టీడీఎస్ వసూలు చేస్తారు. ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యక్తి నగదు ఉపసంహరణలు కోటి రూపాయలు దాటితేనే 194 ఎన్ సెక్షన్ వర్తిస్తుంది. ఉదాహరణకు ఒకసారి రూ.99 లక్షలు, మరో సారి రూ.1.50 లక్షలు విత్ డ్రా చేశారనుకుందాం. ఆ మొత్తం కోటి రూపాయలు దాటి రూ.50 వేలు అయ్యింది. కోటి వరకూ మినహాయింపు ఉంటుంది కాబట్టి ఆపైన ఉన్న రూ.50 వేలకు మాత్రమే టీడీఎస్ వసూలు చేస్తారు.

ట్రెండింగ్‌లో ఉన్న సైబర్ నేరాలు ఇవే..

ఇటీవలి కాలంలో ఆధార్ మోసాలు సైతం బాగా పెరిగిపోయాయి. కొంతమంది ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ద్వారా ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారు. నేరస్థులు బాధితుల ఆధార్ బయోమెట్రిక్ డేటాను ఉపయోగించి వారి సమ్మతి

ట్రెండింగ్‌లో ఉన్న సైబర్ నేరాలు ఇవే.. జాగ్రత్తగా లేకుంటే కొంప కొల్లేరే..! సైబర్ క్రైమ్స్ రోజుకో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. టెక్నాలజీతో పోలీసులు సైబర్ నేరగాళ్ల ఆటకట్టిస్తుండటంతో వారు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. తెలియని నంబర్ నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాని కోరుతున్నారు. అపరిచితులతో వ్యవహరించేటప్పుడు, ప్రత్యేకించి వారు ఏదైనా యాప్‌ను డౌన్‌లోడ్ చేయమని లేదా సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేయమని కోరితే సున్నితంగా తిరస్కరించాలని హెచ్చరిస్తున్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ ప్రకారం.. గతేడాదిలో 11 లక్షలకు పైగా సైబర్ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు 4 రకాల స్కామ్‌లకు పాల్పడుతున్నారు. మరి వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో తెలుసుకుందాం. ఇటీవలి కాలంలో వర్చువల్ అరెస్ట్ స్కామ్ బాధితుల సంఖ్య విపరీతంగా పెరిగింది. సైబర్ నేరగాళ్లు కొత్త నంబర్ నుంచి ఫోన్ చేసి తమను తాము పోలీస్/ఈడీ/కస్టమ్స్ అధికారులుగా పరిచయం చేసుకుంటారు. మీరు నేరం చేసినట్లు బెదిరిస్తారు. నేరం నుంచి బయటపడాలంటే డబ్బులు పంపించాలని డిమాండ్ చేస్తారు. అంత వరకు ఎవరితోనూ మాట్లాడకూడదని బెదిరిస్తారు. ఇలా అందినంత డబ్బులు దండుకొని సొమ్ము చేసుకుంటారు. ఇటువంటి స్కామ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు కోరుతున్నారు. సైబర్ నేరగాళ్లు ఎక్కువ మంది ట్రాప్ చేస్తున్న విధానం కస్టమర్ సపోర్ట్ స్కామ్. యూజర్లు ఆన్‌లైన్‌లో ఏదైనా వీడియో షేరింగ్ సైట్‌ను యాక్సెస్ చేస్తున్న సందర్భంలో నకిలీ ఫోన్ నంబర్ నుంచి ఫోన్ చేస్తారు. అనంతరం, స్క్రీన్ షేరింగ్ సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకోమని ఒప్పిస్తారు. తద్వారా మొబైల్ హైజాకింగ్ చేసి ఫోన్‌లోని విలువైన డేటాను దొంగిలిస్తారు. సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల సంఖ్య విపరీతంగా పెరిగింది. మోసగాళ్లు సోషల్ మెసేజింగ్ ఛానెల్స్‌లో స్నేహితులు, బంధువుల పేర్లతో ఫేక్ అకౌంట్లను క్రియేట్ చేస్తారు. తాము కష్టాల్లో ఉన్నామని, డబ్బు పంపించి సహాయం చేయాలని కోరతారు. ఇలా నమ్మబలికి అందినకాడికి దండుకుంటారు. అందుకే, మీ స్నేహితులు, బంధువులకు డబ్బులు పంపే క్రమంలో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని సైబర్ నిపుణులు కోరుతున్నారు.

ఇటీవలి కాలంలో ఆధార్ మోసాలు సైతం బాగా పెరిగిపోయాయి. కొంతమంది ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ద్వారా ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారు. నేరస్థులు బాధితుల ఆధార్ బయోమెట్రిక్ డేటాను ఉపయోగించి వారి సమ్మతి లేకుండానే బ్యాంక్ అకౌంట్ నుంచి క్యాష్ విత్‌డ్రా చేసుకుంటున్నారు. సైబర్ నేరాల నుంచి దూరంగా ఉండాలంటే 5 జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అవేంటో చూద్దాం.

మీ అనుమతి లేకుండా ట్రాన్సాక్షన్స్‌ను నిరోధించడానికి మీ ఆధార్ బయోమెట్రిక్స్ లాక్ చేయండి. ఇందుకు వెబ్‌సైట్‌లోని %ఎఖుుఽ-ష్ణుుతీ% విభాగానికి వెళ్లి, మీ బయోమెట్రిక్స్ లాక్ చేయండి. అపరిచితులు ఫోన్ చేసి ఏదైనా యాప్ లేదా సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేయమని కోరితే తిరస్కరించండి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు చెల్లించండి. కానీ, క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు స్వీకరించే క్రమంలో అప్రమత్తంగా ఉండండి. తెలియని వ్యక్తి మీకు పొరపాటున డబ్బు పంపిస్తే.. ఆ డబ్బును వెనక్కి పంపించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. లేదంటే మీ డేటా భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.

కక్షిదారులకు ఇ-సేవా కేంద్రం ద్వారా డిజిటల్ సేవలు

- జడ్జి దుర్గం గణేష్
- సుల్తానాబాద్ కోర్టులో ఇ-సేవా కేంద్రం

సుల్తానాబాద్, నవంబర్ 24 (నినాదం న్యూస్): కక్షిదారులకు డిజిటల్ సేవలు అందించేందుకు ఇ సేవా కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు.సుల్తానాబాద్ కోర్టులో ఏర్పాటు చేసిన ఇ సేవా కేంద్రాన్ని ఆదివారం జడ్జి గణేష్ ప్రారంభించా రు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ సు ప్రీంకోర్టు న్యాయమూర్తిచే తెలంగాణలో నేడు వ ర్చువల్ విధానం ద్వారా 65 కోర్టులో ఇ సేవా కేం ద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. కేసు స్థితిగతు లు, తదుపరి విచారణ తేదీ, సంబంధిత విచారణ లు స్వీకరించడం, సర్టిఫైడ్ కాపీల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం, ట్రాఫిక్ చలాన్లు జరిమా నాలు ఆన్లైన్లోచెల్లించడం,ఇ-ములఖాత్ అపాయిం ట్మెంట్ ద్వారా జైల్లో ఉన్న బంధువులను కలవడా నికి సహాయపడడం లాంటి పలు సేవలను ఇ సే వా కేంద్రం ద్వారా కక్షిదారులకు డిజిటల్ రూపం లో సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేష న్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యద ర్శి జోగుల రమేష్, ఏజీపి దూడం ఆంజనేయులు, ఎస్ఐ శ్రవణ్ కుమార్,న్యాయవాదులు మాడూరి ఆంజనేయులు, అకారపు సరోత్తం రెడ్డి, వోడ్నాల రవీందర్, బోయిని భూమయ్య, పెగడ శ్యాంసుంద ర్, సామల రాజేంద్రప్రసాద్, మల్యాల కరుణాకర్, రుద్రారపు నర్సయ్య, వడ్లకొండ రవికిరణ్, కోర్టు సి బ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన కనగర్తి విద్యార్థులు

-అభినందించిన హెచ్ఎం వై రమేష్

సుల్తానాబాద్, నవంబర్ 24 (నినాదం న్యూస్): రాష్ట్ర స్థాయి క్రీడలకు కనగర్తి జెడ్పిహెచ్ఎస్ వి ద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు వై రమేష్ తెలియజేశారు. అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లో పెద్దపల్లి జూనియర్ కళాశాల మై దానంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ క్రీడల్లో దా సరి పద్మ హమ్మయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ కన గర్తి కి చెందిన విద్యార్థులు అనవేణ అర్చన,తాళ్ల పల్లి రాజ్ కుమార్, ముద్దమల్ల అజయ్ కుమార్ లు బంగారు పథకాలతో ఉత్తమ ప్రతిభను చాటా రు.ఎంపికైన క్రీడాకారులుడిసెంబర్ 1వతేదీన మం చిర్యాల లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటు న్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రమేష్ తెలిపారు.పతకాలు సాధించిన విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు.

పేద బడుగుబలహీన వర్గాలకు మల్లన్న టీం అండ

-జిల్లా అధ్యక్షులు గుండవేన స్వామి..

పెద్దపల్లి,నవంబర్24(నినాదం న్యూస్): తెలంగాణా రాష్ట్రంలోని పేద,బడుగు, బలహీన వర్గాలకు మల్లన్న టీం అండగా ఉంటుందని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు గుండవేన స్వామి అన్నారు.ఆదివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అథితిగా పాల్గొన్న స్వామి మాట్లాడుతూ, మల్లన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ధర్మారం మండల అధ్యక్షుడిగా ఎర్రం సంజీవును ఎన్నుకున్నారు.సంజీవుకు నియామక పత్రాన్ని అందించి స్వామి అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్, జిల్లా నాయకులు అడ్లూరి గంగారాం, నియోజకవర్గం అధ్యక్షులు చల్ల సాయికృష్ణ పటేల్,మండల అధ్యక్షులు శివదాస్, పాలకుర్తి మండలం అధ్యక్షులు బొప్ప జాషువ, ఉపాధ్యక్షులు వెంకటేష్ సభ్యులు రాజుగౌడ్,అభిగౌడ్,భూపెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా చిత్రలేఖన పోటీలు

- సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన చిత్రలేఖన పోటీలు
- ముఖ్య అతిథులుగా సైబర్ క్రైమ్ ఏసీపీ కూజా విజయ్‌కుమార్

వరంగల్, నవంబర్24 (నినాదం న్యూస్): హనుమ కొండకు చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ప్రతీనెల ఘనంగా నిర్వహించే చిత్రలే ఖన పోటీలలో భాగంగా 15వ సారి కలర్ డాట్స్ పేరుతో పబ్లిక్ గార్డెన్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథులుగా సైబర్ క్రైమ్ ఏసీపీ కూజా విజయ్ కుమార్, ఆదర్శ కళాశాలల వ్యవస్థాపకుడు బూర విద్యాసాగర్ హాజరై చిత్రకళ పట్ల మక్కువ పిల్లలలో ఉండడం అది తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించడం హర్షణీయం అన్నారు. చదువుతో పాటు ఏదేని రంగంలో పేరు తెచ్చుకోవాలని చిన్నారులను దీవించారు. అనంతరం అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్లు విజేతలందరికి మెడల్స్ బహుకరించారు. ఆర్ట్ టీచర్ రజినీకాంత్, గురుదక్షిణ ధనలక్ష్మీ, లెక్చరర్ తిరుపతి, సంజన, విరాట్ సాయి, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇందిరానగర్ గరీబ్‌నగర్‌లలో "ఉచిత వైద్య శిబిరం"

- ఆరోగ్యమే మహా భాగ్యం
- పేదప్రజలకు అందుబాటులో ఉచిత వైద్య శిబిరం
- పేదప్రజలు రోగాల బారిన పడకూడదనే సంకల్పంతో వైద్య శిబిరాలు

వరంగల్, నవంబర్ 4 (నినాదం న్యూస్): గ్రేటర్ వరంగల్ నగరంలోని 16వ డివిజన్ ఇందిరానగర్‌లోని "గరీబ్ నగర్" లో శ్రీ చైతన్య నర్సింగ్ హోమ్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా శోభారాణి, డా సౌజన్య, డా భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు దుపాకి సంతోష్ కుమార్‌ల చేతుల మీదుగా వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. అనంతరం డా సౌజన్య మాట్లాడుతూ.. మహిళలలో అనారోగ్య సమస్యలు ఉన్న వారు తీసుకునే ఆహార అలవాట్లను తెలుసుకొని మహిళలకు ఉండే వ్యక్తిగత సమస్యల పట్ల, గర్భ సంచి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, మహిళలకు ఇతర సమస్యలపై అవగాహన కల్పించేందుకే శ్రీచైతన్య నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరంతో పాటు రక్త పరీక్షలు మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీ చైతన్య నర్సింగ్ హోమ్ వారు నిర్వహించిన వైద్య శిభిరం చేపట్టడం అనేది మంచి కార్యక్రమం మొదటగా వారు రెండు చేతులు ఎత్తి నా వౌ న మా ం జ లు లు తెలిపారు. పేద ప్రజల కోసం నెలకు ఒక్క ప్రాంతంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం హర్షించదగ్గ విషయం ఈ రోజులలో హాస్పిటల్‌కి వెళ్తేనే సరిగా పాట్టించుకొని పరిస్థిస్థులలో ప్రజల వద్దకు వచ్చి ప్రజలకు సేవ చేయడమనేది గొప్ప విషయం. వారు మా ఇందిరా నగర్ ప్రజలకు సేవలు అధిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సెలవు దినం అని కుటుంబంతో కలసి ఉండకుండా, ప్రజలే వారి కుటుంబంగా భావించి ఇంత ఓపికగా ప్రేమగా పలకరించి ప్రతీ ఒక్కరితో మాట్లాడటం అనేది వారి సేవకి నిదర్శనమని డాక్టర్లను కొనియాడారు. వారు చేసే ఉచిత సేవలు స్థానిక పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో డివిజన్‌లో మరోసారి పెద్ద ఎత్తున ఏర్పటు చేసే విధంగా సహకరిస్తామని ఎమ్మెల్యే మహిళల పక్షపాతి, మహిళలు స్వయం కృషితో మహిళలంతా పారిశ్రామికంగా ఎదగాలని, ప్రతీ ఇల్లు కుటీర పరిశ్రమగా ఉండాలని, ప్రతీ మహిళా తన స్వశక్తి తో ఉండాలనే సంకల్పంతో పేద మహిళలకు రాన్నున్న రోజులలో అనేక సంక్షేమ పథకాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని తెలిపారు. అనంతరం డా శోభారాణి, డా సౌజన్య, డా భాస్కర్‌లను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 16వ డివిజన్ అధ్యక్షుడు ధూపాకీ సంతోష్ కుమార్ ఇందిరానగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసారపు సారన్న, గొట్టిముక్కుల పరిపూర్ణ చారి, అఫ్రీన్, జానీ, మహిళా నాయకురాలు పోతునూరి మౌనిక, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు జన్ను రాజు, వల్లేపు సుధాకర్, పిట్టల అనిల్, గుర్రం వెంకటేశ్వర్లు, గొర్రె కరుణాకర్, శివరాత్రి పెద్ద వెంకన్న, శివరాత్రి చిన్న వెంకన్న, చక్క రమేష్, మార్త రాజశేఖర్, చింత రమేష్, గడ్డి కొప్పుల ఆంజనేయులు, బిర్రు ప్రసాద్, పోలేపాక అమర్, ఇందిరానగర్, గరీబ్ గర్ గ్రామ మహిళలందరూ పాల్గొని వారి యొక్క సమస్యలు డాక్టర్లకు విన్నవించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

స్నేహితుడి కుటుంబానికి అండగా ఎస్సీస్సి మిత్రులు

ధర్మారం నవంబర్ 24 (నినాదం న్యూస్): వారంతా ముప్పై ఏళ్ల క్రింద ఒకేచోట చదువుకున్నారు. గత మార్చి నెలలో వారు చదువుకున్న జూలపెల్లి హైస్కూల్ లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని గడచిన ముప్పై ఏళ్ల క్రిందటి మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకొన్నారు. ఒకరికి ఒకరం చేయూత అందించుకుందాం, కష్టసుఖాల్లో పాలుపాంచుకుందామని బాస చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన వందమంది పదవతరగతి మిత్రులకు రుచికరమైన భోజనం వండిన ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన పెసరి స్వామి ఇటీవల కటికనపల్లి స్టేజ్ పైన జరిగిన ఆక్సిడెంట్ లో దుర్మరణం చెందగా మిత్రులందరూ కలిసి తలా కొంతా పోగేసి నలభై మూడు వేల రూపాయలు మరియు కోనరావుపేట గ్రామానికి చెందిన మిత్రుడు ఇప్పనపెల్లి గణేష్ ప్రత్యేకంగా తన పరిచయస్తులతో మరో ఇరవై ఐదు వేలు మొత్తం కలిపి అరవై ఎనిమిది వేల రూపాయలు ఈ రోజు పెసరి స్వామి ఇంటికి కటికనపల్లి కి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా పెసరి స్వామి కుటుంబ సభ్యులు పెసరి స్వప్న, శివాని, ఒదమ్మా తమకు ఆర్థికంగా చేయూతను అందించిన ఎస్సీస్సి మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి ఎస్సీసి మిత్రులు భూపెల్లి భీమేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నూతి మల్లన్న, ఇప్పనపెల్లి గణేష్,సిలివేరు మహేష్,వడ్లురి గంగాధర్, పల్లాటి వెంకటరమణ, ములుకల్ల సంతోష్ చారి,పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,దేవసాని శ్రీనివాస్, సంకెడ్ల చంద్రమౌళి,చుంచుల సది, బత్తిని రవి, పెసరి రాజయ్య, బోనగిరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

పెద్దపల్లి రూరల్, నవంబర్ 24(నినాదం): చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.ఆదివారం పెద్దపల్లి మండలంలోని రంగాపూర్, దేవునిపల్లి గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రాల్లోనే రైతులకు రశీదులు ఇస్తున్నామని తెలిపారు. రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.సన్న వడ్లకు క్వింటాలుకుర రూ,500 ల చొప్పున బోనస్ 5 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులెవరు అధైర్యపడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందని హామీ ఇచ్చారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని స్పష్టం చేశారు.ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయిస్తామని చెప్పారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్,మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి,మాజీ సర్పంచులు,గంట రమేష్,కలబోయిన మహేందర్,,కౌన్సిలర్లు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొక్కల సంతోష్,అశోక్, , సతీష్,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కులను కాపాడేందుకు కృషి

- డా. పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 24(నినాదం న్యూస్): రాజ్యాంగంలో ఆదివాసుల హక్కుల కోసం ప్రత్యేకంగా పొందుపరిచిన ఐదవ షెడ్యూల్ ను పగడ్బందీగా అమలు చేసి, ఆదివాసీల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తానని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజక వర్గం పెంచికల్పేట్ మండలం పోతపెల్లి గ్రామంలో ఆదివారం కొమురం భీం విగ్రహాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆదివాసుల హక్కుల కోసం ప్రత్యేకంగా పొందుపరిచిన ఐదవ షెడ్యూలు తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడంలేదని, ఈ విషయంలో గవర్నర్ కు ఫిర్యాదు చేసి ఆదివాసుల హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చారు.అలాగే సిర్పూర్ నియోజకవర్గం లో ఉన్న ఆదివాసీలు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, గొండ్వానా రాష్ట్ర నాయకులు సిడాం ఆర్జు, కుమురం భీం మనువడు కుమురం సోనేరావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య, డిఎంఎచ్ఓ కుమ్రం సీతారాం, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి, అర్షద్ హుస్సేన్, సోయం చిన్నన్న, తలాండి మధుకర్, ఆదివాసీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ (నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మధురై శేఖర్ తెలిపారు.ఆదివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ త్రిషుల్ పహాడ్ శ్రీ సత్యనారాయణ సత్సంఘభవన్ లో కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులు గా హితేష్అగర్వాల్, ప్రధాన కార్యదర్శి గా మరపాక దేవయ్య, కోశాధికారీగా వెంకటేశం ఏకగ్రీవంగా గా ఎన్నికైనట్లు మధురై శేఖర్ తెలిపారు. ఉపాధ్యక్షులు గా రిటైర్డ్ ఆర్మీ శివ, దొమ్మటి రమేష్, సంయుక్త కార్యదర్శిగా కటుకూరి కిరణ్ కుమార్, కొయ్యాడా రామరాజు, ఎడ్ల రాము, సుధమల్ల వెంకన్న.ఆసిఫాబాద్ నుండి దివ్యభారతి ,జైనూరు నుండి గంగా దేవి ఈసి సభ్యులుగా ఎన్నుకోబడినట్లు ఎన్నికల అధికారి శేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర పరిశీలకులు గా విజిగిరి రవి, చీఫ్ అడ్వైజర్ గా కే సందీప్ వ్యవహరించారు.

గోదావరి నది తీరాన్ని సందర్శించిన ఇంగ్లాండ్ బృందం

మంథని టౌన్ నవంబర్ 24 (నినాదం న్యూస్): మంథని గోదావరి నది తీరాన్ని ఇంగ్లాండ్ ప్రతినిధి బృందం సందర్శించారు. ఇంగ్లాండ్ దేశం నుండి పర్యాటక ప్రాంతాలను సందర్శించే ప్రతినిధి బృందం ఆదివారం మంథని గోదావరి తీరాన్ని సందర్శించి గోదావరినది ప్రాముఖ్యతను అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు యొక్కవిశిష్టతను,రివర్స్ పంపింగ్ విధానము గురించి అడిగి తెలుసుకున్నారు .ఈ బృందంలో అదిరియన్ హైనెస్ , అంద్రియ హైనెస్, పాల్ ఫాగన్, డెబియా ఫాగన్, జూలీయా హెడెన్ లతో పాటు అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అంకరి కుమార్ ఉన్నారు.

రామలింగేశ్వర ఆలయంలో ఉపాధ్యాయుల ప్రత్యేక పూజలు

మల్లాపూర్, నవంబర్ 24 (నినాదం న్యూస్): ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులు కార్తీక మాస పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ, లక్కడి శ్రీనివాస్, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గురుగుబెల్లి నర్సింగరావు, కోరుట్ల మండల ప్రధాన కార్యదర్శి జక్కుల నవీన్ కుమార్, మల్లాపూర్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నవంబర్ 26కు వాయిదా

మంథని నవంబర్ 24(నినాదం న్యూస్): మంథని ప్రాంతంలో నవంబర్ 25న జరగాల్సిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 26కు వాయిదా పడిందని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 25న మంథని లో జరగాల్సిన కార్యక్రమం నవంబర్ 26 కు వాయిదా పడిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 26న మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో మధ్యాహ్నం 2 గంటలకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బద్దం సంజీవరెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్

ధర్మారం, నవంబర్, 24 (నినాదం న్యూస్): మండలంలోని నర్సింగా పూర్ గ్రామానికి చెందిన బద్దం సంజీవరెడ్డి తలకు శస్త్రచికిత్స జరిగి ఇంటికీ రాగ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ఆయన ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పత్తిపాక నర్సింగాపూర్ మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగారెడ్డి ఆ గ్రామ శాఖ నాయకులు స్వర్గం భూమేష్ బద్దం ఎల్లారెడ్డి కార్యకర్తలు ఉన్నారు .

ఆడబిడ్డల ఆరోగ్య సంరక్షణే

ప్రభుత్వ లక్ష్యం...

- దేశ భవిష్యత్తు బాధ్యత అంగన్వాడీ టీచర్లదే
- ముందు జాగ్రత్తలతో కాన్సర్ నివారణ సాధ్యం
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి, (నినాదం): రాష్ట్రం లోని ఆడబిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం గిరిజన భవనంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయా లకు ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగు ణంగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాల ఆరోగ్య సంరక్షణ ముఖ్య మనే ఉద్దేశంతో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండే షన్ ద్వారా ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రంలో ముందుగా మన జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో తెలియదని, కానీ ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితుల నుండి బయటపడవచ్చని అన్నారు. నేటి పరిస్థితుల్లో మనం తినే తిండి, త్రాగే నీరు ప్రతీ పదార్థంలో కల్తీ ఉండటంతో ప్రమాదకరమైన క్యాన్సర్ల బారిన పడుతున్నామని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరు నాణ్యమైన కల్తీ లేని ఆహారాన్నిమాత్రమే తీసుకోవాలని సూచించారు. ఎంత ఉత్సాహంగా పని చేయాలన్నా సరైన ఆరోగ్యం లేనిదే సాధ్యంకాదని, ప్రతీ ఒక్కరు తప్పని సరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆరోగ్యంగా ఉంటేనే ఎదిగే పిల్లలు సైతం చక్కగా ఏ పోష కాహార లోపం లేకుండా ఎదుగుతారని, అలాగే ఆట, పాటలు, క్రమ శిక్షణతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను నేర్చుకుంటారని తద్వారా దేశం కూడా ఉన్నతంగా అభివృద్ధి చెందుతుందని, దేశ భవిష్యత్తు బాధ్యత అంగన్ వాడీ టీచర్లపైనే ఉందని అన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని దశల

వారీగా మహిళా సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లకు గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రాణాలకే ప్రమాదం : తెల్లం వెంకట్రావ్, భద్రాచలం శాసన సభ్యులు

నిత్యం బిజీబిజీగా ఉండే మనం ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకో కుండా నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోనే మొదటి సారి ములుగు జిల్లాలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాల ఆరోగ్యం కోసం క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం సంతో షకరం అని అన్నారు. ఒక డాక్టర్ గా తనకు సమస్యలపై సంపూర్ణ అవగా హన ఉందని, మహిళలు కుటుంబ బాధ్యతలు, ఇతరపనుల్లో హడావిడిగా ఉంటూ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఉండటం వల్ల సాధారణ ఇన్ఫెక్షన్లు కాస్త నిర్లక్ష్యం చేయడం వలన ప్రమాదకరమైన క్యాన్స ర్లుగా మారే ప్రమా దం ఉందని అన్నారు. అలాంటి సందర్భంలో గర్భసంచి తొలగించాల్సి వస్తుందని, రొమ్ములో కణుతులు, ఇతర ఏమైనా ఇబ్బందులుంటే వాటిని కూడా నిర్లక్ష్యం చేస్తే అవి రొమ్ము క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతీ మహిళ తప్పకుండా ఇలాంటి పరీక్షలు చేయించుకో వాలని సూచించారు. ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో ఎన్నో రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలను ప్రత్యేకంగా గుర్తించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న మంత్రికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ వలియా భీ, సీడీపీఓలు ప్రేమలత, మల్లీశ్వరి, గ్రేస్ సంస్థ ప్రతినిధులు, డాక్టర్లు, మెడికల్ టెక్నీషియన్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర గెలుపు ప్రజాస్వామ్య విజయంగా భావించలేం

- ప్రియాంక గాంధీ గెలుపు యావత్ భారతదేశం హర్షిస్తుంది : పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- జార్ఖండ్ గెలుపు, ప్రియాంక ఘన విజయంపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

జగిత్యాల, నవంబర్ 24(నినాదం న్యూస్): రాహుల్ కు తోడుగా, అండగా నిలిచేందుకు వయనాడ్ నుంచి 4లక్షలపై చిలుకు అత్యధిక మెజార్టీతో ప్రియాంక గాంధీ గెలుపొందడం, కేవలం కాంగ్రెస్ పార్టీయే కాకుండా యావత్ భారతావనే హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుండడం సంతోషకరమని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద జార్ఖండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి గెలుపు, ప్రియాంక గాంధీ భారీ మెజార్టీతో గెలవడంపై జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం ఆధ్వ ర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వాస్తవంగా కేవలం అధి కారం అనేది ప్రధానం కాకుండా ఈ దేశ సమగ్రత, సమైక్యత ప్రధానమైం దిగా భావించి, దివంగత ఇందిరా గాంధీ తన ప్రాణాలు త్యాగం చేసి మార్గదర్శకురాలు అయితే, ప్రపంచ శాంతిని కాంక్షించిన దివంగత రాజీవ్ గాంధీ శ్రీలంకలో శాంతిని నెలకొల్పేందుకు తన ప్రాణాలు సైతం వదిలేశా రని గుర్తు చేశారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం ప్రాణాల అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల ఆత్మకు శాంతి చేకూరేలా, దేశ సమగ్రత కాపాడడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతని చాటి చెప్పాలనే భావనతో, యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ బాధ్యతలు చేపట్టిందన్నారు. ఈ పదేళ్ల కాలంలో సోనియా గాంధీ ఈ దేశాన్ని ప్రపంచ దేశాల్లో గుర్తింపబడే విధంగా కృషి చేసిందన్నారు. దేశంలో రైతాంగం, రైతుకూలీల సంక్షేమం కోసం పాటు పడి, దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీకే దక్కిందన్నారు. గ్రామీణ నిరుపేద వర్గాలైన కూలీలకు పని కల్పిం చేందుకు ఉపాధిహామీ పథకం, పారదర్శతక కోసం సమాచార హక్కు చట్టం, పేదోడికి పట్టెడన్నం పెట్టేందుకు ఆహారభద్రత చట్టంతో దేశాన్ని ముందుకు తీసుకెల్లారని గుర్తు చేశారు. మధ్యలో అధికారం లోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే తన అధికార కాంక్షకు ప్రతీకగా మోదీ వ్యవహరిస్తున్న తీరును పరిగణలోకి తీసుకుంటున్నామన్నారు. మహారాష్ట్రలో ఎన్డీయే కూటమి గెలుపు ప్రజా స్వామ్య బద్ధంగా జరిగిన ఎన్నికగా తాము భావించడం లేదన్నారు. అదానీ పెట్టుబడులతో మోదీ ఓటర్లను ప్రభావపెట్టి గెలిచారే తప్ప, ప్రజాస్వామ్య యుతంగా జరగలేదన్నారు. ప్రపంచ నేరస్తునిగా గుర్తింపబడున్న అదానీకి అమెరికా దేశం సెర్చ్ వారెంటు జారీ చేసి, దోషిగా నిలబెట్టే ప్రయత్నం జరుగుతున్న తరుణంలో మోదీ బాధ్యత వహించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. భారత ప్రధాని మోదీ అంబానీ, అదానీ అండదండలతో రాజ్యం ఏలాలని చేసు న్న ప్రయత్నం అదానీ అరెస్టుతో ఎన్డీఏకు ముగింపు తప్పదని ఆయన హెచ్చరించారు. భవిష్యత్ భావి భారత ప్రధాని అయిన రాహుల్ గాంధీకి తనవంతు అండగా నిలిచేం దుకు, ప్రియాంక భారీ మెజార్టీతో గెలు పొందడం రాహులు, కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చినట్లు అయ్యిం దన్నారు. దేశ వ్యాప్తంగా జరిగిన రెండు లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెల వడం శుభపరిణామం అన్నారు. రాహుల్ గాంధీ ఉత్తర భారత దేశానికి, ప్రియాంక గాంధీ దక్షిణ భారత ప్రాంతానికి అఖిల భారత ప్రధాన కార్య దర్శిగా బాధ్యతలు చేపట్టితే, దేశంలో మెజార్టీ ఎంపీ స్థానాలు గెలిపించడంతో పాటు, అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బాటలు పడే అవకాశం ఉందని జీవన్రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకు ముం దుకు సంబరాల్లో భాగంగా టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, నందన్న, బండ శంకర్ , దుర్గయ్య, బీరం రాజేశ్, అనిత, సరిత రమేష్ రావు, పద్మసింగారావు, రేణుక మొగిలి, ఆసియా సుల్తానా కమల్ , జీవన్ , గుండ మధు, శ్రీనివాస్ , నెహల్, కొత్త మోహన్, చెరిష్మారెడ్డి, వినూత్నరెడ్డి, రూప, సౌజన్య, ముఖేష్ ఖన్నా, ప్రదీప్, శ్రీను,చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

వన సమారాధనలతో ఐక్యత

- ఆర్యవైశ్య, కుమ్మర ఆత్మీయ భోజన వేడుకల్లో ఎంపీ రఘురాంరెడ్డి
- చెరుకూరి తోటలో మంత్రి పొంగులేటితో కలిసి హాజరు

ఖమ్మం, నవంబర్24(నినాదం న్యూస్): ప్రతి ఏడాది కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ వనభోజనాలతో అందరిలో ఐక్యత పెంపొందు తుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో నిర్వహించిన ఆర్యవైశ్య వనసమారాధనకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి హాజరై.. అందరినీ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ..నిత్యం ఉరుకులు.. పరుగుల జీవితంలో ఇలా అందరూ ఒకచోటికి చేరడం ఎంతో ఆనందాన్ని నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయా కర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పులిపాటి ప్రసాద్, చిన్ని కృష్ణారావు, గుమ్మడవెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అనంతరెడ్డి, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బల్లేపల్లి లో కుమ్మర వనభోజనాలకు హాజరు..

నగరంలోని బల్లేపల్లిలో మలీదు జగన్ మామిడి తోటలో నిర్వహించిన కుమ్మర వన భోజనాలకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి హాజరయ్యారు. సంఘానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పద్మశ్రీ వనజీవి రామయ్య, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, మొగిలిచర్ల సైదులు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' నుంచి

థర్డ్ సింగిల్ అప్‌డేట్

ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆచార్య సినిమా వచ్చిన ఈ సినిమా డిజాస్టార్ అవ్వడంతో వారి ఆశలన్నీ ప్రస్తు తం వస్తున్న గేమ్‌ఛేంజర్ పైనే ఉన్నాయి. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తు న్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి? కానుకగా జనవరి 10న ప్రేక్షకు ల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. అయితే మూవీ నుంచి ఇప్ప టికే టీజర్‌తో పాటు రెండు పాటలను విడుదల చేసిన విషయం తెలి సిందే. తాజాగా థర్డ్ సింగిల్ అప్‌డేట్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ మూవీలోని థర్డ్ సింగిల్‌ను నవంబర్ 28న విడుదల చేయనున్నట్లు ప్రక టించారు. ఇక ఈ మూవీలో కన్నడ నటుడు జయరాయ్, సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనంది స్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

పుష్ప 2 ది రూల్...

అల్లు అర్జున్, శ్రీలీల కిస్సిక్ ఫుల్ సాంగ్ వచ్చేసింది

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ - సుకుమార్ కాంబోలో వస్తోన్న ప్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉంది టీం. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం కిస్సిక్ లిరికల్ సాంగ్‌ను లాంచ్ చేశారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ పాటలో అల్లు అర్జున్, శ్రీలీల స్టైలిష్ ఊరమాస్ స్టెప్పులతో హోరెత్తిస్తున్నారు. కిస్సిక్ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. లీల, బన్నీ స్టైలిష్ కలర్‌ఫుల్ డ్యాన్స్‌తో థియేటర్లు దద్దరిల్లిపోవడం గ్యారంటీ అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. చంద్రబోస్ రాసిన ఈ పాటను పాడింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్ట్‌కు అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

శివన్న భారీ యాక్షన్ మెప్పిస్తుందా?

శివరాజ్ కుమార్ అలియాస్ శివన్న నటించిన ఇటీవలి కన్నడ బ్లాక్‌బస్టర్ భైరతి రణగల్ తెలుగు, తమిళంలోను విడుదల కానుంది. శాండల్‌వుడ్‌లో విజయం సాధించిన ఈ చిత్రం ఇరుగు పొరుగు భాషల్లోను పెద్ద హిట్ అవుతుందని శివన్న నమ్ముతున్నారు. నార్టన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం భారీ మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో రక్తి కట్టించనుందని తాజాగా విడుదలైన ట్రైలర్ చెబుతోంది. నేచురల్ స్టార్ నాని తెలుగు ట్రైలర్‌ను లాంచ్ చేసారు. ట్రైలర్ ఆద్యంతం శివన్న మాస్ యాక్షన్ ఎలిమెంట్స్ తో రక్తి కట్టించారు. ప్రజల పక్షాన నిలబడే ఒక లాయర్ కార్పొరేట్‌ని ఎదుర్కొనేందుకు డాన్‌గా రూపాంతరం చెందిన వైనాన్ని ట్రైలర్ ఆవిష్కరించింది. శివన్న తన కెరీర్ లోనే పవర్ ఫుల్ పాత్రలో మెరిశాడు. తెలుగు ట్రైలర్ ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ ట్రైలర్ లో శివన్న యాక్షన్ ఎలివేషన్, రవి బస్రూర్ రీరికార్డింగ్ ప్రధాన హైలైట్స్‌గా నిలిచాయి. తెలుగు లోను ఇది విజయం సాధిస్తుందా లేదా వేచి చూడాలి. మైరా క్రియేషన్స్ ఈ చిత్రాన్ని అదే పేరుతో (భైరతి రణగల్) తెలుగు వెర్షన్ ని 29 నవంబర్ 29 ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, రాహుల్ బోస్, అవినాష్, దేవరాజ్ కీలక పాత్రలు పోషించారు. గీతా పిక్చర్స్ నిర్మించింది. కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ సంగీతం అందించారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ డ్రామా పాన్-ఇండియన్ హిట్ గా నిలుస్తుందా లేదా? అన్నది వేచి చూడాలి.

ఫిల్మ్‌ఫేర్ షార్ట్ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో సత్య...

ఓటు వేయండి అంటున్న సాయి దుర్గ తేజ్



సాయిధరమ్ తేజ్ స్వాతిరెడ్డి కాంబోలో తెరకెక్కిన మ్యూజికల్ వీడియో సత్య టైటిల్‌తో విడుదల చేసిన వీడియో సాంగ్ (షార్ట్ ఫిల్మ్)కు మంచి స్పందన వచ్చింది. ఈ పాటను శృతిరంజని రాసి స్వయంగా కంపోజ్ చేస్తూ పాడటం విశేషం. మొట్ట మొదటిసారిగా ప్రపంచం సత్యను వీక్షించి.. విలువైన ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించింది. మా మనస్సు లకు హృద్యమైన ఈ కథ ఫిల్మ్‌ఫేర్ షార్ట్ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో పీపుల్స్ ఛాయిస్ అవార్డు కేటగిరీలో పోటీ పడుతోంది. గెలిచేందుకు మాకు మీ మద్దతు కావాలి. ఈ లింక్‌ని క్లిక్ చేయండి.. సినిమా చూసి.. దయచేసి సత్యకి ఓటు వేయండి. నా బెస్ట్ ఫ్రెండ్ నవీన్ విజయ కృష్ణ దర్శకత్వం వహించాడు.. అంటూ ట్వీట్ చేశాడు. దేశం కోసం ఎన్నో త్యాగా లు చేసి.. సరైన గుర్తింపునకు నోచుకోని రియల్ హీరోలకు నివాళిగా ఈ మ్యూజిక్ వీడియోను రూపొందించారు. దేశం కోసం తమ ప్రేమను త్యాగం చేసి.. దేశానికి ఎంతో మంది యుద్ధవీరులను అందించిన మహిళల త్యాగాలను స్మరించుకుంటూ రూపొం దించిన ఈ మ్యూజిక్ వీడియోకు ఎలాంటి సపోర్ట్ వస్తుందో చూడాలి మరి. ఈ షార్ట్ ఫిల్మ్ ఇప్పటికే ఫ్రాన్స్‌లోని ప్రతిష్టాత్మకమైన టౌలౌజ్ షార్ట్స్ ఫెస్ట్‌లో 8 అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ సౌండ్ డిజైన్, ఉత్తమ ఎడిటింగ్, ఉత్తమ సినిమాటోగ్రఫీ, ఉత్తమ నిర్మాత, ఉత్తమ నూతన దర్శకుడు, ఉత్తమ ఇండీ షార్ట్ విభాగాల్లో ఈ సినిమాకు అవార్డులు వచ్చాయి.

విలన్‌గా విజయ్ ఆంటోనీ మేనల్లుడి గ్రాండ్ ఎంట్రీ..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో నటు డిగా, సంగీత దర్శకుడిగా, దర్శకు డిగా, నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా మల్టీటాలెంటెడ్ స్కిల్స్‌తో వినోదాన్ని అందిస్తున్న అతికొద్ది సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు విజయ్ ఆంటోని బిచ్చగాడు సినిమా తో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన విజయ్ ఆంటోనీ గగన మార్గన్ సినిమాతో ప్రేక్షకుల ముందు కొస్తున్నాడని తెలిసిం దే. లియో జాన్ పాల్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం యూనిక్ మర్డర్ మిస్టరీ నేపథ్యంలో సాగే డిటెక్టివ్ ఫిక్షన్‌గా వస్తోంది. ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్‌లో ముఖంపై గాట్ల తో కొంచెం ఆందోళనగా ఉన్నట్టుగా కనిపిస్తున్న స్టిల్ ప్రేక్షకుల్లో సినిమాపై క్యూరియాసిటీ పెంచే స్తుంది. ఇదిలా ఉంటే తాజాగా సినిమా విలన్‌ను పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన లుక్స్ తో ఇంట్రెస్టింగ్ వార్తలను అందరితో షేర్ చేసుకున్నారు మేకర్స్. ఈ మూవీతో విజయ్ ఆంటో నీ మేనల్లుడు అజయ్ ధీషన్ విలన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. విజయ్ ఆంటోనీ, అజ య్ ధీషన్ మధ్య భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండబోతున్నాయని తాజా పోస్టర్లు చెప్పకనే చెబుతున్నాయి. మరి సిల్వర్ స్క్రీన్‌పై మామా అల్లుళ్ల ఫైట్ ఎలా ఉండబోతున్నది ఆసక్తిక రంగా మారింది. డెబ్యూ సినిమాతో అందరి ఫోకస్ తనవైపు తిప్పుకుంటున్నాడు అజయ్ ధీషన్. ఈ చిత్రాన్ని విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా ఆంటోనీ నిర్మిస్తున్నారు.

నినాదం సినిమా

అతడు రత్నం..

ప్రపంచంలోనే అత్యుత్తమ వ్యక్తి : రెహమాన్ భార్య!

లెజెండరీ సంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ - సైరా బాను జంట విడాకు లను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ బ్రేకప్ ఇటీవలి కాలంలో భారతీయ సినీపరిశ్రమలో షాకింగ్ పరిణామాలలో ఒకటి. ఉమ్మడి ప్రకటన అనం తరం తమకు గోప్యత కావాలని ఈ జంట వేడుకున్నారు. కానీ ఈ విడాకులకు కారణం రెహమాన్ కి ఇతర మహి ళతో సంబంధం ఉందని కొన్ని తమిళ మీడియాలు, యూ ట్యూబ్ చానెళ్లు ప్రచారం చేసాయి. దీనిని ఇప్పుడు సైరా బాను పూర్తిగా తప్పు పట్టారు. ఆయన మంచి వ్యక్తి. అతడిని తప్పు పట్టి కించపరిచే ప్రచారం చేయొద్దని తమిళ మీడియాలను యూట్యూబ్ చానెళ్లను సైరా బాను కోరారు. -అతడి పేరును చెడగొట్టి, కించపరచడం ఆపండి.. ఇది పూర్తిగా చెత్త. అతడు ఒక రత్నం- అంటూ రెహమాన్ పై తన ప్రేమను చాటుకున్నారు సైరా బాను. అతడు ఒక రత్నం.. ప్రపంచంలోనే అత్యుత్తమ వ్యక్తి- అని అన్నారు. నేను నగరంలో లేనని ప్రశ్నిస్తున్నారు.. నిజానికి నా ఆరో గ్య సమస్యల కారణంగానే చెన్నై వదిలి వెళ్లాల్సి వచ్చింది. చెన్నైలో తన బిజీ షెడ్యూళ్ల కారణంగా అది సాధ్యం కాదు.. అని సైరా బాను అన్నారు. ప్రస్తుతం ముంబైలో ఉన్నానని అనారోగ్యానికి చికిత్స తీసుకుంటున్నానని సైరా బాను వెల్లడించారు. అందుకే నేను (రెహమాన్) నుండి బ్రేక్ తీసుకున్నాను. అతడిపై చెడుగా ఏమీ మాట్లాడవద్దని మీడి యాను అభ్యర్థిస్తున్నాను అని అన్నారు. నేను అతడిని నమ్ముతున్నాను. ఎంతగా ప్రేమిస్తున్నానో అతడు కూడా అంతే. తప్పుడు ఆరోపణలను ఆపాలని కోరుతున్నాను. మేము ఒంటరిగా మిగిలిపోయామని ..మాకు స్పేస్ ఇవ్వ మని దేవునికి హృదయపూర్వక ప్రార్థనలు- అని సైరా అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741